17-3Pg1fR:17-3Pg1fR.qxd 17-03-2024 00:12 Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

17-3-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 46 పేజీలు: 12 వెల: 8.00

**తెలుగువారి హక్కుల రక్షణకు అందరూ ఒకటి కావాలి: తెలంగాణ సిఎం రేవంత్** 3లో

## ఎపి అసెంబ్లీ, లోక్‌సభకు

# ఒకేదఫా ఎన్నికలు

## మే 13న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్



శనివారం మీడియాతో సిఇసి రాజీవ్ కుమార్

### దేశవ్యాప్తంగా ఏడుదశలుగా లోక్‌సభ ఎన్నికలు

**4వ దశలో ఎపి, తెలంగాణలో పోలింగ్**

**మొత్తం 46వేలు పైగా పోలింగ్ కేంద్రాలు**

**రాష్ట్రంలో మొత్తం ఓటర్లు : 4,09,37,352**

**పురుషులు: 2,00,84,276**
**మహిళలు 2,08,49,730**

**85 యేళ్లు దాటిన వృద్ధులకు ఇంటివద్ద ఓటువేసే అవకాశం**

**ఎన్నికల విధులకు 4 లక్షల మంది**

**న్యూఢిల్లీ/విజయవాడ, మార్చి 16:** దేశంలో లోక్‌సభ ఎన్నికలకు షెడ్యూలు విడుదలచేసారు. 2024 సార్వత్రిక ఎన్నికలను ఏడుదశల్లో నిర్వహించనున్నారు. ఏప్రిల్ 19వ తేదీనుంచి జూన్ ఒకటవ తేదీవరకూ ఏడుదశల్లో పోలింగ్ జరుగుతుందని కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్‌కుమార్ తెలిపారు. ప్రపంచం లోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థగా ఉన్న భారత లోక్‌సభలోని 543 స్థానాలకుగాను నిరాఘాటంగా ఎన్నికలప్రక్రియ జరుగుతుందని తెలిపారు. పోలింగ్ తర్వాత ఓట్లలెక్కింపు జూన్ 4వ తేదీ జరుగుతుంది. అప్పటినుంచే ఫలితాలు వెలువడతాయని సిఇసి తెలిపారు. అలాగే లోక్‌సభతోపాటే నాలుగు రాష్ట్రాలకు ఏకకాలంలో ఎన్నికలు జరుగుతాయి. సిక్కిం, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ఎన్నికలు జరుగుతాయి. 2018 నుంచి రాష్ట్ర పతిపాలనలోఉన్నజమ్ముకాశ్మీర్‌ను ఈజాబితాలో చేర్చలేదు. అలాగే ఏడు రాష్ట్రాల్లో 26 అసెంబ్లీ స్థానాలకు కూడా ఉప ఎన్నికలు నిర్వహించను న్నారు. బీహార్, గుజరాత్; హర్యానా, జార్ఖండ్, మహారాష్ట్ర, రాజస్థాన్, తమిళనాడుల్లో ఈ ఎన్నికలు ఉంటాయి.

సార్వత్రిక ఎన్నికల కోసం రాష్ట్రంలో 46వేలకు పైగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నా మని ఎలక్షన్ కమీషన్ రాష్ట్ర సిఇఒ ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు. 85 ఏళ్లుదాటిన వృద్ధులకు ఇంటివద్దే ఓటు వేసే అవకాశం ఉంద న్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తరువాత ఆయన శనివారం మీడియాతో మాట్లాడారు. దరఖాస్తు చేసుకున్న వారికి నెలాఖరులోగా ఓటరు కార్డులు అందిస్తామని తెలిపారు. ఓటరు గుర్తింపు కార్డులేకుంటే 12 రకాల గుర్తింపు కార్డులో ఏదొకటి చూపించి ఓటు హక్కు వినియోగించుకోవచ్చుని తెలిపారు. ప్రతిపోలింగ్ కేంద్రంలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేస్తామ న్నారు. ఎన్నికల్లో 4లక్షలమంది ఉద్యోగులను వినియోగిస్తామన్నారు. ఈ సారి ఆన్‌లూన్ ద్వారా నామినేషన్ వేసేందుకు అవకాశం ఉందన్నారు. క్రిమినల్ కేసులు ఉన్న అభ్యర్థులు పత్రికలు, టివిల్లో ప్రకటనలు ఇవ్వాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో భద్రత పెంచుతామన్నారు. ఇవిఎంలు, వివిప్యాట్‌లు ఇప్పటికే పరీక్షించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు రూ.164కోట్లు విలువైన సొత్తు స్వాధీనం చేసుకున్నామన్నారు. దేశవ్యాప్తంగా మొత్తం 7దశలలో ఎన్నికలు జరుగనుండగా ఎపిలో 4వ దశలో ఒకే రోజున అసెంబ్లీకి, లోక్‌సభకు ఎన్నికలు జరుగుతున్నాయని వివరించారు. ఎపిలో ఎన్నికల పోలింగ్ మే13న జరుగుతుందని తెలిపారు. ఈ ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ ఏప్రిల్ 18న జారీ అవుతుంది. అదే రోజున నామినేషన్లు ఏప్రిల్ 18న ప్రారంభమవుతాయి, వీటికి స్వీకరణకు తుది గడువు ఏప్రిల్25తో ముగుస్తుంది. నామినేషన్లు పరిశీలన ఏప్రిల్ 26న జరుగు >>2



రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా

**న్యూఢిల్లీ, మార్చి 16:** కేంద్ర ఎన్నికల సంఘం జారీచేసిన ఎన్నికల షెడ్యూలు దశలవారీగా ఈ విధంగా ఉంది.
మూడు రాష్ట్రాలు అంటే ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల స్థానాలు అన్ని దశల పోలింగ్‌లోనూ ఉన్నాయి.

| దశలు | రాష్ట్రాలు, యుటీలు | ఎన్ని స్థానాలు | పోలింగ్ తేదీలు |
|---|---|---|---|
| 1 | 21 | 102 | 19 ఏప్రిల్ |
| 2 | 13 | 89 | 26 ఏప్రిల్ |
| 3 | 12 | 94 | 7వ తేదీ మే |
| 4 | 10 | 96 | 13 మే |
| 5 | 8 | 49 | 20 మే |
| 6 | 7 | 57 | 25 మే |
| 7 | 8 | 57 | జూన్ 1 |

## మే 13 ఎన్నికలకు మేం సిద్ధం: సిఎం జగన్ 6లో



శనివారం ఇడుపులపాయలో వైఎస్సార్సీ అభ్యర్థుల జాబితా ప్రకటనలో సిఎం జగన్, మంత్రి ధర్మాన తదితరులు

## ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు

# 50 శాతం సీట్లు

### మళ్లీ అధికారం మాదే..

### సామాజిక న్యాయం మాతోనే సాధ్యం

### అభ్యర్థు1ల ప్రకటన సందర్భంగా సిఎం జగన్

**కడప, మార్చి 16, ప్రభాతవార్త బ్యూరో :** సార్వత్రిక ఎన్నికలలో విజయం సాధించి మళ్లీ అధికారంలోకి వస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దీమా వ్యక్తం చేశారు. సామాజిక న్యాయం మాతోనే సాధ్యమని, మాటలతో కాకుండా చేతల్లో చూపించామని ఆయన స్పష్టం చేశారు. శనివారం ఇడుపులపాయలో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాను ఆయన విడుదల చేశారు. రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాద రావు, ఎంపీ నందిగామ సురేష్‌లు అభ్యర్థుల పేర్లను వెల్లడించారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో 50శాతం సీట్లు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకే కేటాయించామన్నారు. పదవులలో కూడా 50శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో చట్టం అమలుచేశామని, రాష్ట్ర చరిత్ర లోనే కనీవినీ ఎరుగని ఘట్టం అని ముఖ్యమంత్రి అన్నారు. ముఖ్యంగా మహిళలకు 24సీట్లు ఇచ్చామని, అయినప్పటికీ తనకు సంతృప్తి లేదని, వచ్చే ఎన్నికలలో మహిళలకు మరిన్నిసీట్లు ఇస్తామని హామీఇచ్చారు. మొత్తం 81మంది ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను మార్చామని, ఇది ఎవరికీ సాధ్యం కాదని, ఇంత ధైర్యం ఎవరికీ ఉండదని ఆయన పేర్కొన్నారు. ఈసారి టికెట్ రాని వారికి మళ్లీ అధికారం వచ్చాక పార్టీ పదవుల్లో సముచిత స్థానం ఇస్తామని భరోసా ఇచ్చారు.

**వైఎస్సార్సీ అభ్యర్థుల జాబితా వెల్లడి :**
సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేల అభ్యర్థుల జాబితాను శనివారం మధ్యాహ్నం ఇడుపులపాయలో వెల్లడించారు. ఇక్కడి దివంగత నేత వైఎస్‌ఆర్ సమాధి వద్ద నివాళులర్పించి, జాబితా ఉంచి, ప్రత్యేక ప్రార్థనల అనంతరం అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. ఎమ్మెల్యే అభ్యర్థుల పేర్లను >>2

# జగన్‌కు దిమ్మతిరిగే ఫలితం



### షెడ్యూల్ రాకతో స్వాతంత్య్రం వచ్చినంత ఆనందంతో ప్రజలు

**అధికారంలోకి రాగానే జూనియర్ న్యాయవాదులకు రూ.7వేల గౌరవ వేతనం, రూ.100 కోట్లతో కార్పస్‌ఫండ్**

**ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దుచేస్తాం**

**లీగల్‌సెల్ సమ్మిట్‌లో టిడిపి అధినేత చంద్రబాబు**

**అమరావతి, మార్చి 16, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న ఎన్నికల్లో జగన్‌కు దిమ్మతిరిగే ఫలితం రాబోతోందని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అన్నారు. ఎన్నికల షెడ్యూల్ రావటంతో ఉన్మాదుల నుంచి స్వాతంత్య్రం వచ్చినంత ఆనందంగా ప్రజలు పండుగ చేసుకుంటున్నారని చెప్పారు. ఉమ్మడి ప్రభుత్వం రాగానే, 'న్యాయమిత్ర' పేరుతో నెలరూ.7వేలు జూనియర్ న్యాయవాదులకు గౌరవ వేతనం ఇస్తామని బాబు హామీనిచ్చారు.. 'లా నేస్తం' పేరుతో జగన్ కేవలం రూ.2,670 మందికే గౌరవ వేతనం ఇచ్చారని, లాయర్లకు కార్పస్ ఫండ్ కింద రూ.100 కోట్లు కేటాయిస్తామని తెలిపారు.. శనివారం విజయవాడ లబ్బీపేటలో టిడిపి లీగల్‌సెల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సార్వత్రిక ఎన్నికల సమ్మిట్‌లో చంద్రబాబు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులతో లీగల్ సెల్ వర్క్‌షాప్‌లను పెట్టుకోవాల్సి వస్తోందన్నారు. నా నామినేషన్‌ను కార్యకర్తలు, న్యాయవాదులే వేసేవారని, కేవలం డిక్లరేషన్ పత్రంపైనే నేను సంతకం చేసేవాడిని అని అన్నారు. కానీ నేడు నాపై ఎన్నికేసులు ఉన్నాయో ముందుగానే డిజిపిని, అధికారులను లేఖల ద్వారా అడిగే పరిస్థితి ఉందన్నారు. నామినేషన్ వేయాలనుకునే ప్రతి అభ్యర్థి తనపై ఎన్ని కేసులు ఉన్నాయో చెప్పండి.. అని అడుక్కునే పరిస్థితి వచ్చిందన్నారు. రాజ్యాంగంలో శాసన, కార్యనిర్వాహక, మీడియా ప్రధానమైనవి, ఇవి గాడితప్పితే మళ్లీ గాడిలో పెట్టేది న్యాయ వ్యవస్థే అన్నారు. నాతోపాటు మా లాయర్లుకూడ నిద్రలేని రాత్రులు గడిపారని తెలిపారు. ప్రతి శుక్రవారం రాష్ట్రంలో ప్రొక్రెయిన్లు వస్తాయి. ఇల్లీగల్ కస్టడీకి కూడ తీసుకున్నారని అన్నారు.

**కేంద్రం, రాష్ట్రంలో ఏర్పడేది ఎన్డీయే ప్రభుత్వాలే:**
నా జీవితంలో లాయర్లపై దాడులు జరగలేదని, కానీ ఇపుడు చూశానని అన్నారు. వారే కోర్టుకు వెళ్లి దాడులు జరుగుతున్నాయని చెప్పుకునే పరిస్థితి నేడుందన్నారు. నామినేషన్లు వేయటానికి కూడ వీల్లేని పరిస్థితిని స్థానిక సంస్థల ఎన్నికల నుంచి చూస్తున్నామని చంద్రబాబుఅన్నారు. బెదిరింపులు, భయపెట్టటాలు, నామినేషన్ వేయటానికి అవసరమైనసర్టిఫికెట్లు కూడ ఇవ్వనీయరు >>2

## ఎపిపిఎస్సీ గ్రూప్-1ప్రిలిమ్స్

# పరీక్ష నేడే

**పకడ్బందీ ఏర్పాట్లు: సిఎస్ జవహర్ రెడ్డి**

**విజయవాడ,మార్చి16,ప్రభాతవార్త:** రాష్ట్రంలో నేడు జరిగే ఎపిపిఎస్సీ గ్రూప్-1 స్క్రీనింగ్ పరీక్ష (ప్రిలిమ్స్)కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి తెలిపారు. శనివారం విజయవాడలోని తన మజిలీ కార్యాయలం నుండి ఆయన జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా 301 కేంద్రాల్లో ఈ పరీక్షలు జరుగనున్నాయని తెలిపారు. మొత్తం 1,48,881 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని చెప్పారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12గంటలవరకు పేపర్-1, మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పేపరు-2 పరీక్ష జరుగుతుందని తెలిపారు. గ్రూపు-1 పరీక్షలు జరిగే పరీక్షా కేంద్రాల పరిధిలో 144వ సెక్షన్ కింద నిషేదాజ్ఞలు విధించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు >>2



ప్రధాని మోడీ ప్రసంగించే వేదిక వద్ద విధి నిర్వహణలో పోలీసు బృందాలు

## నేడు టిడిపి, జనసేన బిజెపి

# 'ప్రజాగళం' మహాసభ

**హాజరుకానున్న ప్రధాని మోడీ, చంద్రబాబు, పవన్**

**బొప్పూడిలో 300 ఎకరాల్లో ఏర్పాట్లు**

**చిలకలూరిపేట,(పల్నాడుజిల్లా), మార్చి16, ప్రభాతవార్త:** చిలకలూరిపేట నియోజకవర్గ పరిధిలోని బొప్పూడి గ్రామం వద్ద ఉమ్మడి టిడిపి, జనసేన, బిజెపి ప్రజాగళం మహాసభకు శనివారం సాయంత్రం ఏర్పాట్లన్నీ పూర్తిఅయ్యాయి. ఈ ఏర్పాట్లను 3 పార్టీలకు చెందిన 13 కమిటీలు, 130మంది సభ్యులు గత 4రోజులనుంచి ఆయా పార్టీల అధ్యక్షుల ఆధ్వర్యంలో ఆ పార్టీల నాయకులు పర్యవేక్షిస్తున్నారు. ప్రతిరోజు 3 పార్టీలకు చెందిన ముఖ్యనాయకులు, టిడిపి జాతీయ కార్యదర్శి లోకేష్, టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, జనసేన పిఎసి చైర్మన్ మనోహర్, బిజెపి రాష్ట్ర మీడియా ఇన్‌చార్జి పాతూరి >>2



# 50 శాతం సీట్లు

>> మంత్రి ధర్మాన ప్రసాదరావు, ఎంపీ అభ్యర్థుల జాబితాను ఎంపీ నందిగామ సురేష్ వెల్లడించారు. మొత్తం 175 అసెంబ్లీ స్థానాలకు, 24 ఎంపీ స్థానాలకు అభ్యర్థుల జాబితాను ప్రకటించారు. అనకాపల్లి ఎంపీ స్థానానికి అభ్యర్థిని పెండింగ్‌లో ఉంచారు.

**వైఎస్సార్సీ ఎమ్మెల్యే అభ్యర్థులు :**

| నియోజకవర్గం | అభ్యర్థి పేరు |
|---|---|
| ఇచ్ఛాపురం | సిరియా విజయ |
| పలాస | సీదిరి అప్పలరాజు |
| టెక్కలి | దువ్వాడ శ్రీనివాస్ |
| పాతపట్నం | రెడ్డి శాంతి |
| శ్రీకాకుళం | ధర్మాన ప్రసాదరావు |
| ఆముదాలవలస | తమ్మినేని సీతారాం |
| ఎచ్చెర్ల | గొర్లె కిరణ్‌కుమార్ |
| నరసన్నపేట | ధర్మాన కృష్ణదాస్ |
| రాజాం | తలే రాజేష్ |
| పాలకొండ | విశ్వాసరాయి కళావతి |
| కురుపాం | పుష్ప శ్రీవాణి పాముల |
| పార్వతీపురం | అలజంగి జోగారావు |
| సాలూరు | పీడిక రాజన్నదొర |
| బొబ్బిలి | శంబంగివెంకటచిన అప్పలనాయుడు |
| చీపురుపల్లి | బొత్స సత్యనారాయణ |
| గజపతి నగరం | బొత్స అప్పలనరసయ్య |
| నెల్లిమర్ల | బడ్డుకొండ అప్పలనాయుడు |
| విజయనగరం | వీరభద్రస్వామి కోలగట్ల |
| శృంగవరపుకోట | కడుబండి శ్రీనివాసరావు |
| భీమిలి | ముత్తంశెట్టి శ్రీనివాసరావు |
| విశాఖపట్నం తూ. | ఎం.వి.వి.సత్యనారాయణ |
| విశాఖపట్నం ద. | వాసుపల్లె గణేష్‌కుమార్ |
| విశాఖపట్నం ఉ. | కె.కె.రాజు |
| విశాఖపట్నం ప. | అదారి ఆనంద్ |
| గాజువాక | గుడివాడ అమర్‌నాథ్ |
| చోడవరం | కరణం ధర్మశ్రీ |
| మాడుగుల | బూడి ముత్యాలనాయుడు |
| అరకులోయ | రేగం మత స్యలింగం |
| పాడేరు | మత్స్య రాస విశ్వేశ్వరరాజు |
| అనకాపల్లి | మలసాల భరత్‌కుమార్ |
| పెందుర్తి | అన్నంరెడ్డి అదీప్‌రాజ్ |
| యలమంచలి | ఉప్పలపాటి వెంకట రమణమూర్తి రాజు |
| పాయకరావుపేట | కంబాల జోగులు |
| నర్సీపట్నం | పెట్ల ఉమాశంకర గణేష |
| తుని | దాడిశెట్టి రాజా |
| ప్రత్తిపాడు(కాకినాడ) | వరుపుల సుబ్బారావు |
| పిఠాపురం | వంగా గీత |
| కాకినాడ రూరల్ | కురసాల కన్నబాబు |
| పెద్దాపురం | దవులూరి దొరబాబు |
| అనపర్తి | సత్తి సూర్యనారాయణరెడ్డి |
| కాకినాడ సిటీ | ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి |
| రామచంద్రాపురం | పిల్లి సూర్యప్రకాష్ |
| ముమ్మిడివరం | పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ |
| అమలాపురం | పినిపె విశ్వరూప్ |
| రాజోలు | గొల్లపల్లి సూర్యారావు |
| గన్నవరం(కోనసీమ) | విప్పర్తి వేణుగోపాల్ |
| కొత్తపేట | చిర్ల జగ్గిరెడ్డి |
| మండపేట | వి.జోగేశ్వరరావు |
| రాజానగరం | జక్కంపూడి రాజా |
| రాజమండ్రి సిటీ | మార్గాని భరత్ |
| రాజమండ్రి రూరల్ | చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ |
| జగ్గంపేట | తోట నరసింహం |
| రంపచోడవరం | నాగులపల్లి ధనలక్ష్మి |
| కొవ్వూరు | తలారి వెంకట్రావు |
| నిడదవోలు | జి.శ్రీనివాస్‌నాయుడు |
| ఆచంట | చెరుకువాడ శ్రీరంగనాథరాజు |
| పాలకొల్లు | గుడాల శ్రీహరి గోపాలరావు |
| నరసాపురం | ముదునూరి ప్రసాదరాజు |
| భీమవరం | గ్రంథి శ్రీనివాస్ |
| ఉండ | పివిఎల్ నరసింహరాజు |
| తణుకు | కారుమూరివెంకట నాగేశ్వరరావు |
| తాడేపల్లెగూడెం | కొట్టు సత్యనారాయణ |
| ఉంగుటూరు | పుప్పాల శ్రీనివాసరావు |
| దెందులూరు | అయ్యప్పచౌదరి కొఠారి |
| ఏలూరు | ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ |
| గోపాలపురం | తలారి వెంకట్రావు |
| పోలవరం | తెల్లం బాలరాజు |
| చింతలపూడి | ఉన్నమట్ల ఎలిజా |
| తిరువూరు | కొక్కిలిగడ్డ రక్షణ నిధి |
| నూజివీడు మేకా | వెంకట ప్రతాప్ అప్పారావు |
| గన్నవరం | వల్లభనేని వంశీ |
| గుడివాడ | కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు |
| కైకలూరు | దూలం నాగేశ్వరరావు |
| పెడన | ఉప్పల రాము |
| మచిలీపట్నం | పేర్ని కృష్ణమూర్తి |
| అవనిగడ్డ | రమేష్‌బాబు సింహాద్రి |
| పామర్రు | అనీల్‌కుమార్ కైలే |
| పెనమలూరు | జోగి రమేష్ |
| విజయవాడ వెస్ట్ | షేక్ ఆసిఫ్ |
| విజయవాడ సెం. | వెల్లంపల్లి శ్రీనివాస్ |
| విజయవాడ తూ. | దేవినేని అవినాష్ |
| మైలవరం | సర్నాల తిరుపతిరావు |
| నందిగామ | మొండితోక జగన్‌మోహన్‌రావు |
| జగ్గయ్యపేట | ఉదయభాను సామినేని |
| పెదకూరపాడు | నంబూరు శంకరరావు |
| తాడికొండ | మేకతోటి సుచరిత |
| మంగళగిరి | కాండ్రు కమల |
| పొన్నూరు | అంబటి మురళీకృష్ణ |
| వేమూరు | వరుకూటి అశోక్‌బాబు |
| రేపల్లె | ఈవూరు గణేష |
| తెనాలి | అన్నాబత్తుని శివకుమార్ |
| బాపట్ల | కోన రఘుపతి |
| ప్రత్తిపాడు | బాలసాని కిరణ్‌కుమార్ |
| గుంటూరు వెస్ట్ | విడదల రజిని |
| గుంటూరు తూ. | షేక్ నూరి ఫాతిమా |
| చిలకలూరిపేట | కావటి మనోహర్‌నాయుడు |
| నరసరావుపేట | గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి |
| సత్తెనపల్లి | అంబటి రాంబాబు |
| వినుకొండ | బొల్లా బ్రహ్మనాయుడు |
| గురజాల | కాసు మహేష్‌రెడ్డి |
| మాచర్ల | రామకృష్ణారెడ్డి పిన్నెల్లి |
| ఎర్రగొండపాలెం | తాటిపర్తి చంద్రశేఖర్ |
| దర్శి | మద్దిశెట్టి వేణుగోపాల్ |
| పర్చూరు | యడం బాలాజి |
| అద్దంకి | పాణెం హనిమిరెడ్డి |
| చీరాల | ఆమంచి కృష్ణమోహన్ |
| సంతనూతలపాడు | మేరుగు నాగార్జున |
| ఒంగోలు | బాలినేని శ్రీనివాసరెడ్డి |
| కందుకూరు | బుర్రా మధుసూధన్‌యాదవ్ |
| కొండెపి | ఆదిమూలపు సురేష్ |
| మార్కాపురం | కుందూరు నాగార్జునరెడ్డి |
| గిద్దలూరు | అన్నా రాంబాబు |
| కనిగిరి | దద్దాల నారాయణయాదవ్ |
| కావలి | రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి |
| ఆత్మకూరు | మేకపాటి విక్రమ్‌రెడ్డి |
| కోవూరు | నల్లపురెడ్డిపల్లె ప్రసన్నకుమార్‌రెడ్డి |
| నెల్లూరు సిటీ | ఎం.డి.ఖలీల్ అహ్మద్ |
| నెల్లూరు రూరల్ | అడాల ప్రభాకర్‌రెడ్డి |
| సర్వేపల్లి | కాకాణి గోవర్ధన్‌రెడ్డి |
| గూడూరు | మేరిగ మురళి |
| సూళ్లూరుపేట | కిలివేటి సంజీవయ్య |
| వెంకటగిరి | నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి |
| ఉదయగిరి | మేకపాటిరాజగోపాల్‌రెడ్డి |
| బద్వేల్ | దాసరి సుధ |
| రాజంపేట | ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి |
| కడప | ఎస్.బి.అంజాద్‌బాషా |
| రైల్వేకోడూరు | కొరముట్ల శ్రీనివాసులు |
| రాయచోటి | గడికోట శ్రీకాంత్‌రెడ్డి |
| పులివెందుల | వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి |
| కమలాపురం | పి. రవీంద్రనాథ్‌రెడ్డి |
| జమ్మలమడుగు | మూలిసుధీర్‌రెడ్డి |
| ప్రొద్దుటూరు | రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి |
| మైదుకూరు | రఘురామిరెడ్డి శెట్టిపల్లె |
| ఆళ్లగడ్డ | గంగులబ్రిజేంద్రరెడ్డి |
| శ్రీశైలం | శిల్పాచక్రపాణిరెడ్డి |
| నందికొట్కూరు | డాక్టర్ సుధీర్ దారా |
| కర్నూలు | ఎం.డి.ఇంతియాజ్ |
| పాణ్యం | కాటసాని రాంభూపాల్‌రెడ్డి |
| నంద్యాల | శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి |
| బనగానపల్లె | కాటసాని రామిరెడ్డి |
| డోన్ | బుగ్గన రాజేంద్రనాథ్ |
| పత్తికొండ | కంగాటిశ్రీదేవి |
| కోడుమూరు | డాక్టర్ సతీష్ |
| ఎమ్మిగనూరు | బుట్టా రేణుక |
| మంత్రాలయం | వై. బాలనాగిరెడ్డి |
| ఆదోని | వై. సాయిప్రతాప్‌రెడ్డి |
| ఆలూరు | బుసినే విరూపాక్షి |
| రాయదుర్గం | మెట్టు గోవిందరెడ్డి |
| ఉరవకొండ | వై. విశ్వేశ్వరరెడ్డి |
| గుంతకల్లు | వై. వెంకటరామిరెడ్డి |
| తాడిపత్రి | కె.పెద్దారెడ్డి |
| శింగనమల | వీరాంజనేయులు |
| అనంతపురం అ. | అనంత వెంకటరామిరెడ్డి |
| కళ్యాణదుర్గం | తాలరి రంగయ్య |
| రాప్తాడు | తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి |
| మడకశివం | ఈర లక్కప్ప |
| హిందూపురం | టి.ఎన్.దీపిక |
| పెనుకొండ | కె.వి.ఉషశ్రీ చరణ్ |
| పుట్టపర్తి | దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి |
| ధర్మవరం | కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి |
| కదిరి | మక్బూల్ అహ్మద్ |
| తంబళ్లపల్లె | పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి |
| పీలేరు | చింతల రామచంద్రారెడ్డి |
| మదనపల్లె | నిస్సార్ అహమ్మద్ |
| పుంగనూరు | పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి |
| చంద్రగిరి | చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి |
| తిరుపతి | భూమన అభినయ్‌రెడ్డి |
| శ్రీకాళహస్తి | బియ్యపు మధుసూధన్‌రెడ్డి |
| సత్యవేడు | నూకతోటి రాజేష్ |
| నగరి | ఆర్.కె.రోజా |
| గంగాధర నెల్లూరు | ఎం.రెడ్డెప్ప |
| చిత్తూరు | ఎం. విజయానందరెడ్డి |
| పూతలపట్టు | డాక్టర్ సునీల్‌కుమార్ |
| పలమనేరు | ఎన్.వెంకటే గౌడ |
| కుప్పం | కె.ఆర్.జె.భరత్ |

## ఎంపీ అభ్యర్థులు

| ఎంపీ స్థానం | అభ్యర్థి పేరు |
|---|---|
| శ్రీకాకుళం | పి.తిలక్ |
| విజయనగరం | బెల్లం చంద్రశేఖర్ |
| విశాఖపట్నం | డాక్టర్ బొత్స ఝాన్సీ లక్ష్మి |
| అనకాపల్లె | - |
| అరకు | చెట్టి తనూజారాణి |
| కాకినాడ | సి.సునీల్ |
| అమలాపురం | రాపాక వరప్రసాద్‌రావు |
| రాజమండ్రి | డాక్టర్ గూడూరి శ్రీనివాసులు |
| నరసాపురం | గూడూరి ఉమా బాల |
| ఏలూరు | కురుమూరిసునీల్‌కుమార్ యాదవ్ |
| మచిలీపట్నం | డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర రావు |
| విజయవాడ | కేశినేని శ్రీనివాస్ (నాని) |
| గుంటూరు | కిలారి వెంకట రోశయ్య |
| నరసరావుపేట | డాక్టర్ పొల్లుబోయిన అనీల్‌కుమార్ యాదవ్ |
| బాపట్ల | నందిగామ సురేష్‌బాబు |
| ఒంగోలు | చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి |
| నెల్లూరు | వి. విజయసాయిరెడ్డి |
| తిరుపతి | ఎం. గురుమూర్తి |
| చిత్తూరు | ఎన్. రెడ్డెప్ప |
| రాజంపేట | పి. వెంకట మిథున్‌రెడ్డి |
| కడప | వై.ఎస్.అవినాష్‌రెడ్డి |
| కర్నూలు | బి.వై.రామయ్య |
| నంద్యాల | పోచా బ్రహ్మానందరెడ్డి |
| హిందూపురం | జె.శాంత |
| అనంతపురం | ఎం. శంకర నారాయణ |

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:16/03/24

DAY - SINGAM SERIES Dr No:230
1st Prize Rs.100000/- 532407
2nd Prize Rs.7000/- 30016
3rd Prize Rs.3500/-
21865 22362 51338 56288 56700
60407 60996 82333 84713 87189
4th Prize Rs.200/-
3159 5082 5333 5664 5783 6868 7205
9501 9849 9947
5th Prize Rs.100/-
0686 0785 0808 2386 3317 4651 4949
6179 9110 9276
6th Prize Rs.50/-
0014 1529 2507 3911 5588 6907 8520
0029 1544 2554 4002 5596 6936 8693
0043 1625 2756 4011 5706 7122 8844
0259 1687 3007 4109 5966 7296 8864
0405 1720 3013 4496 6034 7324 8868
0423 1852 3132 4553 6075 7607 9068
0634 1881 3241 4556 6076 7713 9217
0687 1889 3360 4576 6157 7772 9278
0741 1924 3447 4942 6210 7782 9313
0777 2094 3562 5125 6376 7928 9901
1031 2123 3616 5142 6433 7961
1286 2147 3680 5161 6599 8022
1355 2195 3723 5254 6668 8151
1429 2312 3756 5351 6694 8324
1505 2335 3871 5566 6846 8446

DAY - KUIL SERIES Dr No:230
1st Prize Rs.100000/- 627291
2nd Prize Rs.7000/- 61438
3rd Prize Rs.3500/-
00725 05794 29587 32226 33892
37827 41791 42748 62555 83419
4th Prize Rs.200/-
1163 1845 2349 4240 4776 5545 6357
7526 7782 8676
5th Prize Rs.100/-
0382 2789 3409 4079 4583 8297 8303
8936 9058 9658
6th Prize Rs.50/-
0046 1388 2710 4395 5944 7369 8645
0116 1492 2722 4462 5959 7497 8664
0132 1566 2775 4489 5994 7613 8930
0339 1588 2786 4557 6023 7641 9407
0352 1615 2844 4664 6094 7666 9495
0459 1654 2921 4784 6315 7760 9559
0484 1710 2980 4815 6429 7786 9815
0558 1724 3102 4829 6580 7930 9869
0583 1780 3190 4835 6608 8101 9938
0695 1801 3791 4879 6676 8121 9959
0738 1816 3936 5249 6760 8134
0949 2006 4157 5351 6906 8240
1016 2370 4170 5514 6986 8249
1044 2629 4259 5811 7113 8389
1325 2653 4353 5926 7264 8430

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:16/03/24

DAY - ROSA SERIES Dr No:230
1st Prize Rs.100000/- 292316
2nd Prize Rs.7000/- 03597
3rd Prize Rs.3500/-
06252 45380 54301 67337 70996
71579 79282 83011 89719 90177
4th Prize Rs.200/-
0728 0729 0746 0940 1107 4414 4468
4622 5011 5025
5th Prize Rs.100/-
0161 1451 2119 2150 3310 3685 4644
4758 5472 9380
6th Prize Rs.50/-
0031 2022 3746 5391 6757 7828 9016
0080 2271 3767 5448 6789 7862 9038
0406 2368 3943 5460 6842 7890 9108
0436 2395 3989 5548 6913 8014 9152
0888 2429 4016 5551 6928 8220 9196
0995 2462 4127 5592 6933 8231 9288
1199 2512 4153 5628 7009 8255 9614
1389 2514 4181 5762 7177 8273 9734
1432 2682 4318 6162 7345 8341 9745
1452 2756 4637 6180 7354 8355 9921
1501 2903 4730 6407 7370 8439
1510 3107 4884 6446 7495 8485
1597 3266 4933 6527 7537 8535
1741 3334 4975 6565 7608 8690
1900 3694 5044 6673 7630 8778

DAY - DEAR SERIES Dr No:230
1st Prize Rs.100000/- 754628
2nd Prize Rs.7000/- 69492
3rd Prize Rs.3500/-
26030 31829 31994 36383 48628
53875 57017 86418 91019 97358
4th Prize Rs.200/-
1866 2292 2903 3906 4609 4971 6112
8348 8514 8789
5th Prize Rs.100/-
0137 0637 1665 1674 2852 2986 3507
4682 7940 8752
6th Prize Rs.50/-
0031 1704 2927 4378 5831 7775 9130
0191 1759 2981 4640 5847 7936 9243
0294 1760 3028 4681 5943 8007 9394
0384 2008 3114 4722 6025 8066 9503
0601 2021 3336 5002 6069 8220 9616
0794 2227 3393 5101 6127 8226 9696
0816 2322 3500 5160 6160 8323 9761
0849 2345 3667 5196 6247 8404 9962
0876 2458 3804 5225 6468 8518 9964
1366 2474 3826 5228 6577 8717 9993
1399 2560 3921 5288 6843 8773
1527 2623 3950 5487 6939 8785
1577 2624 4026 5552 7073 8977
1637 2628 4074 5679 7512 9045
1694 2835 4138 5782 7547 9070

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:16/03/24

DAY - THANGAM SERIES Dr No:230
1st Prize Rs.100000/- 815293
2nd Prize Rs.7000/- 85365
3rd Prize Rs.3500/-
00964 27944 43089 48965 49080
50942 53343 63322 75549 83270
4th Prize Rs.200/-
0755 0768 1490 1721 2913 3778 5515
5707 7825 8172
5th Prize Rs.100/-
0028 0545 0622 2838 3302 4008 5413
7016 8525 9960
6th Prize Rs.50/-
0005 1890 3158 4367 5823 7624 8962
0134 1961 3213 4583 5838 7720 9015
0384 2059 3227 4625 5840 7729 9075
0467 2128 3325 4634 5906 7876 9264
0477 2529 3480 4758 6164 8107 9313
0598 2558 3520 4919 6269 8215 9469
0623 2638 3703 4953 6321 8293 9641
0884 2726 3729 4954 6327 8356 9759
0925 2750 3804 4976 6360 8439 9828
0983 2780 3806 5280 6475 8503 9883
1036 2872 3812 5469 6699 8526
1037 2908 3834 5505 6746 8662
1243 2912 3875 5642 7244 8687
1266 2977 4073 5648 7446 8797
1753 3109 4195 5811 7620 8806

DAY - VAIRAM SERIES Dr No:89
1st Prize Rs.50000/- 929449
2nd Prize Rs.7000/- 99215
3rd Prize Rs.3500/-
12031 24772 54080 54942 58266
68518 68723 76378 90135 92563
4th Prize Rs.200/-
0141 2826 3071 5026 6432 6964 7179
7649 7651 8485
5th Prize Rs.100/-
0362 1186 1409 2433 3520 3691 3975
6887 7864 8548
6th Prize Rs.50/-
0182 1602 3752 5091 6212 7715 9240
0201 1638 3773 5094 6223 7865 9313
0213 1651 3984 5096 6242 7879 9425
0393 1941 4027 5148 6402 8449 9455
0395 1996 4047 5177 6551 8545 9482
0501 2161 4241 5287 6653 8715 9688
0757 2635 4268 5296 6673 8775 9734
0891 2654 4389 5322 6925 8933 9840
0900 2677 4504 5566 6935 9006 9917
1001 2891 4779 5599 6984 9010 9941
1114 3407 4884 5655 7284 9045
1359 3517 4887 5689 7352 9067
1478 3528 4898 5764 7576 9117
1506 3549 4981 5874 7627 9137
1540 3623 5082 5954 7654 9216

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:16/03/24

DAY - NALLANERAM SERIES Dr No:230
1st Prize Rs.50000/- 168100
2nd Prize Rs.7000/- 46521
3rd Prize Rs.3500/-
00001 10895 30133 30672 47525
51510 71746 74902 78097 98172
4th Prize Rs.200/-
0533 1197 1907 2681 4286 4543 4980
6265 7690 9587
5th Prize Rs.100/-
1858 4905 5125 5247 5724 5901 7314
8356 8851 9697
6th Prize Rs.50/-
0308 1861 3295 4815 6292 8169 9345
0340 1957 3302 4822 6297 8324 9429
0504 2002 3413 4882 6545 8340 9515
0549 2376 3489 4936 6970 8406 9524
0569 2505 3530 4950 7210 8428 9596
0621 2568 3703 5018 7359 8563 9620
0763 2714 4100 5168 7384 8586 9682
0991 2741 4110 5250 7661 8598 9692
1016 2858 4222 5283 7663 8641 9849
1165 2957 4290 5301 7774 8666 9865
1194 2992 4315 5550 7870 8938
1272 3100 4353 5848 7905 8961
1325 3157 4358 5875 8068 9040
1353 3169 4374 5915 8087 9085
1586 3196 4407 6005 8159 9329

DAY - MANI SERIES Dr No:89
1st Prize Rs.50000/- 386712
2nd Prize Rs.7000/- 43000
3rd Prize Rs.3500/-
12376 21305 30377 40005 41414
45524 53781 56477 77515 90105
4th Prize Rs.200/-
2290 2324 4208 4720 4741 5326 6737
7003 7560 8551
5th Prize Rs.100/-
0904 1403 1494 2641 2951 4898 5268
5417 7653 9535
6th Prize Rs.50/-
0078 1681 2881 4868 5773 7682 9125
0148 1692 2929 4989 5780 7757 9219
0176 1720 3044 5020 5863 7858 9606
0375 1804 3359 5055 6054 7866 9742
0562 1940 3569 5072 6158 8131 9755
0717 2089 3681 5088 6161 8167 9827
0826 2217 3772 5096 6362 8237 9874
0924 2312 4080 5122 6460 8278 9927
0948 2408 4423 5207 6574 8400 9944
1237 2492 4475 5238 6577 8545 9992
1261 2553 4528 5276 6925 8560
1360 2566 4530 5423 7352 8606
1476 2648 4615 5644 7401 8679
1660 2765 4616 5714 7493 8948
1672 2784 4642 5756 7674 9057

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:16/03/24

DAY - KUMARAN SERIES Dr No:230
1st Prize Rs.50000/- 425914
2nd Prize Rs.7000/- 74402
3rd Prize Rs.3500/-
10520 30086 37004 63802 64726
67337 68266 68874 83441 87085
4th Prize Rs.200/-
0573 0724 1276 2509 3129 3631 5025
5686 8397 8627
5th Prize Rs.100/-
0212 0431 1726 2240 2299 3844 4763
5207 7149 9885
6th Prize Rs.50/-
0027 1445 2699 4237 5736 7457 8692
0435 1469 2725 4250 5762 7460 8785
0525 1479 2740 4372 5848 7552 8968
0565 1567 2773 4466 5877 7808 9181
0609 1620 2895 4501 6095 7825 9254
0767 1765 3018 4547 6171 7942 9259
0788 1900 3058 4593 6189 7958 9264
0843 1914 3315 4635 6372 8060 9545
1199 1993 3410 4882 6410 8181 9823
1209 2016 3624 4907 7175 8245 9908
1231 2202 3748 5041 7339 8305
1233 2422 3826 5047 7342 8349
1237 2425 3925 5177 7364 8562
1351 2488 3958 5198 7386 8593
1396 2586 4068 5660 7456 8609

DAY - VISHNU SERIES Dr No:230
1st Prize Rs.50000/- 534803
2nd Prize Rs.7000/- 46208
3rd Prize Rs.3500/-
01370 06147 16712 22088 30839
56259 58949 74375 75045 75124
4th Prize Rs.200/-
0323 3375 4169 4659 5647 7140 7188
7273 7549 9690
5th Prize Rs.100/-
0644 2540 2625 3064 3405 5290 6304
6799 7179 7661
6th Prize Rs.50/-
0061 1693 3211 4679 6570 8085 9328
0101 2049 3314 4749 6645 8104 9414
0166 2147 3381 4837 6779 8134 9511
0194 2242 3634 5196 6789 8351 9534
0336 2419 3649 5398 6852 8352 9827
0511 2465 3659 5440 7044 8555 9828
0700 2506 3660 5486 7062 8577 9853
0815 2708 3691 5612 7101 8650 9900
0817 2764 3791 5688 7301 8710 9913
0823 2812 3812 5941 7326 8759 9935
0941 2967 3836 6012 7462 8853
1030 3000 4054 6332 7771 8973
1275 3038 4190 6407 7781 9045
1598 3080 4436 6420 7793 9152
1685 3082 4597 6432 7843 9238

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:16/03/24

SWARNALAXMI SERIES Dr No:230
1st Prize Rs.50000/- 843855
2nd Prize Rs.7000/- 21848
3rd Prize Rs.3500/-
19638 21335 32446 43260 54477
65298 65935 76189 87812 98352
4th Prize Rs.200/-
0334 1719 2864 3957 5008 6253 6627
9131 9864 9981
5th Prize Rs.100/-
0269 0897 1184 2276 4685 4698 4721
8364 8904 8978
6th Prize Rs.50/-
0072 1451 3254 5010 6026 7571 9011
0312 1483 3348 5120 6192 7730 9061
0377 1721 3456 5130 6519 7736 9067
0417 1751 3500 5146 6688 7814 9175
0542 1874 3551 5159 6780 7921 9188
0716 1878 3723 5239 6794 8065 9343
0751 2544 3793 5359 6849 8199 9702
0769 2612 4050 5430 6985 8401 9732
0995 2625 4097 5542 7135 8513 9908
1005 2698 4182 5587 7251 8722 9959
1047 2789 4397 5621 7423 8724
1141 2805 4483 5669 7476 8913
1154 2817 4524 5958 7518 8932
1284 2963 4639 6004 7548 8936
1356 3188 4898 6014 7565 8954

DAY - LION SERIES Dr No:89
1st Prize Rs.50000/- 929698
2nd Prize Rs.7000/- 75102
3rd Prize Rs.3500/-
18369 29281 31793 42267 53406
64631 75548 86290 86824 97236
4th Prize Rs.200/-
1889 1966 2863 3144 3222 4003 5036
5289 7114 9027
5th Prize Rs.100/-
0012 1188 1580 1599 3599 4783 5007
6183 7625 8507
6th Prize Rs.50/-
0026 1520 2563 4511 6297 8032 9130
0144 1536 2813 4562 6343 8046 9230
0300 1547 2964 4660 6641 8052 9297
0461 1582 3012 4664 6781 8129 9319
0654 1690 3050 4701 6812 8148 9374
0700 1781 3065 4727 6887 8370 9463
0785 1865 3260 4795 6986 8376 9487
0831 1945 3288 5237 7035 8756 9550
0907 1990 3317 5449 7065 8843 9709
1143 1996 3425 5559 7138 8943 9769
1165 2160 3437 5660 7319 8953
1196 2188 3514 5662 7387 8986
1204 2271 3581 5719 7400 8992
1483 2383 3704 5761 7879 9044
1503 2448 3806 6174 7968 9114



శనివారం థానేలో భారత్ జోడో న్యాయ్ యాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

# ఒకేదఫా ఎన్నికలు

>> తాయి, నామినేషన్ల ఉపసంహరణ కార్యక్రమం ఏప్రిల్29న జరుగుతుంది, ఎన్నికల పోలింగ్ మే13న జరుగుతుంది, ఓట్ల లెక్కింపు జూన్ 4న జరుగుతుంది.ఏపీలో ఎన్నికల విధుల్లో గ్రామవాలంటీర్లు పాల్గొనడం,పోలింగ్ బూత్‌లో రాజకీయ పార్టీల ఇన్‌చార్జీలుగా ఉంటే కఠినచర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో 4,09,37,352 మంది ఓటర్లు ఉన్నారు.వారి పురుషులు 2,00,84,276 మంది,2,08,49,730 మంది మహిళలు,థర్డ్ జెండరు 3,346 మంది ఓటర్లు ఉన్నారు.ఎన్ఆర్ఐ ఓటర్లు 7,763 మంది, సర్వీస్‌ఓటర్లు 67,393 మంది ఉన్నారు.ఓటర్లులో 18 నుంచి 19 మధ్య వయస్సు ఓటర్లు 9,01, 863 మంది,పిడబ్ల్యుడి ఓటర్లు 5,17,1140మంది .85 ఏళ్ళు దాటిన వారు 2,12,237 మంది ఉన్నారు.మొత్తం పోలింగ్ స్టేషన్లలో పట్టణ ప్రాంతాల్లో 12,045,గ్రామీణ ప్రాంతాల్లో 34,120 ఉన్నాయి.అక్షలరీగా 219 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసారు.పోలింగ్ స్టేషనుకు సగటున 887 మంది ఓటర్లుకు ఓటు వేసే అవకాశం కల్పించారు.ఎన్నికల సందర్భంగా భారీ పోలీసు భద్రతను ఏర్పాటు చేస్తారు.

**దేశంలో మొత్తం ఓటర్లు 96.8 కోట్లు**

దేశంలో తొలిసారి ఓటు వేస్తున్న యువత 1.85 కోట్లమంది ఉన్నారని, 12 రాష్ట్రాల్లో పురుషులకంటే మహిళా ఓటర్ల సంఖ్యే ఎక్కువగా ఉందన్నారు. మొత్తం ఓటర్లు 96.8 కోట్లుకాగా పురుషులు 49.7 కోట్లు మహిళలు 47.1 కోట్లమంది ఉన్నారు. ట్రాన్స్ జెండర్లు 48వేలమంది కాగా 85 ఏళ్లకుపైబడినవారు 82 లక్షలు, 20-29 ఏళ్లమధ్యవయసున్న ఓటర్లు 19.74 కోట్లు, 18-19 ఏళ్లమధ్య వయసున్న ఓటర్లు 1.8 కోట్లమంది ఉన్నారు. అలాగే ఎన్నికలకోసం 55 లక్షల ఈవీఎంలను వినియోగిస్తున్నామని, 10.5 లక్షలపోలింగ్‌కేంద్రాలు ఏర్పాటయ్యాయని, 1.5 కోట్లమంది పోలింగ్ అధికారులు భద్రతా సిబ్బందిని నియమించినట్లు సిఇసి రాజీవ్‌కుమార్ తెలిపారు. అరుణాచల్‌ప్రదేశ్, గోవా, సిక్కిం మినహా అన్ని రాష్ట్రాలు ఢిల్లీ, జమ్ముకాశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతాల్లో పార్లమెంటరీ అభ్యర్థులు గరిష్ఠంగా 95 లక్షలు ఖర్చుచేసుకోవచ్చని ఈసీ వెల్లడించింది. ఈ మూడు రాష్ట్రాలుమినహా మిగిలిన కేంద్ర పాలిత ప్రాంతాల అభ్యర్థులకుమాత్రం 75 లక్షలపరిమితి ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్, ఒడిశాలో అసెంబ్లీ ఎన్నికలకు పోటీచేసే అభ్యర్థులు గరిష్ఠంగా 40 లక్షలు, అరుణాచల్‌ప్రదేశ్; సిక్కిం రాష్ట్రాల అభ్యర్థులు రూ.28 లక్షలు ఖర్చుచేసుకోవచ్చు.

**ఉల్లంఘిస్తే కఠిన చర్యలే..**

ఎన్నికల షెడ్యూలు విడుదలయినందున నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలుంటాయన్నారు. ఎలాంటి విద్వేష ప్రసంగాలు ఉండకూడదని, కుమలం మతం ఆధారంగా ఓట్లు కోరకూడదని, వ్యక్తిగత విమర్శలు ఉండకూడదని, ధృవీకరణలేని తప్పుదోవ పట్టించేప్రకటనలు ఇవ్వకూడదని, ప్రత్యర్థులను అవమానపరిచేలా సోషల్‌మీడియా పోస్టులు ఉండకూడదని, ప్రచారంలో రాజకీయ పార్టీలు దివ్యాంగులతో మర్యాదగా ఉండాలని, ప్రచారంలో పిల్లల్ని వినియోగించకూడదన్నారు.

# పరీక్ష నేడే

>> జరుగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని చెప్పారు.అంతేగాక పరీక్షల పర్యవేక్షణకై ప్రతి జిల్లా స్థాయి సీనియర్ అధికారులను లైజన్ అధికారులుగా నియమించి పరీక్షలు సజావుగా జరిగేందేకు తగిన చర్యలు తీసుకో వాలని కలెక్టర్లను సీఎస్ జవహర్‌రెడ్డి ఆదేశించారు.అన్ని పరీక్షా కేంద్రాల్లోను నిరంతర విద్యుత్తు సరఫరా, మంచినీరు వంటి కనీస సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు.రాష్ట్ర స్థాయిలో కంట్రోలు రూమ్ ద్వారా పరీక్షలు జరుగుతున్న తీరును నిరంతరం పర్యవేక్షించాలని ఎపిపిఎస్సీ అధికారులను సిఎస్ ఆదేశించారు.జిల్లాల్లో కూడా కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని చెప్పారు.పరీక్ష అనంతరం అన్సర్ సీట్లు ఇతర సామాగ్రి కట్టుదిట్టమైన బందోబస్తు మధ్య స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు



# బిజెపిలో చేరిన అధికార పార్టీ ఎంఎల్ఎ కాపు రామచంద్రారెడ్డి

**విజయవాడ,మార్చి16,ప్రభాతవార్త:** అధికార వైఎస్సార్సీకి చెందిన రాయదుర్గం ఎంఎల్ఎ కాపు రామచంద్రారెడ్డి భారతీయ జనతా పార్టీలో చేరారు.శనివారం బిజెపి ఆంధ్రప్రదేశ్ విభాగం అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి సమక్షంలో కాపు రామచంద్రారెడ్డి, తన సతీమణితో కలిసి ఆ పార్టీలో చేరారు.ఆయనకు దగ్గుబాటి పురందేశ్వరి కషాయం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికలల్లో వైఎస్సార్సీ టిక్కెట్టు ఇవ్వలేదు. దాంతో సిఎం జగన్‌పై తీవ్ర ఆగ్రహంతో పార్టీకి రాజీనామా చేసారు.తొలుత ఆయన కాంగ్రెస్‌లో చేరతారని భావించారు.తరువాతి క్రమంలో ఆయన బిజెపికి దగ్గరయ్యారు.నేడు అధికారికంగా ఆ పార్టీలో చేరారు.బిజెపిలో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాభిప్రాయానికి భిన్నంగా రాయదుర్గం సీటును సీఎం జగన్ మరొకరికి కేటాయించారన్నారు. బిజెపి విధానాలు,ప్రధాని మోడీ నచ్చినందునే తాను ఈ పార్టీలో చేరానన్నారు.బిజెపి విజయానికి కృషి చేస్తానన్నారు.రాష్ట్రంలో మహాకూటమి ఘన విజయం సాధిస్తుందన్నారు.కాపు రామ చంద్రారెడ్డి తమ పార్టీలో చేరడం శుభ పరిణామని పురందేశ్వరి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం మరో సారి అధికారంలోకి రాదన్నారు.

# 'ప్రజాగళం'మహాసభ

>> నాగభూషణం, చిలకలూరిపేట టిడిపి అభ్యర్ధి, మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, మాజీమంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, సిబిఎన్ ఆర్మీకి చెందిన నాయకులు, నరసరావుపేట టిడిపి ఎంపి అభ్యర్ధి లావు శ్రీకృష్ణదేవరాయలు, నరసరావుపేట ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు, చీరాల ఇన్‌చార్జి యన్‌యం కొండయ్య, అద్దంకి శాసనసభ్యుడు గొట్టిపాటి రవికుమార్, శాసనసభ్యులు నిమ్మల రామానాయుడు, ఉండవల్లి శ్రీదేవి, టిడిపి జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరాంలు,ద్వితియశ్రేణి నాయకులు, ప్రతిరోజు వేదికవద్ద జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. ఈ సభకు 10లక్షలకు పైగా 3 పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. ఈ సభలో ప్రధాని నరేంద్రమోడీ, టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి,హిందూపూర్ శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ తదితరులతో పాటు 175 నియోజకవర్గాలకు చెందిన టిడిపి ఇన్‌చార్జిలు, యంపి అభ్యర్థులు పాల్గొననున్నారు. కాగా ఈ సభకు 4వేలమంది పోలీసులు, 200మంది ఎస్‌పిజి ప్రత్యేకదళం, ఇప్పటికే సభ జరిగే ప్రాంతాన్ని తమ అధీనంలోకి తీసుకున్నారు. మొత్తం 300 ఎకరాలలో లక్షలాది మంది కూర్చునే విధంగా అన్ని ఏర్పాట్లను పూర్తిచేశారు. ప్రధాన మంత్రి దిగేందుకు వీలుగా 3 హెలీప్యాడ్‌లను ఏర్పాటుచేశారు. ఈ సభ ఆదివారం మధ్యాహ్నం 2గంటలకు ప్రారంభం అవుతుంది. ప్రధానమంత్రి మోడీ వేదికమీదకు 5 గంటలకు వస్తారు. 6 గంటలవరకు ప్రధాన ప్రసంగం కొనసాగుతుంది.

# జగన్‌కు దిమ్మతిరిగే ఫలితం

>> అని అన్నారు.అన్నీ దాటుకుని నామినేషన్ వేస్తే స్క్రూటినీలో తొలగిస్తారన్నారు. దాన్ని దాటుకుని వెళ్లే పరిస్థితులు వారికి అనుకూలంగా వేసుకుని గెలిచిన వాళ్లను ఓడగొడతారని అన్నారు. ఎన్నికల కమిషనర్‌కు కూడ దిక్కులేదన్నారు. రక్షణ కోసం కేంద్ర సాయాన్ని కోరే పరిస్థితి ఏర్పడిందని చంద్రబాబు తెలిపారు. తిరుపతి ఉప ఎన్నికల్లో దొంగ ఓట్లు ఇష్టానుసారంగా వేసుకున్నారని దీంతో మనమంతా ఎలాంటి పాలనలో ఉన్నామోతెలుస్తోందన్నారు.. వీటికి అంతం పలక్కపోతే అభివృద్ధి ఉండదు అని అన్నారు.

**ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలవాలి:**

ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలవాలి అన్న నినాదంతో టిడిపి, జనసే, బిజెపి ముందుకు వెళ్తున్నాయని అన్నారు. ఆదివారం ప్రధానితో ప్రజాగళం సభనుచిలకలూరిపేటలో నిర్వహిస్తున్నామని, కేంద్ర, రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వాలు రాబోతున్నాయని చంద్రబాబు అన్నారు. ఈరోజు వరకు ఒక ఎత్తు.. ఇప్పటి నుంచి ఒక ఎత్తు అని అన్నారు. రోడ్లపైకి వచ్చిన వాళ్లకు పథకాలు కట్ చేయటం కాదు, ప్రజలే జగన్‌ను ఇక పవర్ కట్ చేస్తారని అన్నారు. కేంద్రంలో 400 పైచిలుకు లోక్‌సభ సీట్లతో కేంద్రంలో ఎన్డీయే, రాష్ట్రంలో ఎపుడూ లేని మెజారిటీతో గెలవబోతున్నామని చంద్రబాబు అన్నారు. రాష్ట్రాన్ని కాపాడటం మా మూడు పార్టీ బాధ్యతేకాదు, ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన విధంగా..ఉన్మాది పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడటానికి మేధావులంతా కలిసి రావాలన్నారు. ఐదేళ్లు ఒక ఎత్తు. రాబోయే 57 రోజులు ఒక ఎత్తు అన్నారు. లాయర్లకు కూడ ఈప్రభుత్వం ఏమీ చేయలేదని, లాయర్లకు కూడ స్వర్ణయుగం చూపించే పాలన తీసుకొస్తామని తెలిపారు. మెడికల్ క్లెయిమ్, బీమాకు ప్రీమియం కట్టాలని, రూ.5లక్షల దాకా మెడికల్ క్లెయిమ్, రూ.15లక్షల ప్రమాద బీమాకు ప్రభుత్వమే ప్రీమియం చెల్లించే బాధ్యత తీసుకుంటామని చంద్రబాబు చెప్పారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు ఎందుకుతెచ్చారోనాకు అర్థం కావటం లేదన్నారు. అధికారంలోకి వచ్చాక ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దుచేస్తామని అన్నారు.

## వారం - వర్జ్యం

తేది: 17-03-2024,ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్ల పక్షం
అష్టమి రా 9:53 , మృగశిర సా 4:46
వ,రా 01:40 -3:21,
దు:సా 04:16 - 05:34,
శుభసమయం- లేదు,
రాహుకాలం - సా . 04:30-6:00 వరకు

## వార్తాఫలం

**మేషం**:బంధువులతో ఏర్పడిన విరోధాలు పరిష్కరించుకుంటారు. కళల పట్ల ఆకర్షణ కలుగుతుంది.

**వృషభ**:గృహనిర్మాణ ఆలోచనలలో తొందరపాటు వద్దు.అనారోగ్య సమస్యలు ఎదురవుతాయి.

**మిథునం**:: విద్యార్థులకు నూతన విద్యావకాశాలు పొందుతారు. రుణాలు చేస్తారు .

**కర్కాటకం**: ప్రయాణాలలో తొందరపాటు వద్దు.ఎంత కష్టపడ్డా ఫలితం ఉండదు.

**సింహం**: జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కన్య**: దూరప్రాంతాల నుంచి వచ్చిన సమాచారం సంతోషం కలిగిస్తుంది.

**తుల** : ఎంత కష్టపడ్డా ఫలితం ఉండదు.ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుండును.

**వృశ్చికం**:ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.విద్యార్థులకు నూతన అవకాశాలు లభిస్తాయి.

**ధనుస్సు**: నూతన వ్యాపారాలు చేపడతారు.సన్నిహితుల సహాయం అందుతుంది.

**మకరం** :పనులలో ఆటంకాలు ఎదురైనా సన్నిహితుల సహాయంతో పూర్తి చేస్తారు.

**కుంభం**:కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు.పోటీ పరీక్షల్లో పాల్గొంటారు.

**మీనం** :కొత్త ప్రయత్నాలు కలిసివస్తాయి.బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోం. హైదరాబాద్

# అమరజీవి తాగ్యం సదా స్మరణీయం: సిఎం జగన్


శనివారం అమరజీవి పొట్టిశ్రీరాములు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న సిఎం జగన్

**విజయవాడ.మార్చి 16,ప్రభాతవార్త:**అమరజీవి పొట్టి శ్రీరాములు తాగ్యం అనుక్షణం సంస్మరణీయమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనడ్డి శ్లాఘించారు.తెలుగు ప్రజల కోసం తనప్రాణాన్ని అర్పించిన గొప్పవ్యక్తి పొట్టిశ్రీరాములన్నారు. ఆయన తాగ్యం అందరికి స్ఫూర్తిదాయకం కావా లన్నారు. తన కార్యాలయ ప్రాంగణంలో అమ రజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి సిఎం జగన్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు.శనివారం ఇడు పులపాయకు బయలుదేరడానికి ముందు సీఎంవ జగన్ శ్రీరాముల జయంతి కార్యక్రమంలో పాల్గొ న్నారు.ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లా డుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు తెలుగు వారి కోసం ప్రత్యక రాష్ట్రం కోసం ఆయన ఒక స్థిర సంకల్పంతో తన జీవితాన్ని ఫణంగా పెట్టారన్నారు.త్యాగధనుని ఆశయాలకు అనుగు ణంగానే తమ ప్రభుత్వం పరిపాలనను నిర్వహి స్తుందన్నారు.పేదరికం లేని ఒక వ్యవస్థ నిర్మాణం కోసం తమ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు ఎదురైన చెదరిని ఆత్మవిశ్వాసంతో అడుగులు ముందుకు వేస్తోందన్నారు.తమ ప్రభుత్వంనవరత్నాలు ప్రజా సంక్షేమం కార్యక్రమంలో భాగంగా వివిధ వర్గాల ప్రయోజనం కోసం పథకాలను అమలు చేస్తూ ప్రజలకలలు నేరవేస్తుందన్నారు.గ్రామీణ స్వరాజ్య స్థాపనలో భాగంగా గ్రామ సచివాల యాలను ఏర్పాటు చేసామన్నారు.తమ ప్రభుత్వం గాంధేయ విధానాలతో ముందుకు సాగుతుం దన్నారు. విద్యా, వైద్యం, వ్యవసాయం, మత్స్య, పశుసం వర్ధకం,పారిశ్రామిక రంగాల్లో తమ ప్రభుత్వం మంచి ఫలితాలను సాధిస్తోందన్నారు. ఏ విష యంలోను రాజీలేకుండా ముందుకు సాగు తున్నామన్నారు. జాతీయ స్థాయిలో ఏరంగం లోనైనా మనరాష్ట్రం ముందంజన నిలిచిం దన్నారు. 32 లక్షలమందికిపైగా ఇళ్ళస్ద లాలు, సొంతింటి ఏర్పాటు చేసామన్నారు. నాడు, నేడు, విద్యాదీవెన,విద్యావసతి దీవెన, జగనన్న విద్యా కానుక, జగనన్న విదేశీ విద్యాదీవెన, ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషుమీడియం,ప్రాథమిక విద్య నుంచి తోఫెల్, ఐబి విద్యసదుపాయం, ఆరోగ్యశ్రీ ఉచిత వైద్యసేవలు రూ. 25లక్షలకు వర్తింపు వంటి ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. పొట్టి శ్రీరాములు వంటి త్యాగ మూర్తుల జీవనం అందరికి ఆదర్శం కావాలన్నారు. ఈ కార్యక్రమం లో ప్రభుత్వవిప్ చెవిరెడ్డి భాస్కరరెడ్డి మాజీ మంత్రి వెల్లంపల్లి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర వైఎస్సా ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోను పొట్టిశ్రీరాములు జయంతి వేడుకలు నిర్వహిం చారు. ఈసందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రప టానికి రాష్ట్రప్రభుత్వ సలహాదారులు సజ్జలరామ కృష్ణారెడ్డి ,వైఎస్సా ఆర్ కాంగ్రెస్పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆయన సేవలను కొనియాడుతూ ప్రసంగించారు.

# తిరుమల సమాచారం

## ఎన్నికల కోడ్ ఎఫెక్ట్ !

### నేటి నుండి రద్దయిన సిఫార్సులేఖలు

### ప్రోటోకాల్ వివిపిలు స్వయంగా వస్తేనే అనుమతి



**తిరుమల,మార్చి 16ప్రభాతవార్తప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికలకు కోడ్ నగారా మోగడంతో ఇకనుండి ఎన్నికల ఫలితాలు వెలువడే నూతన ప్రభుత్వం ఏర్పాటయ్యే వరకు ఏడుకొండల వెంకన్న దర్శనానికి సిఫార్సులేఖలు చెల్లుబాటుకావు. ఇప్పటికే ఈ విషయాన్ని టిటిడి పాలకమండలి నిర్ణయించి ముందుగానే ప్రకటించింది. తాజాగా శనివారం ఎన్నికల నగారా మోగడంతో ఇకపై పూర్తిగా ఎవరికీ, ఎలాంటి సిఫార్సు లేఖ లపై దర్శనాలు కేటాయించరు. ఇప్పటికే ఈ విషయాన్ని ప్రజాప్రతినిధులు అందరికీ టిటిడి అధికారులు లేఖలు రాశారు. ప్రతి ఎన్నికలకోసారి అమలుచేసినట్లే ఈ ఏడాది కూడా ఎన్నికల కోడ్ అమలువేళ టిటిడి అధికారులు పటిష్టంగా చూస్తున్నారు. ప్రతిరోజూ ఆంధ్రప్రదేశ్కు చెందిన అధికార వైసిపి మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎంఎల్సిలు.ప్రజాప్రతినిధులు తదితరులు తమతమ కావలసిన వారికి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనాల సిఫార్సులేఖలు జారీచేస్తున్నారు. అంతేగాక ఇతరరాష్ట్రాల మంత్రులు, ఎంపిలు, కేంద్రమంత్రులు ,ఐఎఎస్, ఐపిఎస్ అధికారుల సిఫార్సులను పరిగణనలోనికి తీసుకుని అవకాశం మేరకు దర్శనాలు జారీచేసేవారు. ప్రోటోకాల్ పరిధిలోని వ్యక్తులు స్వయంగా విచ్చేస్తేనే వారికి స్వామివారి దర్శనం కల్పించాలని ఇదివరకే పాలకమండలి నిర్ణయించింది. ఎన్నికల నోటిఫికేషన్ దరిమిలా తిరుమలకు వచ్చే సిఫార్సు లేఖలు, విఐపి భక్తుల సంఖ్య కూడా తగ్గుముఖం పట్టనుంది.

# వేసవి రద్దీకి తగ్గట్లు ఏర్పాట్లు

## భక్తులకు అవసరమైన లడ్డూల తయారీ,నిల్వ దిశగా అడుగులు




**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** సాధారణరోజుల్లో సరాసరి 80వేలమందికిపైగా భక్తుల తాకిడి ఉంటున్న తిరుమలకొండపై వారాంతంలో 90వేల మందిభక్తులు, ప్రత్యేకపర్వదినాల్లో లక్షమంది వరకు దర్శనం చేసుకుంటున్నారు. ఈ సంఖ్య వేసవిసెలవుల్లో దాదాపు మరింతగా పెరుగు తుంది. ఈ నేపథ్యంలో రానున్న వేసవిసెలవుల్లో తిరుమలకు చేరుకునే భక్తుల సంఖ్య కూడా అధికంగా ఉంటుందనే ముందస్తు భావిస్తున్న టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అందుకు తగ్గట్లు ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించారు.తిరుమలకొండపై 80వేలమందికిపైగా భక్తుల రద్దీ చేరితేనే ఒక్కో భక్తునికి రెండునుండి నాలుగు లడ్డూలు మాత్రమే విక్రయించే రోజులు ఉన్నాయి. అంతేగాక అదనపు లడ్డూల కోసం క్యూలైన్లలో గంటల తరబడి నిరీక్షించినా ఫలితం ఉండదు. అలాంటిది ఇప్పుడు వేసవిసెలవుల్లో భక్తులు ఏడుకొండల వేంకటేశ్వర స్వామి దర్శనం చేసుకోలేని వీలుకాకున్నా లడ్డూప్రసాదం అందుకునేందుకు ఉవ్విళ్ళూరు తుంటారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని రోజుకు సరాసరి 5లక్షల వరకు లడ్డూలు తయారుచేసే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. అంతేగాక ముందస్తుగా అదనపు లడ్డూలను నిల్వచేసు కునేందుకు కూడా సాధ్యాసాధ్యాలను పరిశీలి స్తున్నారు. గత పదిరోజులుగా తిరుమలకు చేరు కుని శ్రీవారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య గమనిస్తే మార్చి 3వతేదీ 77వేలమంది భక్తులు, 10న 76,213మంది భక్తులు, 9వతేదీ 69వేలమంది భక్తులు ఇలా సరాసరి 70వేలమంది వరకు భక్తులు అన్ని రకాల దర్శనాలతో కలిపి తిరుమలేశుని దర్శించుకోగలిగారు.

**వేసవిలో ఖచ్చితంగా రోజుకు లక్షమంది వరకు భక్తులు వచ్చే అవకాశం:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిదర్శనానికి దేశవిదేశాల నుండి ప్రతినిత్యం తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య రోజురోజుకూ రెట్టింపవుతోంది. ఈ సమయంలో లడ్డూప్రసాదాల తయారీకి తిరుమల తిరుపతి దేవస్థానమ్ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తు న్నారు. ప్రస్తుతం ప్రతిరోజూ దాదాపు 4.50 లక్షల వరకు లడ్డూలు తయారీ,విక్రయాలు జరుగుతున్నాయి. ఈ లడ్డూ ప్రసాదాల కోసం భక్తులనుండి డిమాండ్ ఏర్పడుతోంది. సరాసరి రోజువారీగా 5లక్షల వరకు లడ్డూలు అవసరమ వుతున్నాయి. ఏడుకొండల వెంకన్న దర్శనం తరువాత అంతటి ప్రాధాన్యత,పవిత్రత ఉన్న లడ్డూప్రసాదం అందుకుంటారు. టిటిడి అమలుచేస్తున్న విధానంలో గోవిందుని దర్శనం చేసుకున్న ప్రతి భక్తునికి ఒక ఉచిత లడ్డూ అందిస్తున్నారు. ఇలా రోజుకు సరాసరి 70వేల వరకు లడ్డూలు సరిపోతున్నాయి. ఇక మిగిలిన 3.30లక్షల లడ్డూలనే భక్తులకు విక్రయించాల్సి వస్తోంది.ఇందులో టిటిడి ఉద్యోగులు, విఐపి బ్రేక్ దర్శనాలకు వచ్చే ప్రముఖులు, ఇతరత్రా శాఖల సిబ్బంది కూడా లడ్డూలు అవసరాలకోసం కొనుగోలుచేస్తుంటారు. ఈ నేపథ్యంలో వెంకన్న లడ్డూప్రసాదాలను భక్తులకు కోరినన్ని అందించేందుకు ప్రత్యామ్నాయంపై టిటిడి అధికారులు ఆలోచన చేశారు. ప్రతినెలా కోటిపైగా లడ్డూలు అమ్మకాలు జరుగుతున్నాయంటే దేవుని ప్రసాదానికి ఉన్న ప్రాధాన్యత ఏ పాటిదో అర్థమవుతుంది. ప్రతినెలా కూడా సరాసరి తిరుమలేశుని 20లక్షల మంది నుంచి 22లక్షల మంది వరకు భక్తులు వెంకన్నుదర్శిం చుకొం టున్నారు. భక్తుల సంఖ్య లక్షమందికి పైగా పెరి గినా కోరినన్ని లడ్డూలు ఇచ్చే దిశగా కార్యాచరణ రూపొందిస్తున్నారు. 24గంటలూ తిరుమల బూందీపోటులో కార్మికులు పనిచేస్తున్నా రోజుకు సరాసరి 4లక్షల వరకు లడ్డూలు మాత్రమే తయారుచేస్తున్నారు. 50రూపాయలు ప్రోక్తం లడ్డూలు(చిన్నలడ్డూలు)తో బాటు 200 రూపా యలు కల్యాణోత్సవం లడ్డూలు(పెద్దవి) 2వేల వరకు ,వడలు 2వేల వరకు తయారుచేస్తున్నారు. లడ్డూప్రసాదం తయారీలో మంచిశెనగపప్పు, జీడిపప్పు, చక్కెర(ప్రస్తుతం గోఆధారిత పంటల ఉత్పత్తులైన బెల్లం), ఎండుద్రాక్ష, యాలకులు, కలకండ, పచ్చకర్పూరం తదితర మిశ్రమాలను వినియోగిస్తున్నారు.

# కొండపై మోస్తరుగా భక్తులు



**తిరుమల,మార్చి 16 ప్రభాతవార్తప్రతినిధి:** వేసవి సెలవులకు ముందు వారాంతం శనివారం తిరుమలలో భక్తులు మోస్తరుగా ఉన్నారు. శనివారం ఉదయం 6గంటలకు వైకుంఠంలో 18కంపార్టుమెంట్లలో భక్తులు ఉండి సర్వదర్శ నానికి 10గంటలు సమయం కేటాయిస్తున్నారు. సాయంత్రానికి భక్తుల రద్దీ నామమాత్రంగా ఉంది.సర్వదర్శనానికి 10గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశదర్శనాలకు నాలుగు గంటలు సమయం పడుతుంది. సాయంత్రం వరకు 51వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. స్వామివారి దర్శనానం తరం అన్నప్రసాదం కోసం భక్తులు మోస్తరుగానే కనిపించారు.

# భగభగల నుండి భక్తులకు ఉపశమనం

## కూల్పెయింట్, చలువ పందిళ్లు ఏర్పాటు

**తిరుమల,మార్చి16ప్రభాతవార్తప్రతినిధి:** అసలే వేసవి కాలం...ఆపై మండుతున్న సూర్యుడు ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదవుతుండటంతో భక్తులకు ఎండవేడి నుంచి ఉపశమనానికి తిరు మల తిరుపతి దేవస్థానం చర్యలు చేపట్టింది. ఇప్పటికే ఆలయం ముందుభాగం, పరిసరాల్లో ,ఆలయ మాఢవీధుల్లో తెల్లని కూల్పెయింట్ వేసి భక్తులు నడిచేలా చూస్తున్నారు. ఇంకా కొన్నిచోట్ల కార్పెట్లు పరచి ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు తరచూ పైపులతో నీటిని చల్లుతున్నారు. దీనివల్ల భక్తులు పాదరక్షలు లేకుండా నడుస్తుండటంతో కొంత చల్లదనం కలిగిస్తున్నారు. ఇప్పుడు రానున్న ఏప్రిల్, మేనెలలో వేసవిసెలవుల రద్దీ, భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉండటంతో ఆలయానికి ఉత్తరం వైపు భక్తులు సేదదీరేందుకు వీలుగా తాత్కాలిక చలువపందిళ్ళు ఏర్పాటుచేస్తున్నారు. తిరుమలేశుని దర్శనానంతరం ఆలయం వెలుప లకు వచ్చిన భక్తులు ముఖ్యంగా మహిళలు, చంటిపిల్లల తల్లులు, వృద్ధులు కొంతసమయం కూర్చుని వెళుతున్నారు. దీంతో ఆలయానికి ఉత్తరంవైపు ప్రాంతంలో చలువపందిళ్ళు ఏర్పాటు చర్యలు తీసుకున్నారు. భక్తుల కుటుంబాల్లో ఒకరి ద్దరు లడ్డూలు తీసుకువచ్చేందుకు వెళ్తుండటంతో తిరిగి వచ్చే వరకు మిగిలిన భక్తులు ఇక్కడ కూర్చునేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఎండవేడిమి నుంచి ఉపశమనం కలిగించేలా చూస్తుండటంతో భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# చిత్తూరుజిల్లాలో పోలీసుల బదలీలను రద్దుచేయాలి


## రాష్ట్రఎన్నికల ప్రధానాధికారికి అచ్చెన్నాయుడు లేఖ



**అమరావతి, మార్చి 16, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో తాజా పరిణామాలపై రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి లేఖ రాశారు.చిత్తూరుజిల్లా ఎస్పీ కొంతమంది పోలీసు అధికారులను బదిలీచేస్తూ ఇచ్చినఆదేశాలను రద్దుచేయాలనిలేఖలో కోరారు. మార్చి 14న చిత్తూరుజిల్లా ఎస్పీ కొంతమంది పోలీసు అధికారులను, కానిస్టేబుళ్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీచేశారని తెలిపారు. ఎన్ని కల షెడ్యూల్ నేపథ్యంలో చివరి నిముషంలో చేసిన ఈబదిలీలకు కారణం ఏంటని పేర్కొ న్నారు. పోలీసు అధికారులు, కానిస్టేబుళ్ల నుంచి ఎటువంటి బదిలీ వినతులు కోరకపోయినా బదిలీ చేయాల్సిన అవసరం ఏంటని? లేఖలో ప్రస్తావించారు. రాజకీయ ప్రేరేపితమైన ఈ బది లీలను వెంటనే రద్దుచే యాలని అచ్చెన్నాయుడు తన లేఖలో విజ్ఞప్తి చేశారు.

# ఎపి భవన్ విభజన ఉత్తర్వు జారీ చేసిన కేంద్ర హోంశాఖ

**విజయవాడ,మార్చి16,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్




భవన్ విభజనకు సంబంధించి ఎట్టకేలకు సమస్య పరిష్కారం లభించింది.విభజనకు సంబంధించి కేంద్ర హోం మంత్రిత్వశాఖ కీలక ఉత్తర్వులు జారీచేసింది.ఆప్షన్-జీకి ఏపీ, తెలంగాణా రాష్ట్రాలు అంగీకారం తెలిపాయని పేర్కొంది.ఆంధ్రప్రదేశ్కు మొత్తం 11.536 ఎకరాలు కేటాయించారు. ఏపీకి 5.781 ఎక రాలు ఉన్న గోదావరి బ్లాక్,స్వర్ణముఖి బ్లాక్, నర్సింగ్ హాస్టల్6 3.339 ఎకరాలు,పటౌడి హౌస్లో 2.396 ఎకరాలు కేటాయింపుకు సం బంధించిన కేంద్రం ప్రతిపాదనకు రెండు రాష్ట్రాలు అంగీకారం తెలిపాయి.ఈ మేరకు కేంద్ర హోంశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణకు8.245 ఎకరాలు కేటాయించారు. తెలంగాణకు శబరి బ్లాక్లో 3.00 ఎకరాలు, పటౌడీ హౌస్లో 5.245 ఎకరాలను కేటాయిం చారు.రాష్ట్ర విభజననంతరం నుంచి దాదాపు పదేళ్ళ ఏపీ భవన్ విషయంలో వివాదం కొనసాగుతుంది.ఇందులో భాగంగా పలు పర్యా యాలు చర్చలు జరిగినా,వివిధ ప్రతిపాదనలు వచ్చిన సమస్య పరిష్కారం కాలేదు.చివరికి ఈ ప్రతిపాదనకు ఇరు రాష్ట్రాలు అంగీకరించారు.

# రూ.10కోట్లతో ధర్మవరం గేటు ఆర్యుబి నిర్మాణానికి భూమి పూజ

## ప్రజల చిరకాల స్వప్నం సాకారం: ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి



శనివారం స్థానిక ధర్మవరం గేటు ఆర్యుబి వంతెన నిర్మాణానికి జరిగిన భూమి పూజ కార్యక్రమంలో మాట్లాడుతున్న వెంకట్రామి రెడ్డి

**గుంతకల్లు రైల్వే, మార్చి 16 ప్రభాతవార్త:** దీర్ఘకా లంగా అపరిష్కృతంగా ఉన్న దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ కేంద్రంలోని ధర్మవరం గేటు సమస్య ఎట్టకేలకు పరిష్కారం కావడం ఆనం దంగా ఉందని స్థానిక ఎమ్మెల్యే వై.వెం కట్రా మిరెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక ధర్మ వరం గేటు రోడ్లో భూమి పూజ కార్యక్రమం అట్ట హాసంగా జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మా ట్లాడుతూ గుంతకల్లు-బెంగుళూరు రైలు మార్గంలో కిలోమీటర్ నెంబర్ 278/5-6 వద్దగల రటాఫిక్ విభాగానికి చెందిన 157 ఇంటర్ లాక్డ్ మ్యాన్డ్ లెవెల్ క్రాసింగ్ గేట్ పట్టణ నడిబొడ్డున ఉండటం కారణ:గా రైళ్ల రాకపోకల సమయం లో గేట్ వేసిన సమయంలో పట్టణంలోని పడమటి ప్రాంతాలైన భాగ్యనగర్, ప్రశాంతినగర్, పి.అండ్ టి కాలనీ, ఆచారమ్మ కొట్టాలి, మస్తాన్, పేట, బెంచికొట్టాల, పోర్టర్స్ లైన్, హజరత్ గులాం షా ఖాద్రీ నగర్, ఆలూరు రోడ్ ప్రభాత్నగర్, శాంతినగర్, రైలు ఆసుపత్రి, డిజిల్ షెడ్లకు నిత్యం రాకపోకలు సాగించే ముప్పై ఐదు శాతం మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారన్నారు. దీంతో గత రెండేళ్లుగా ఈ గేట్ సమస్యను పరిష్కరించేందుకు సీరియస్గా తీసుకుని రైల్వే, మున్సిపల్ అధికార యంత్రాం గంతో నిత్యం సంప్రదింపులు జరపడం ద్వారా జటిలమైన ఈ సమస్యను యూ టర్న్ రూపంలో ప్లాన్ రూపొందించి గేటు నిర్మాణానికి రూ.10కోట్ల రూపాయలను మంజూరు చేయించడం జరిగిం దన్నారు. అలాగే రోటరీ స్కూల్ ప్రాంతంలో పాదచారుల వంతెనను, కసాపురం రోడ్ మరో రోడ్ అండర్ పాస్, వంతెనను మంజూరుచేయించడం జరిగిం దన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్పర్సన్ గంగాభవాని, రైల్వే ఉన్నతాధికారులు అక్కిరెడ్డి, కుందా ప్రదీప్ బాబురెడ్డి, నాయక్, టౌన్ ప్లానింగ్ అధికారి సత్తార్, పట్టణ కౌన్సిలర్లు చాంద్బాషా, మెహరు న్నిసా బేగం, లింగన్న, సుధాకర్, నూర్నిజామీ తదితరులు పాల్గొన్నారు.

# సమతావాది పొట్టిశ్రీరాములు: చంద్రబాబు


శనివారం పొట్టిశ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న చంద్రబాబు

**అమరావతి, మార్చి 16,ప్రభాతవార్త ప్రతినిధి:** నిస్వార్థ ఆశయాలు కలిగిన గాంధేయవాది, దేశభక్తులు పొట్టిశ్రీరాములు అని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు నివాళులర్పించారు. శనివారం పొట్టిశ్రీరాములు 124వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులుతెలిపారు. కులవివక్షణను రూపుమా పేందుకు కృషిచేసిన సమతావాది పొట్టిశ్రీరా ములు అని అన్నారు. తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కోసం ఆత్మత్యాగం చేసి 'అమర జీవి'గా చరిత్రలో నిలిచిపోయిన పొట్టిశ్రీరాములు జయం తి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి నివా ళులర్పిస్తున్నట్లు చంద్రబాబు పేర్కొన్నారు.

## 'అమరజీవి' ఆశయసాధనకు కృషిచేద్దాం:లోకేష్

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడు పొట్టిశ్రీరాములు అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నివా ళులర్పించారు పొట్టిశ్రీరాములు జయంతి సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంధ్రరాష్ట్ర సాధన కోసమే జన్మించిన మహామనిషి పొట్టిశ్రీరాములు అని, ఆయన ఆశయసాధనకు ఐకమత్యంగా కృషి చేద్దామని లోకేష్ పిలుపునిచ్చారు.

# తెలుగువారి హక్కులు కాపాడేందుకు అందరూ ఒకటి కావాలి

**ఎపిప్రజలకు ప్రశ్నించే గొంతు కావాలి**

**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి**

**మద్యనిషేధం చేస్తామని చెప్పి.. ప్రభుత్వమే మద్యం విక్రయిస్తోంది**

**స్టీల్ప్లాంట్ కోసం ప్రభుత్వం ఎందుకు ఉద్యమించలేదు**

**మరోసారి ప్రజలను మోసం చేసేందుకు జగన్ సిద్ధం:షర్మిల**



**విశాఖసిటీ, మార్చి 16 ప్రభాతవార్త:** ఢిల్లీ నుంచి సుల్తాన్లు వచ్చినా విశాఖ ఉక్కును ఒక ఇంచ్ కూడా కదిలించలేరని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అన్నారు. విశాఖలో కాంగ్రెస్ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు పేరుతో శనివారం సాయంత్రం స్టీల్ ప్లాంట్ క్వాటర్స్ అవరణలో ఏర్పాటు చేసిన న్యాయసాధన సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణ కోసం షర్మిల నడుంబిగించారని ఉక్కు సంక ల్పంతో సభ పెట్టారు. వైఎస్ఆర్ సంకల్పాన్ని నిలబెట్టే వారే ఆయన వారసులవుతారని చెప్పారు. ఏపీ ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో తాకట్టు పెట్టారని తమ స్వర్థం కోసం ఢిల్లీ పెద్దల వద్ద మోకరిల్లితే రాష్ట్రానికి నష్టం కలుగుతుందిగానీ రాష్ట్రా అభివృద్ధి జరగదని ఆయన తెలిపారు. ఆయనను ప్రశ్నించే నాయకులు లేకే ప్రధాని మోదీ ఏపీని పట్టించుకోవడం లేదని ఆరోపిం చారు. బీజేపీ అంటే బాబు,జగన్,పవన్ ఇదే మోడీ బలగం అని ఎవరు గెలిచినా ఆయనకు మద్దతిచ్చేవారే ఈ ప్రాంత సమస్యలపై నిటారుగా కొట్లాడే నాయకులు కావాలని ఏపీ ప్రజలకు కావా ల్సింది పాలకులు కాదని ప్రశ్నించే గొంతుకలు అని ఆయన తెలియజేశారు. తెలుగువారి హక్కులు కాపాడుకొనేందుకు అంతా ఏకమవుదాం అని ఏపీ ప్రజలు కష్టాల్లో ఉన్నారని షర్మిల ఇక్కడకు వచ్చారని అన్నారు. 25 మంది ఎమ్మెల్యేలు, 5 ఎంపీ స్థానాల్లో గెలిపించండని చట్ట సభల్లో మీకోసం పోరాటం చేస్తారని ఆయన ప్రజలకు తెలియజేశారు. వైజాగ్ స్టీల్ప్లాంట్ కోసం ముఖ్యమంత్రి ఎందుకు ఉద్యం చేయలేదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. తమ ప్రాణాలు అడ్డు వేసైనా సరే స్టీల్ ప్లాంట్ను కాపాడుకొంటామని ఆమే స్పష్టంచేశారు.

# బ్రాహ్మణుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

## బ్రాహ్మణ ఆడబిడ్డల పెళ్లికి ప్రభుత్వం నుంచి సాయం

## లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరిన బ్రాహ్మణ ప్రముఖులు



**అమరావతి, మార్చి 16, ప్రభాతవార్త ప్రతినిధి:** బ్రాహ్మణుల సంక్షేమానికి టిడిపి కట్టుబడి ఉందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ అన్నారు. శనివారం ఉండవల్లిలో నివాసంలో రాష్ట్ర బ్రాహ్మణ సాధికర కమిటీ అధ్యక్షుడు బుచ్చి రామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో 50 మంది బ్రాహ్మణ ప్రముఖులు లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరారు. వాందరికీ లోకేష్ పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం లోకేష్ మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా 2014లో అధికారంలోకి వచ్చిన వెంటనే బ్రాహ్మణ కార్పొరేషన్ను ఏర్పాటు చేసింది చంద్రబాబునాయుడే అన్నారు. గత టిడిపి ప్రభుత్వం కార్పొరేషనర్ ద్వారా 5ఏళ్లలో బ్రాహ్మణుల సంక్షేమానికి రూ.285 కోట్లు ఖర్చుపెట్టామని తెలిపారు. గతంలో స్వయం ఉపాధికి నాలుగు లక్షల ద్వారా 50శాతం సబ్సిడీతో రుణాలు ఇచ్చామన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆలయాల నిర్మాణానికి దేవాదాయశాఖతో సంబంధం లేకుండా స్టేట్ బడ్జెట్ నుంచి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తామని తెలిపారు. బ్రాహ్మణులను పేదరికం నుంచి బయటకు తీసుకురావటానికి కృషిచేస్తామని, వేదం అభ్యసించి ఉద్యోగాలు లేక ఖాళీగా ఉన్న వారికి నిరుద్యోగ భృతి అందిస్తామని తెలిపారు. బ్రాహ్మణ ఆడబిడ్డల పెళ్లికి ప్రభుత్వం నుంచి సహాయం అందిస్తామని చెప్పారు. అర్చకులకు గుర్తింపు కార్డులు, గౌరవ వేతనం, గౌరవం ఇస్తామన్నారు. పార్టీలో చేరిన ప్రముఖుల్లో సత్యవాడ దుర్గాప్రసాద్ (టక్ ప్రసాద్), (రాష్ట అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య, ఏలూరు), యామిజాల నరసింహమూర్తి(గౌరవాధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య, విశ్రాంత డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్, భీమవరం), శ్రీశ్రీ శర్మ (ఉపాధ్యక్షుడు ఆల్ ఇండియా బ్రాహ్మిన్ ఫెడరేషన్, ఏలూరు), కె.రామరాజు (రాష్ట్ర అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంఘం, కర్నూలు), ఎంబిఎస్ శర్మ (అఖిల్భారత బ్రాహ్మణ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు), వై.సాయి సురేష్ (బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్), ఇసుకపల్లి కామేశ్వరప్రసాద్ (బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య జనరల్ సెక్రటరీ), మరో 50 మంది బ్రాహ్మణులు, వివిధ సంఘాల్లో పనిచేసే ముఖ్యులు పార్టీలో చేరారు.. కార్యక్రమంలో టిడిజనార్ధన్, వేమూరి ఆనంద సూర్య, ఈమని సూర్యనారాయణ, గూడూరి శేఖర్, సంతోష్, రాకేష్ తదితరులున్నారు.

# అనంత నుంచి వివిధ ప్రాంతాలకు వందేభారత్ రైలు చార్జీలు

**గుంతకల్లు రైల్వే, మార్చి 16 ప్రభాతవార్త:** రైల్వే మంత్రిత్వశాఖ, రాయలసీమ జిల్లాల మీదుగా, కర్ణాటక లోని గుల్బర్గా-బెంగుళూరు-గుల్బర్గాల మధ్య తాజాగా ప్రవేశపెట్టిన వందేభారత్ ఎక్స్ప్రెస్ రైలు సర్వీసులకు అనంతపురం నుంచి వివిధ ప్రాంతాలకు నిర్ణయించిన చార్జీల వివరాలు ఇలా ఉన్నాయి. అనంతపురం నుంచి యలహంకకు చైర్ కార్ చార్జీధర రూ. 950లు కాగా, ఎగ్జిక్యూటివ్ క్లాస్చార్జీ ధర రూ.1,580, బెంగళూరుకు చైర్కార్ చార్జీ ధర రూ.970 లు కాగా, ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ ధర రూ.1630లు, గుల్బర్గాకు చైర్కార్ చార్జీ ధరరూ. 1,120లు కాగా ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ ధర రూ. 1985లుగా నిర్ణయించారు.

**శ్రీ కోదండరామస్వామి దేవాలయం**
వరదయ్యపల్లి (గ్రా॥), మైదుకూరు (మం), కడప జిల్లా.
e-Procurement Tender
NIT NO.P/COE/424/2024, Dt: 06.03.2024
దేవాలయ పున: నిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in వెబ్సైట్ను చూడగలరు.
ఇట్లు : ధర్మకర్త


**శ్రీ రెడ్డెమ్మ దేవతా దేవస్థానము**
చెర్లోపల్లి (గ్రా), గుర్రంకొండ (మం), అన్నమయ్య జిల్లా.
e-Procurement Tender
NIT NO. P/COE/48/2024, Dt: 31.01.2024
మండపం, ప్రహరీగోడ నిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in వెబ్సైట్ను చూడగలరు.
ఇట్లు : కార్యనిర్వహణాధికారి

# తెలుగు రాష్ట్రాల్లో కమ్ముకొస్తున్న కరవు

వర్షాభావ పరిస్థితుల ప్రభావం తెలుగురాష్ట్రాలపై తీవ్రంగా చూపుతోంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కరవు మేఘాలు కమ్ముకొస్తున్నాయి. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఇప్పటికే రిజర్వాయర్లలో నీటిమట్టాలు ఆందోళన స్థితికి చేరుకోగా, భూగర్భజలాలు సైతం ప్రమాదకరకర స్థాయికిపడిపోతున్నాయి. పంటలకు సాగునీటి సమస్య తీవ్రతరం అవుతుండగా, తాగునీటికి సైతం ఇబ్బందులు పడాల్సి వస్తోంది. చుక్క నీరు లేక నేలనెర్రెల ఇచ్చి పంటలు ఎండిపోతున్నాయి. పొలాలు బీటలు వారి, మొక్కలు జీవంకోల్పోయి ఎండిపోయాయి. మూగజీవాలు సైతం నీరులేక అల్లాడుతున్నాయి. మిరప, వేరుశనగ, వరి, మొక్కజొన్నతోపాటు, అనేకపంటలు వేసిన రైతులు విత్తునాటింది మొదలు రైతులకుచుక్కలు కనిపిస్తున్నాయి. ట్యాంకర్ల ద్వారానీటిని, దూరప్రాంతాలనుండి ప్రత్యేకంగా పైపులను, ఇంజన్లను ఏర్పాటు చేసుకునేందుకు ఖర్చు తడిసి మోపెడై ఆర్థిక భారం పెరిగినా పంటలకు తడులు అందలేదు. ఆంధ్రప్రదేశ్‌లో అయితే వర్షా కాలంలోనే వివిధ ప్రాంతాల్లో కరవు పరిస్థితులు ఏర్పడిఉపాధిలేక పలువురుపనుల కోసం వలసలువెళ్లిన పరిస్థితి కూడా ఉంది. రాష్ట్రంలో కరవుమండలాలపై ప్రభుత్వం ఒక ప్రకటనకూడా చేసింది. ఉపాధి దొరక్క పోవడంతో వర్షాభావ మండలాలనుండి పలువురు దూరప్రాంతాలకు వలసవెళ్లిన సంఘట నలు అనేకంఉన్నాయి. తగినన్ని వానలులేక రాష్ట్రంలోని వివిధప్రాంతాల్లో వ్యవసాయ కార్యకలాపాలు నిలిచిపోయాయి. ఇక తెలంగాణ విషయానికివస్తే వార్షాభావ పరిస్థితులనేపథ్యంలో నీటిమట్టాలు లేక, భూగర్భజలాలు మరింత అడుగంటి దానిప్రభావం సాగుపై తీవ్రంగా చూపుతోంది. కొన్నిచోట్ల తాగునీటి సమస్యలూ తలెత్తుతున్నాయి. రిజర్వాయర్లలో నీటిమట్టాలు డెడ్ స్టోరేజీకి చేరుకునినాగార్జునసాగర్, మేడిగడ్డ తదితర ప్రాజెక్టులకింద పంట భూములు పడావులుగా మిగిలిపోతున్నాయి.

**సిహెచ్ వి వి రఘుబాబు**

తెలంగాణ రాష్ట్రం కరువు కోరల్లో చిక్కుకోబోతుందా? తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో నీటి సమస్య ఉందని, కరవు పరిస్థితులను రైతులంతా కలిసి సమిష్టిగా ఎదుర్కొందామని చేసిన వ్యాఖ్యల వెనుక ఆంతర్యం అదేనా? అంటే అవునన్న సమాధానమే వినిపిస్తుంది. గత కొన్ని నెలలుగా తెలంగాణలో తాజా పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో కరువు పరిస్థితులు వెంటాడుతున్నాయి. వర్షాభావ పరిస్థితుల కారణంగా భూగర్భజలాలు అడుగంటుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జలాశయాల్లో రోజురోజుకూ నీటినిల్వలు తగ్గిపోతున్నాయి. ప్రధానంగా దక్షిణ తెలంగాణ జిల్లాల్లో ఈ పరిస్థితి ఎక్కువగా కనిపిస్తోంది. 2023 ఫిబ్రవరిలో రాష్ట్ర సగటు నీటి మట్టం 7.34 మీటర్లు ఉండగా, ఈఏడాది అదే సమయానికి 8.70మీటర్లకు తగ్గిపోయింది. అంటే సగటు మట్టం 1.36మీటర్లలోతుకు పడిపోయింది. 30 జిల్లాల్లో నీటి మట్టం పడిపోయింది. అత్యధికంగా నల్లగొండ జిల్లాలో 3.91 మీటర్ల లోతుకు మట్టం చేరుకుంది. నల్లగొండ, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, సూర్యాపేట్, నాగర్‌కర్నూలు, గద్వాల్, నారాయణపేట్, భువనగిరి జిల్లాల్లో 2.53మీటర్ల నుండి 3.91మీటర్లలోతులో నీటి మట్టం నమోదైంది. రాష్ట్రంలో ఇప్పటికే చాలా ప్రధాన నగరాల్లో తాగు నీటికష్టాలు మొదలయ్యాయి. మరోపక్క సాగు నీరు లేక పంట పొలాలు బీటలు వారుతున్నాయి. పచ్చగా అలరారే పంటలు ఎండిపోతున్నాయి. దిక్కుతోచని స్థితిలో అన్నదాతలు తమ పంటలను కాపాడుకునేందుకు నానా అగచాట్లు పడుతున్నారు. గత్యంతరం లేక సాగునీటి కోసం రైతులు రోడ్డెక్కుతున్నారు. వివిధ ప్రాజెక్టుల కింద సాగునీరు అందకపోవడంతో పాటు, మండుతున్న ఎండలు, అడుగంటిన భూగర్భ జలాలకుతోడు, అక్కడక్కడా అడపాదడపా కరెంటు కోతలతో చేలుబీటలు వారుతున్నాయి. పంటలను రక్షించుకునేందుకు భగీరథ ప్రయత్నాలుచేస్తూ అష్టకష్టాలు పడుతున్నారు. కొన్ని చోట్లట్యాంకర్ల ద్వారా పొలాలను తడుపుకొంటున్నారు. రోజుకు 2 వేల రూపాయల చొప్పున ట్యాంక్ మాట్లాడుకుని పంటలకు నీటిని అందిస్తున్నారు. రాష్ట్రంలోని ఎస్సారెస్పీ కాలవ కిందశివారు ఆయకట్టు భూములకు నీరు చేరకపోవడంతో పొలాలు బీటలు వారుతున్నాయి. ప్రస్తుతం వరి చేలు చివరి దశలో ఉన్నాయి. కంకులు, గింజ పోసుకునే సమయంలో ఇప్పుడు సాగు నీరు అత్యవసరం కానుంది. హన్మకొండ జిల్లా పరకాల రెవెన్యూ డివిజన్ వ్యాప్తంగా వరి, మొక్కజొన్న తదితర పంటలు నీరులేక ఎండిపోతున్నాయని రైతాంగం ఆందోళన చెందుతోంది. అలాగే వరంగల్ జిల్లాలోని రాయపర్తి తదితర మండలాల్లో సాగు నీరు లేక పంటలు ఎండిపోవడానికి రైతులు జీర్ణించుకోలేకపోతున్నారు. తిర్మలాయపల్లి శివారులో సాగునీరు లేక వరిపంటలు ఎండిపోతుం



డటంతో ట్యాకర్ల ద్వారా చేలను తడుపుకొంటున్నారు. మెదక్ జిల్లాలోని నారాయణరావుపేట్ తదితర మండలాల్లో వరి పంటకు సాగునీరు అందక పొలాలు నెర్రలు వారుతున్నాయి. వరి పంటలకు సరిపడా నీరుఅందకపోవడంతో ఆయా ప్రాంతాల్లో పంట ఎండుముఖం పడుతోంది. మల్లన్నసాగర్‌ప్రాజెక్టు ప్యాకేజీ 12 నుండి దుబ్బాక, సిద్ధిపేట్ రూరల్, నాయారణరావుపేట్ మండలాల్లోని పలు గ్రామాల చెరువులు, కుంటలు నింపాల్సి ఉంది. అయితే ఈ యాసంగిలో నీటి విడుదలలో అధికారుల జాప్యం కారణంగా రైతులకు సాగునీరు కోసం తిప్పలు తప్పడం లేదు. ఎల్లమ్మ, పెద్ద, ముత్యంపేట్, చిప్పల తదితర చెరువులతో పాటు, అన్నికుంటల్లో నీరు అడుగంటిపోయింది. బోర్ల, బావుల్లోనూ నీరు వట్టిపోయింది. దీంతో పంట చేతికి వచ్చే సమయానికి నీళ్ల లేకపోవడంతో బీటలు వారుతున్న చేలను చూసి రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. సూర్యాపేట్ జిల్లా మునగాల మండలంలోని కొందరు రైతులు వరిచేనుకు ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తున్నారు. ఇప్పటికే వరిపంటకు ఎకరానికి 32వేల రూపాయలు పెట్టుబడి పెట్టిన రైతులు ఇప్పుడు నీటికోసం మరో 20 వేల రూపాయలను అదనంగా ఖర్చుచేయాల్సివస్తోంది. ఇక సాగర్ ఆయకట్టు పరిధిలోని నల్లగొండ జిల్లాలో ఆగిఆగి పోస్తున్న మూడు బోర్లతో 3ఎకరాల్లో వరిని కాపాడుకోలేక తుంగపాడు వాగు నుండి 3 కిలోమీటర్ల పొడవునా పైపులను ఏర్పాటు చేసుకుని కొందరు రైతులు పొలాలకు నీటిని సరఫరా చేసుకుంటున్నారు. పట్టా పైపు కొనడానికిప 30 వేల రూపాయల చొప్పున ఒక్కో రైతు ఖర్చు చేస్తున్నారు. కాగా ఎస్సారెస్పీ 16 డీపీఎం కాల్వ ద్వారా చివరి పంట పొలాలకు నీరు సరఫరా చేయాలని కరీంనగర్ జిల్లాలోని పలువురు రైతులు రాజీవ్ రహదారిపై ధర్నా నిర్వహించారు. అలాగే హన్మకొండ జిల్లాలో రైతులు ఎస్సారెస్పీ 16 డీబీఎం 31వద్ద ఆందోళనకు దిగారు. మెదక్ జిల్లాలో రంగనాయకసాగర్ నుండి సాగు నీరు సకాలంలో వదలకపోవడంతో తమ పంట పొలాలు ఎండిపోతున్నాయని ఆగ్రహించిన రైతులు రాస్తారోకో చేసి నిరసన వ్యక్తం చేశారు. ఇక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో 103 మండలాల్లో కరవు సమస్య ఉన్నట్లు గతంలోనే ప్రకటించింది. 80మండలాల్లో తీవ్రమైన, మరో 23 మండలాల్లో ఓమోస్తరు కరవు ఉందంటూ గెజిట్ నోటిఫికేన్‌లో పేర్కొంది. కర్నూలు జిల్లాలో 22, నంద్యాలలో 5, అనంతపురంలో28, సత్యసాయిలో 7, అన్నమయ్యలో 2, చిత్తూరు జిల్లాలో 2 మండలాలను తీవ్ర కరవు మండలాలుగా గుర్తించింది. వాటితో పాటు, ఎన్టీఆర్ జిల్లాలో 2, కర్నూలులో 2, నంద్యాలలో 1, అన్నమయ్యలో 2, చిత్తూరులో 2, సత్యసాయి జిల్లాలో 14 మండలాలను ఒక మోస్తరు కరవు మండలాలున్నాయి. దీంతో రాష్ట్రంలో ఖరీఫ్‌లో 72 లక్షలకు పైగా ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేయాల్సి ఉండగా, సుమారు 25లక్షల ఎకరాల్లో సాగు ముందుకు సాగలేదు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి కొరత, కొన్ని ప్రాంతాల్లో సాగు నీటిసరఫరా సమస్య ఏర్పడుతోంది. పత్తి, పొగాకు, మిరప వంటి పంటలు ఎండిపోయాయి. కృష్ణా డెల్టాలో వరి సాగుదారులకు నీటి కష్టాలు తప్పలేదు. ముఖ్యంగా కృష్ణా, బాపట్ల జిల్లాల్లో ఈ సమస్య ఎక్కువగా ఉంది. వరి పొలాలు బీటలు వారడంతో ఏలూరు, పల్నాడు జిల్లాల్లో కూడా రైతుల్లో ఆందోళన నెలకొంది. కరవు కారణంగా సాగు లేక, ఉపాధి లభించక కూలీలు వలసవెళ్లాల్సి వస్తోంది. రాయలసీమలో ప్రధాన పంట వేరుశెనగ వర్షాభావంతో లక్షలాది ఎకరాల్లో సాగుతగ్గింది. కాగా ఐటీ హబ్ బెంగుళూరు సిటీలో తాగు నీటి సమస్య రోజురోజుకూ దారుణంగా మారుతోంది. భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటి పోవడంతో బెంగుళూరు ప్రజలు ప్రతీఒక్కనీటి బొట్టును జాగ్రత్తగా వాడుకుంటున్నారు. ట్యాంకర్ల ద్వారాసరఫరా అయ్యేనీరు ఎటూ సరిపోవడంలేదు. నెలకు ఐదుసార్లు మాత్రమే అక్కడ స్నానంచేయాల్సినదుర్భర పరిస్థితి ఏర్పడింది. ఎక్కువ మంది ఇంట్లో వంటచేయకుండా బయటి నుండి ఆర్డర్లుపెట్టుకుని తెప్పించుకుంటున్నాయి. ఉన్న కొద్ది నీరువృధా కాకుండా, వాడిన నీటినే మళ్లీ రీ సైక్లింగ్ చేసుకుని వాడుకుంటూ దయనీయ పరిస్థితులను ఎదుర్కొంటున్నా రు. దాదాపు మూడునెలల నుండి బెంగ ళూరులో ఇదే పరిస్థితి. రోజూ 2,600 నుండి 2,800 మిలియన్ లీటర్ల నీరు అవసరం కాగా, ప్రస్తుతం 1,200 మిలియన్ లీటర్లు కూడా సరఫరాచేయలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో ఐటీకంపెనీలు కొత్తఆఫర్లు ప్రకటిస్తున్నాయి. సిటీలో జనాభా ఖాళీ అయితేనే కాని నీటిసమస్య తీరేట్టులేదని గుర్తించినకంపెనీలు వర్క్ ఫ్రంహోంకాదు, ఎవరి ఊళ్లకువారువెళ్లిపోండని అక్కడనుండే విధులు నిర్వహించండని కండిషన్లు పెడుతున్నాయి. గత 15ఏళ్లుగా భవన నిర్మాణాలపై పెట్టిన శ్రద్ధభూగర్భజలాలపై పెట్టిఉంటే నేడుఈపరిస్థితి దాపు రించిఉండేది కాదు. ఈ నేపథ్యంలోనే బెంగుళూరులో వచ్చిన ఈపరిస్థితులు ఇక్కడకూడా రాకుండాఉండేలా చర్యలు తీసుకోవాలని ఇటీవలే తెలంగాణ హైకోర్టు రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్‌ను హెచ్చరించింది. ఇంకుడు గుంతలు, ఆర్‌డబ్ల్యూ ఎస్ హెచ్‌పై తగిన చర్యలు తీసుకోకపోతే బెంగుళూరు మాదిరిఇక్కడ కూడా తాగు నీటికి సైతం ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన దుస్థితివస్తుందని హెచ్చరించింది. రాష్ట్రంలో ఎక్కడెక్కడ ఇంకుడు గుంతలు లేవో గుర్తించి, వాటిని ఏర్పాటుచేయాలని, విద్యార్థులకు నీటి వినియోగంపై అవగాహన కల్పించి, నీటి అవసరాన్ని పాఠ్యాంశాల్లో చేర్చాలని తెలంగాణప్రభుత్వానికి ధర్మాసనం సూచించింది. ●

---

హర్యానా

# మారిన వ్యూహం..

**ఎ.వి.వి ప్రసాద్**

అనూహ్యంగా జరిగిన నాయకత్వ మార్పు హర్యానాలో పెను సంచలనమే కలిగించింది. ఒక వంక లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తుండగా జరిగిన ఈ మార్పు ఎటు దారి తీస్తుందోనన సందేహం అందరిలో కలిగింది. అయితే ఆ హఠాత్పరిణామానికి సమాధానం కొన్ని గంటలలోనే దొరికినా, బిజెపి అధిష్ఠానం సరైన నిర్ణయమే తీసుకొన్నదా? అనే సందేహం కూడా అందరిలో మెదులుతోంది. గత మంగళవారం (12, మార్చి) మనోహర్ లాల్‌ఖట్టర్ ముఖ్యమంత్రి పదవికి హఠాత్తుగా రాజీనామా చేశారు. ఆయనతోపాటు 13 మంది మంత్రులు కూడా రాజీనామాలు సమర్పించారు. ఎంత హఠాత్తుగా జరిగినా, పార్టీ అధిష్ఠానం నిర్ణయంగనుక అందులో ఆశ్చర్యం కలిగించేదేమీ ఉండదు. కానీ అదే రోజు మధ్యాహ్నం కొత్త ముఖ్యమంత్రిగా నాయబ్‌సింగ్ సైనీ అనే మరో నాయకుడు ప్రమాణం చేసేశారు. ఇంతకాలం జన్ నాయక్ జనతాపార్టీ (జెజెపి)తో కలిసి అధికారంలో ఉన్న బిజెపి ఇప్పుడు స్వతంత్రుల మద్దతుతో సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. హఠాత్తుగా జరిగిన మార్పుల ఫలితంగా కొత్త ముఖ్యమంత్రి సైనీతో గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రమాణం చేయించారు. స్వతంత్ర ఎమ్మెల్యేలలో రంజిత్ సింగ్ చౌతాలా మంత్రి పదవి స్వీకరించారు. కొత్త ప్రభుత్వానికి ఇక ఏడునెలల పదవీ కాలమేమిగిలి ఉంది. ఇంత తక్కువ వ్యవధి ఉన్నా, నాయకత్వాన్ని ఎందుకు మార్చారనే దానిపై రకరకాల అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నాలుగు సంవత్సరాల క్రితం 2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి 41సీట్లతో ఆధిక్యాన్ని ప్రదర్శించింది కానీ అధికారానికి అవసరమైన సీట్లు సాధించలేకపోయింది. 90మంది సభ్యులున్న అసెంబ్లీలో బిజెపికి 41, కాంగ్రెస్30, జెజెపి 10సీట్లు దక్కించుకున్నాయి. ఏడుగురు స్వతంత్రులు ఎన్నికయ్యారు. ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ (ఐఎన్‌ఎల్‌డి) నుంచి ఒకరు, హర్యానా లోఖిత్ పార్టీ నుంచి ఒకరు గెలుపొందారు. ఒంటరిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన మేజిక్ ఫిగర్ బిజెపికి రాకపోవడంతో జెజెపితో చేతులు కలిపింది. బిజెపినుంచి ఖట్టర్ సిఎంకాగా, జెజెపి అధ్యక్షుడు దుష్యంత్ చౌతాలా ఉపముఖ్యమంత్రి అయ్యారు. ఈ రెండు పార్టీల ప్రయాణం ఇంత కాలం సజావుగానేసాగినా, పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్నవేళ విభేదాలు తలెత్తాయి. ఈఎన్నికల్లో రెండు లోక్‌సభ సీట్లలో పోటీ చేయాలని జెజెపి భావించింది. అయితే మొత్తం10 స్థానాలలోను తమ అభ్యర్థులనే నిలపాలని బిజెపి నిర్ణయించింది. దీనితో రెండు పార్టీల మధ్య దూరం పెరిగి విడాకుల దాకా వెళ్లింది. తమపార్టీ కూడా మొత్తం పదిస్థానాలలో పోటీ చేస్తుందని, తాము కూడా తగ్గేదేలేదని చౌతాలా ప్రకటించడంతో ఇక విధిలేని పరిస్థితిలో జెజెపి చేతిని బిజెపి వదిలేసింది. ఆ దశలో జెజెపిలో చీలిక రాబోతున్నదనే వదంతులు కూడావ్యాపించాయి. చౌతాలా ఏర్పాటు చేసిన కీలక సమావేశానికి ఐదుగురు ఎమ్మెల్యేలు దుమ్మా కొట్టడంతో జెజెపిలో చీలిక వస్తుందనీ, చీలిక వర్గం మద్దతుతో బిజెపి ప్రభుత్వం కొనసాగుతుందనీ భావించారు. కానీ జెజెపికి పూర్తిగా కటీఫ్‌చెప్పి, స్వతంత్రుల మద్దతుతో బిజెపి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఈ మొత్తం ఉదంతంలో ఖట్టర్ ఎందుకు రాజీనామా చేశారన్నదే పెద్ద సందేహం. ఆయన సమర్థుడైన సీనియర్ నేతగా పేరు తెచ్చుకున్నారు గనుక ఆయనతోనే కొత్త ప్రభుత్వాన్ని కూడా ఏర్పాటు చేయవచ్చు. మద్దతు మారింది కాని అదే పార్టీ అధికారంలో కొనసాగుతున్నదిగనుక అదే ముఖ్యమంత్రిని కూడా కొనసాగించవచ్చు. కానీ బిజెపి తమ సిఎంను కూడా మార్చేసింది. అందుకే అదే ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది. హర్యానాలో సైనీల జనాభా 8శాతందాకా ఉంది. ఎన్నికలలో ఎవరు గెలవాలన్నా సైనీల మద్దతు చాలా అవసరం. చాలాకాలం నుంచే సైనీలు అధికారం ఆశిస్తున్నారు. వారిమద్దతులో తేడావస్తే ఫలితాలు మారిపోవచ్చు. నాయబ్‌సింగ్ సైనీ ఖట్టర్‌ను సన్నిహితుడే అయినా, ఎప్పటినుంచో కనీసం డిప్యూటీ సిఎం అయినా కావాలని ఆశిస్తున్నారు. బిజెపికి పూర్తి మెజారిటీ రాకపోవడం, జెజెపితో పొత్తు కలపడంతో డిప్యూటీ సిఎం పదవి చౌతాలాకు వెళ్లడం సైనీని కొంతమనస్తాపానికి గురిచేసిందనీ, ఆయన తనవర్గంతో బయటకువెళితే బిజెపికి చాలానష్టం వస్తుంది గనుక జెజెపితో తెగతెంపులు చేసుకొని ఖట్టర్‌ను కూడా మార్చివేసిందనీ, ఈ మార్పులలో భాగంగా సైనీకి అధికారం అప్పగించిందనీ తెలుస్తోంది. దేవీలాల్ మునిమనవడైన దుష్యంత్ చౌతాలాకు కూడా రాష్ట్రంలో గణనీయమైన పట్టుఉంది. సైనీవెళ్లి అతడితో చేరితేమొత్తం సమీకరణాలు మారిపోతాయి. చౌతాలా, సైనీలు కలిస్తే లోక్‌సభ, తర్వాత ఐదారు నెలల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి ఆశించిన ఫలితాలు రాకపోవచ్చు. ఆ కారణంగానే, జెజెపిని బయటకు పంపి, సైనీకిపగ్గాలు అప్పగించినట్లు భావిస్తున్నారు. కొందరు పాత మంత్రులు తిరిగి పదవులు చేపట్టినా, సైనీ తన 'గ్రూపు'నకు భారీగానే పదవులు కట్టబెట్టారు. జాట్లప్రాబల్యం ఉన్నప్రాంతాల్లో చౌతాలాకు కొంత పట్టు ఉన్నా, బిజెపికి సైనీల మద్దతేఎక్కువ అవసరంగా కనిపించింది. జనాభాలో 27శాతం దాకా ఉన్న జాట్లలో అధికశాతం బిజెపికే మద్దతుఇస్తున్నారు. అయితే రైతు ఉద్యమం హర్యానాలో అధికంగా ఉండడం, వారిలో జాట్ల శాతం ఎక్కువగా ఉండడంతో వారు ఖట్టర్‌పై కోపంతో ఉన్నారు గనుక ఆ కారణంగాకూడా ఆయనను సిఎం సీటునుంచి తొలగించారనీ, సైనీ పట్ల జాట్లు కూడా అనుకూలం కావడంతో ఆయనను పార్టీఅధిష్ఠానం ఎంపిక చేసిందనీ చెబుతున్నారు. ఏదిఏమైనా ఎన్నికల ముందు బిజెపి పటిష్టమైన వ్యూహాన్నే రూపొందించినట్లు కనిపిస్తోంది. రాజీనామా చేసిన కొన్నిగంటలలోనే ఖట్టర్‌కు బిజెపి అధిష్ఠానం లోక్‌సభ టిక్కెట్టు ఇచ్చింది. ఆయన వర్గం నుంచి అసమ్మతి లేకుండా పార్టీ అధిష్ఠానం అలా జాగ్రత్త పడింది. అయితేమారిన బిజెపి వ్యూహం ఎన్నికలలో ఎన్ని అనుకూల ఫలితాలిస్తుందో చూడాలి. సైనీల 8శాతం ఓట్లు కాంగ్రెస్ వైపు మొగ్గకుండా బిజెపి ఇలా జాగ్రత్త పడిందని కూడా భావించవచ్చు. ●



నాయబ్‌సింగ్ సైనీ


---

రష్యా

# పుతిన్ ప్రతిష్టకు కొత్తసవాల్!

**గన్ని మోహన్**

ప్రపంచదేశాల్లో తరచూ వినిపించే పేరు వ్లాదిమిర్‌పుతిన్. ఇప్పుడు ఆయన మరోసారి అధ్యక్ష ఎన్నికల్లో తన అదృష్టం పరీక్షించుకుంటున్నారు. అలాచెప్పడం కంటే ఐదోసారి అధ్యక్ష పీఠం ఎక్కేందుకు నామమాత్రపు ఎన్నికల ప్రక్రియను కొనసాగిస్తున్నారనే చెప్పాలి. 11.42కోట్లమంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకుంటున్న రష్యా అధ్యక్ష ఎన్నికలకు పోలింగ్ షురూ అయింది. మూడురోజులపాటు జరిగే ఈ పోలింగ్ తర్వాత విజేతల వివరాలను ఈనెల 29వ తేదీ కాని ప్రకటించారు. ఉక్రెయిన్‌పై కొనసాగిస్తున్న దండయాత్ర కారణంగాపుతిన్ ప్రతిష్ట మసకబారిందా? ఈసారి జరిగే ఎన్నికల్లో ఆయన విజయం ఖాయం అవుతుందా? అన్నవి ఇప్పుడు అంతర్జాతీయంగా నలుగుతున్నప్రశ్నలు. గత ఎన్నికల్లో 68శాతం పోలైన ఓట్లు ఈసారి తగ్గవచ్చన్న అభిప్రాయం వ్యక్తంఅవుతోంది. ఇప్పుడు అసలు విషయానికి వస్తే రష్యాప్రజలు పుతిన్‌పట్ల ఆదరణతో ఉన్నారా? లేక భయానికో మరిదేనికైనా జడిసి గత్యంతరం లేక పుతిన్‌కు ఓటువేయాల్సి వస్తుందని భావిస్తున్నారా అన్నదే ఇప్పుడు నలుగుతున్న చర్చఅని చెప్పాలి. ఈసారి ఎన్నికల సంస్కరణలు కూడా సరళంచేసారు. విదేశాల్లో ఉన్నా కూడా ఓటు వేయొచ్చు. ఆన్‌లైన్ ఓటింగ్ వ్యవస్థను అమలుచేస్తున్నారు. తొలి రోజునే పుతిన్ ఈ వ్యవస్థద్వారానే తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈసారి ఎన్నికల్లో గెలిచి 2030లోకూడా గెలిస్తేపుతిన్2036 వరకూఅధ్యక్షుడుగా కొనసాగే ఛాన్స్ ఉంది. అందుకు అనుగుణంగానే రాజ్యాంగ సవరణలు చేసి చట్టాన్ని కూడా తెచ్చుకున్న పుతిన్‌కు ఇప్పుడు విపక్షం అనేదే కనిపించడంలేదు. ఉన్ననేతలు కూడా జంకుతూనే పోటీలో ఉన్నారంటే పుతిన్ పాలనాశైలిని అర్థంచేసుకోవచ్చు. పుతిన్‌తోపాటు పోటీలో ఎల్డీపిఆర్‌నేత లియోనిడ్‌స్లట్‌స్కీ, న్యూ పీపుల్‌పార్టీనేత వ్లాదిస్లేవ్‌దవాన్‌కోవ్, కమ్యూనిస్టు పార్టీనేత నికోలే ఖరిటోనోవ్‌లుబరిలోకి వచ్చారు. వీరంతా పుతిన్‌ను విమర్శించేవారే అయినా ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని వీరువ్యతిరేకించలేదు. వ్యతిరేకించిన ఏకైక విపక్షనేత నదేహ్‌దిన్‌ను పోటీచేయకుండా ఈసీ అడ్డుకుంది. ఆయన పోటీచేసేందుకు అవసరమైన సంతకాలను సేకరించలేకపోయారని నామినేషన్ తిరస్కరించింది. అలాగే మరోఅభ్యర్థి యెకటేరియా డుంట్‌సోవాను కూడా అదేతరహాలో పక్కనపెట్టింది. విమర్శలతో జనాన్ని చైతన్యపరిచే అలెక్సీనవాల్నీ ఇప్పుడులేరు. ఇక రష్యాలో పుతిన్ పాపులారిటీ 80శాతానికిపైగా ఉందని ప్రభుత్వేతర సంస్థ ది లెవడా సెంటర్‌ప్రకటించింది. కానీ గత ఏడాది చివరినుంచి దేశంలోపెరిగిన ద్రవ్యోల్బణం, నిత్యావసరాల ధరవరలు ఎగిసిన నేపథ్యంలో పుతిన్‌పాలనపై ప్రజల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయని విశ్లేషణలు కూడా వచ్చాయి. అయితే తనను వ్యతిరేకించేవారిని పుతిన్ అసలుసహించడన్నది అక్కడి ప్రజలకుతెలిసిందే. 2000వ సంవత్సరంనుంచి నేటివరకూ అధ్యక్షుడిగా ఉన్న వ్లాదిమిర్ పుతిన్ 2008లో ప్రధానిగా కూడా పనిచేసారు. ప్రతిపక్షనేత నవాల్ని మరణంతో ఈసారి పుతిన్‌పై వ్యతిరేక ఓటు ప్రభావం పెరుగుతుందని అంచనాలు లేకపోలేదు. ఓపక్క నవాల్నిమరణం, మరోపక్క ఉక్రెయిన్‌పై రెండేళ్లుగా కొనసాగుతున్న దండయాత్ర వంటివి ప్రజల్లో పుతిన్‌ప్రతిష్టను మసకబార్చాయనే చెప్పాలి. అంతేకాకుండా అంతర్జాతీయంగా ఎదురవుతున్న ఆంక్షలు ప్రత్యేకించి అగ్రరాజ్యాలతోదౌత్యయుద్ధం కూడా పుతిన్‌కు ప్రతికూలం కావచ్చన్నది అంచనా. ఉక్రెయిన్‌పై యుద్ధం, దేశీయంగా ఎదురవుతున్న అసమ్మతి, వాణిజ్యరంగంలో సవాళ్లు, రష్యా కరెన్సీ రూబుల్ పతనం వంటివి అక్కడి ప్రజల్లో పుతిన్‌పట్ల వ్యతిరేకతను పెంచాయా అన్నది ఈ ఎన్నికల్లో తేటతెల్లం అవుతుంది. పదవీకాంక్షతో రగిలే నాయకులకు రాజ్యాంగసవరణలు ఒక లెక్కేమీకాదు అన్నట్లు పుతిన్ తన పదవికి ఎలాంటి అడ్డంకులు రాకుండా ముందే రాజ్యాంగ సవరణ చేసుకుని చట్టరూపంలో అమలుకు తెచ్చుకున్నారు. విపక్షమే లేకుండాపోయిన రష్యాలో ఇప్పుడు పుతిన్‌మరోసారి నెగ్గితే ఇక 2036వరకూ ఆయన అధ్యక్షపదవికి ఢోకా లేదు. అందుకు తగినట్లుగానే విదేశాల్లోకూడా రష్యారాయబార కార్యాలయాలు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేసి ఆదేశాల్లో స్థిరపడిన రష్యన్లకు ఓటు హక్కును కల్పించారు. భారత్‌లో కేరళలో ప్రస్తుతం ఇదేవిధంగా జరుగుతున్నది. కేరళలో స్థిరపడిన రష్యన్లకోసం ప్రత్యేక పోలింగ్‌కేంద్రాలు కూడా కొనసాగాయి. నయాన్నో భయాన్నో ఓటింగ్‌ను పూర్తిచేసి మరోసారి తానే అధ్యక్షుడిగా నిరూపించుకోవాలన్నది పుతిన్ అభిమతంగా ఉందని ప్రస్తుత పరిస్థితులు తేటతెల్లంచేస్తున్నాయి. అందువల్లనే నిరసనలు తారస్థాయిలో ఉన్నా, వ్యతిరేక పవనాలు బలంగా వీస్తున్నా పుతిన్ మాత్రం తాను మరోసారి గెలిచి తీరుతానని, మరో12 ఏళ్లకూడా తానే అధ్యక్షుడుగా కొనసాగుతానన్న ధీమాతోఉన్నారు. చెరగని చిరునవ్వుతోనే తన ప్రశ్నలకు సమాధానం ఇస్తున్నా విపక్షవాణిని అణిచివేయడంలో పుతిన్ అందెవేసిన చేయి అన్నపరిశీలకుల అంచనాల్లో ఎంతమాత్రం తప్పులేదు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలకు స్వేచ్ఛగా ప్రజాస్వామ్యబద్ధంగానే జరుగుతున్నాయా అంటే కాలమేఅందుకు సమాధానం చెప్పాలి. రష్యా స్వాధీనం చేసుకున్న ఉక్రెయిన్ ప్రాంతాల్లో కూడా అధ్యక్ష ఎన్నికలు పోలింగ్ జరుగుతోంది. దీన్నిబట్టి చూస్తే పట్టినపట్టు వీడని నేతగా రష్యా నేతకున్న పేరు సార్థకం అయిందనే చెప్పవచ్చు. ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరుగుతున్నాయా అంటే అధ్యక్షుడుగా పుతిన్ ఎన్నికైతే ప్రజాస్వామ్యబద్ధమే అన్నట్లుగా ఉంది ఇప్పుడు రష్యా పరిస్థితి. మరోసారి పుతిన్ ఎన్నికయితే మాత్రం తన ఉక్కుపాదాన్ని మరింత బలంగా విపక్షంపై వేస్తారన్నది నిర్వివాదాంశం. అందుకు విపక్ష నేతలు కూడా సిద్ధపడి ఉండాల్సిందే. మొత్తంగా చూస్తే పుతిన్ తనకు అనువుగా మలుచుకున్న రాజ్యాంగ సవరణలతో మరో రెండుపర్యాయాలు అధ్యక్షరేసులో కొనసాగుతారన్నది మాత్రం నిర్వివాదాంశం. ●



పుతిన్

---

# నాణ్యత లేని విద్య ప్రపంచ ప్రగతికి ఆటంకం

**సుంకవల్లి సత్తిరాజు**

చదువులు భావి ప్రగతికి వెలుగులు. అక్షరాలు అజ్ఞానానికి విరుగుడు. అక్షరాలు దిద్దవలసిన ప్రాయాన్ని హరించి, విద్యాలయాలకు దూరం చేసి దేశ భవిష్యత్తును అంధకార బంధురం చేసే అమాయకుల, అజ్ఞానుల మానసిక ధోరణిలో మార్పురావాలి. చదువు బతుకు బాటకు తోడు. చదువుకోలేని జీవితాలు చీకటిని స్వాగతించే అజ్ఞానపు అగాధాలు. ఈ ప్రపంచాన్ని శాసించగలిగే సామర్థ్యం కేవలం చదువుతో మాత్రమే సాధ్యం. అలాంటి చదువులను అందరికీ ప్రసాదించాలి. నిరక్షరాస్యత లేని సమాజాన్ని సృష్టించాలి. విద్యారంగం అన్ని రంగాలకు తలమానికం. విద్యారంగం సక్రమంగా ఉంటేనే మిగిలిన రంగాలు బాగుంటాయి. దేశ ప్రగతి సాధ్యపడుతుంది. విద్య వ్యాపారంగా మారిన నేపథ్యంలో విద్యారంగాన్ని సమూల ప్రక్షాళన చేయాలి. విజ్ఞానంతోపాటు వివేకాన్ని రంగరించి చదువులు నేర్పాలి. ఉపాధ్యాయులు విద్యావ్యవస్థకు వెన్నెముకలాంటివారు. నాణ్యతా ప్రమాణాలతో కూడిన విద్యను అందించడంలో ప్రభుత్వాలు, ఉపాధ్యాయులు కృషిచేయాలి. ఉపాధ్యాయ వృత్తి అత్యంత కీలకమైనది. అలాంటి ఉపాధ్యాయ వృత్తిని అంకిత భావంతో నిర్వర్తించాలి. జ్ఞానం మనిషికి అమూల్యమైన ఆభరణం. జ్ఞానమనే వృక్షానికి సంస్కారమనే చిగురు తొడిగితే, వినయమనే కొమ్మలువిస్తరించి, వివేకమనే పూలుపూస్తే వాటిఫలాలు కూడా అత్యంత మధురంగా ఉంటాయి. జ్ఞానానికి ఆధారం విద్య. విద్యకు వెలుగు క్రమశిక్షణ, చిత్తశుద్ధి, సంకల్పబలం అనే గుణాలు జ్ఞానసముపార్జనకు మూలాధారం. విద్య మానసిక పరివర్తనకు, మానసిక వికాసానికి మార్గం చూపాలి. మానసిక ఎదుగుదల వ్యక్తిత్వానికి దారి తీస్తుంది. నిర్మాణాత్మకమైన ఆలోచనల వలన బాధ్యతాయుతలమైన ప్రవర్తన అలవడుతుంది. సమాజం పట్ల అవగాహన పెరుగుతుంది. దేశభక్తి ఏర్పడుతుంది. పెద్దల పట్ల గౌరవ మర్యాదలు ప్రదర్శించడం, ఇతరుల మనోభావాలను గౌరవించడం, నిజమైన ప్రతిభకు గుర్తింపునివ్వడం, ఆత్మాభిమానంతో జీవించడం వంటి లక్షణాలను పెంపొందించడమే నిజమైన వ్యక్తిత్వ వికాసం. అలాంటి వ్యక్తిత్వ వికాసం విద్య వలన సమకూరాలి. పూర్వకాలంలో ఇలాంటి విద్య లభించేది. పూర్వకాలపు విద్యవిలువల ఆధారంగా కొనసాగింది. నాటి సమాజంలో ప్రజలంతా సక్రమ పద్ధతిలో న్యాయం, ధర్మం అనే విలువలతో జీవించేవారు. కాలక్రమంలో ఎన్నో మార్పులు సంభవించాయి. విద్యావిధానంలో అనేక మార్పులు సంతరించుకున్నాయి. విద్య కేవలం ఉపాధికి మాత్రమే పనికొచ్చే ముడి సరుకుగా మారింది. ధనార్జన మాత్రమే ధ్యేయంగా అనేక విద్యాలయాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. ఏదో రకంగా చదివేసి, బట్టీపట్టేసి, పట్టా సాధించి చిన్నాచితక ఉద్యోగం సంపాదించేసి, అదే జీవిత పరమార్థంగా భావించడం దురదృష్టకరం. స్వదేశంలో జీతాలు చాలక విదేశాలకు పయనమై, అక్కడే ఉన్నత విద్య పేరుతలో పట్టాలు సాధించి, డాలర్ల కోసం పడరాని పాట్లు పడుతున్న వారిని చూస్తున్నాం. అందుకే మనదేశంలోనే ఉద్యోగ అవకాశాలు మెరుగుపడాలి. కష్టానికి తగిన వేతనం ఇక్కడే లభించాలి. దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే ఇది సాధ్యం. ఇతర అభివృద్ధి చెందిన దేశాల్లోని విద్యా విధానంలోని నాణ్యతా ప్రమాణాలను మన విద్యారంగంలోనెలకొల్పాలి. చదివిన చదువుకు, చేస్తున్న ఉద్యోగాలకు పొంతనలేని పరిస్థితులు నివారించాలి. కష్టపడి చదివిన వారికి కాపీలుకొట్టి డిగ్రీలు సంపాదించిన వారికి వ్యత్యాసం లేకుండాపోతున్న రోజులివి. కళాశాలలకు వెళ్లకుండానే డిగ్రీలుసాధిస్తున్న రోజులివి. ప్రతిభకు, సమర్థతకు విలువలేని ఒక విచిత్రమైన పరిస్థితుల్లో విద్యావిధానం కునారిల్లుతున్నది. నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు చేస్తున్న వారిని నిలువరించకపోతే ప్రమాదకరం. ప్రతిభ లేకుండానే ఒకటి రెండు నెలలు కంప్యూటర్ కోర్సులునేర్చుకుని, నేర్చుకోకపోయినా సర్టిఫికెట్లు సంపాదించి సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల పేరుతో, అరకొర జీతాలతో జీవితాలను నెట్టుకొస్తున్న వారి జీవితాలను స్పృశించాలి. ప్రతిభఉన్నా లేకపోయినా అందరిదీ ఒకటే దారి. ప్రతిభ గల వారిని కుల, మతాలకతీతంగా ప్రోత్సహించాలి. ప్రతిభకు పట్టాభిషేకం జరగాలి. పదవ తరగతి నుండి ప్రతిభనుప్రామాణికంగా తీసుకోవాలి. సత్ప్రవర్తనను కూడా ఉద్యోగాలకు అర్హతగా భావించాలి. విద్యార్థి నడవడికను అంచనా వేయాలి. చదువుతోపాటు పదవ తరగతి నుండి తర్వాతి స్థాయిల్లో ప్రతిభతోపాటు ప్రవర్తన ఆధారంగా కూడా ఉద్యోగ నియామకాలు జరగాలి. ఇలా జరిగినప్పుడే చిన్నతనం నుండి వినయం, వివేకం, సంస్కారం వంటి గుణాలు అలవడతాయి. ఆధునిక ప్రపంచంలో ఇంకా నిరక్షరాస్యత తాండవించడం దురదృష్టకరం. 'యునెస్కో 'వారి గణాంకాల ప్రకారం ఇప్పటికీ పలు దేశాల్లో చాలామంది నిరక్షరాస్యులుగా మిగలడం బాధాకరం. నిరక్షరాస్యత వలన కలిగే అనర్థాలను తెలియచెప్పి, ప్రజలను చైతన్యపరచడం ద్వారా అక్షరాస్యత శాతం పెంచడానికి యునెస్కో ప్రయత్నిస్తున్నది. కొవిడ్ మహమ్మారి వలన ఉత్పన్నమైన పరిస్థితులవలన విద్యారంగం సుమారు రెండు సంవత్సరాలు అతలాకుతలమైపోయింది. ఈ నేపథ్యంలో భవిష్యత్తులో విద్యారంగాన్ని డిజిటలైజ్ చేసి 'ఇ-లెర్నింగ్‌ను ప్రోత్సహించాలనే ఆలోచన కలిగింది. కొవిడ్ నేర్పిన పాఠాల వలన విద్యారంగంలో పెను మార్పులకు ఒక ముందడుగు పడిందనే చెప్పాలి. పేదలే అధికంగా ఉన్న ప్రపంచంలో ఐరాస లిటరసీ ఇన్ డిజిటల్ వరల్డ్ ఆకాంక్ష ఏమేరకు సహకరిస్తుందో వేచిచూడాలి. ఏదిఏమైనప్పటికీ అక్షరాస్యతా శాతాన్ని పెంచడానికి లింగ, వయోబేధం లేకుండా ప్రతీ ఒక్కరూ అక్షరబాట పట్టాలి. కొన్ని దశాబ్దాల క్రితం వరకు అక్షరాస్యత చాలా మందికి అందని ద్రాక్షలా అగుపించేది. ప్రభుత్వ విద్యాలయాలుఅందుబాటులో ఉన్నా చాలా మంది చదువు పట్ల శ్రద్ధ చూపేవారు కాదు. వ్యవసాయం, చేతివృత్తుల్లో స్థిరపడి కుటుంబాలకు ఆదాయం సమకూర్చే నాటికాలం నాటిపరిస్థితులు నేటికాలంలో లేవు. వర్తమానంలో వ్యవసాయంపట్ల శ్రద్ధచూపే పరిస్థితులు లేవు. అందరూ ఉద్యోగాల కోసం ఎగబడుతున్నారు. దీనికారణంగా అందరికీ ఉద్యోగాలు దొరకడంలేదు. వ్యవసాయం చేయడం, కూలి పనులు చేయడం నామోషీగా మారింది. పల్లెల్లో పనిచేయడానికి ఇష్టపడని యువత అనేక పనులను పట్టణాల్లో చేయడానికి మక్కువ చూపుతున్నారు. 'ఉద్యోగం' అనే పదం అత్యంత ఇష్టదాయకంగా మారింది. అరకొర ఆదాయమైనా ఇష్టపడుతున్నారు. కానీ గ్రామీణ ప్రాంతాల్లో ఉండడానికి ఇష్టపడడం లేదు. సాఫ్ట్‌వేర్ రంగం యువత ఊహలకు ఊతమిస్తున్నది. చదువులకు, చేసే కొలువలకు సంబంధం లేదు. ప్రతిభకు కొలమానంఏమిటో అర్థం కావడం లేదు. ఇబ్బడిముబ్బడిగా సాఫ్ట్‌వేర్ కంపెనీలు అవతరిస్తున్నాయి. అవి ఎంతకాలం మనుగడ సాగిస్తాయో తెలియక అమాయక యువత తికమకపడుతున్నది. గత కొంతకాలం వరకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు ఎంతో గౌరవం ఉండేది. ఈ రంగంపట్ల మక్కువ చూపిన జనం నెమ్మదిగా తమ ధోరణి మార్చుకోకతప్పదు. ఏ వృత్తిలో ఉన్నా అందులో గౌరవంగా మనగలగడం నేర్చుకోవాలి. నాణ్యమైన చదువులు నేర్చుకోవాలి. చదువుకు తగ్గ కొలువులు సంపాదించాలి. గ్రామీణ జీవనంపట్ల మక్కువ చూపాలి. కాలుష్యానికి మూల కారణమవుతున్న నగరాల్లో జనసాంద్రత తగ్గించాలి. నగరాలకు వలసలుతగ్గాలి. పల్లెల్లో ఆర్థికవ్యవస్థలను రూపొందించి నగరాలపై ఒత్తిడి తగ్గించాలి. గ్రామీణ ప్రాంతాల్లో విద్య, వైద్య, ఆరోగ్యసదుపాయాలు పెరగాలి. పట్టణ ప్రాంత విద్యార్థులతో సమానంగా పల్లె ప్రాంత విద్యార్థులకు కూడా నాణ్యమైన విద్యలభించాలి. ప్రస్తుతం మనదేశంలో కూడా ధనిక, పేద అనే తారతమ్యం లేకుండా అందరికీ విద్యావకాశాలు లభిస్తున్నాయి. అయినప్పటికీ కొంత మంది నిర్లక్ష్యం, నిర్లిప్తత కారణంగా విద్యకు దూరంగా ఉంటున్న బాలలను గుర్తించి, పాఠశాలలకు పంపించాలి. కొన్ని దేశాల్లో స్త్రీలకు చదువుకునే స్వేచ్ఛ లేదు. మరికొన్ని దేశాల్లో కుటుంబాల ఆర్థికస్తోమత సరిగాలేక, చదువుకునే అవకాశాలు మృగ్యమైపోతున్నాయి. బాలకార్మికులుగా, వీధిబాలల్లా మిగిలిపోతున్నారు. ఒకవైపు ఇలాంటిపరిస్థితులు తాండవిస్తుంటే మరోకవైపు నాణ్యతలేని విద్యలవలన ఉద్యోగవకాశాలు సన్నగిల్లుతున్నాయి. ప్రతిభ ఉద్యోగ భద్రతకు మూలం. భవిష్యత్తులో అన్ని రంగాలు ప్రైవేటీకరణవైపు మళ్లేసూచనలు కనిపిస్తాయి. సమీప భవిష్యత్తులో ప్రతిభదే అగ్రస్థానం. ఇప్పటినుంచే మనం ఇందుకు సంసిద్ధులం కావాలి. నాణ్యతలేని చదువుల వలన ప్రపంచ ప్రగతి సాధ్యం కాదు. విద్య ప్రాధాన్యతను పెంచే విధంగా సంస్కరణలు రావాలి. ●



# సిఏఏ వల్ల ప్రయోజనాలనేకం

సిఏఏ అనేది పొరుగుదేశాల నుంచి హింసించబడుతున్న హిందువుల కోసం ఉద్దేశించబడింది. భారతీయ ముస్లింలు దాని గురించి భయపడాల్సిన అవసరం లేదు. సిఏఏ అనేది పొరుగు దేశాలలో మతపరమైన వివక్షను ఎదుర్కొంటున్న హిందువులకు సురక్షితమైన స్వర్గధామాన్ని అందించడానికి భారత ప్రభుత్వం తీసుకున్న ఒక అవసరమైన చర్య. వారి మాతృభూమిలో ఆశ్రయం పొందేందుకు వారికి అవకాశం కల్పించడం దీని లక్ష్యం. మరోవైపు, భారతీయ ముస్లింలు సిఏఏకి భయపడాల్సిన అవసరంలేదు. ఎందుకంటే ఇది భారతదేశంలోని ఏదైనా నిర్దిష్ట మతం లేదా సమాజాన్ని లక్ష్యంగా చేసుకోదు. వారి మత విశ్వాసాల ఆధారంగా హింసను ఎదుర్కొన్న వారికి పౌరసత్వం ఇవ్వడం, వారు గౌరవంగా, భద్రతతో జీవించగలరని నిర్ధారించడం చట్టం యొక్క ప్రాథమిక లక్ష్యం. పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి పొరుగు దేశాలలో హిందువులు ఎదుర్కొంటున్న మతపరమైన వివక్ష వారి భారతదేశ వలసకు ముఖ్యమైన కారణం.

సిఏఏ ఈ వాస్తవాన్ని అంగీకరిస్తుంది, వారి హిందూ విశ్వాసం కార ణంగా హింసను అనుభవించిన వారికి పౌరసత్వానికి మార్గాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. అలా చేయడంద్వారా, ఈ వ్యక్తుల హక్కులు, శ్రేయస్సును రక్షించాల్సిన అవసరాన్ని ఇది గుర్తిస్తుంది. వారు స్వదేశంగా పిలవగలిగే భారతదేశంలో ఓదార్పు, భద్రతను కనుగొనడానికి వీలు కల్పిస్తుంది. ఉదాహరణకు, పాకిస్థాన్‌లో హిందువుల పట్ల మతపరమైన వివక్షత వలన బలవంతపు మతమార్పి డులు, హింసించడం, విద్య, ఉపాధి అవకాశాలను పరిమితం చేయడం వంటి అనేక రకాలైన హింసకు దారితీసింది. అటువంటి కష్టాలను ఎదుర్కొన్న హిందూవ్యక్తులకు భారతదేశంలో ఆశ్రయం, పౌరసత్వం పొందేందుకు సిఏఏ అవకాశం కల్పిస్తుంది. ఇక్కడ వారు వివక్ష లేదా హింసకు భయపడ కుండా తమ విశ్వాసాన్ని స్వేచ్ఛగా ఆచరించవచ్చు. ఇది వారి సాంస్కృతిక, మతపరమైన గుర్తింపును కాపాడడమే కాకుండా

## ముస్లింలకు భయాలు అనవసరం

అట్టడుగు వర్గాల హక్కులు, శ్రేయస్సును పరిరక్షించడంలో భారతదేశం యొక్క నిబద్ధతను బలపరుస్తుంది. ఏదిఏమైనప్పటికీ, పౌరసత్వ సవరణ చట్టం ముందు అమలులో ఉన్న హక్కులను అతిక్రమించదని గమనించడం ముఖ్యం. అంతేకాకుండా సిఏఏ ఏ విధంగాను భారతీయ పౌరుల చట్టపరమైన, ప్రజాస్వామ్య లేదా లౌకిక హక్కులను అణగదొక్కడానికి ప్రయత్నించదని నొక్కి చెప్పడం చాలా ముఖ్యం. పౌరసత్వ సవరణ చట్టం ద్వారా ఏ దేశం నుండి అయినా విదేశీ పౌరులు భారతీయ పౌరసత్వాన్ని పొందేందుకు సంబంధించిన ప్రస్తుత ఫ్రేమ్‌వర్క్‌లో ఎటువంటి మార్పు ఉండదు, దాని అసలు రూపంలోనే కొనసాగుతుంది.

ప్రపంచ రాజకీయ భౌగోళిక శాస్త్రం, పొరుగు దేశాల జనాభా కూర్పు, ఈ చుట్టుపక్కల వర్గీకృత దేశాలలోని వర్గీకృత వర్గాలకు చెందిన వ్యక్తుల పరిస్థితి లేదా ఉనికి, దైవపరిపాలనా పాలనల పనితీరు వంటి సమగ్ర కారకాలను పరిగణలోకి తీసుకుంటే, పైన పేర్కొన్న కమ్యూనిటీల కోసం ఆశ్రయం పొందేందుకు భారతదేశం మాత్రమే సహేతుకమైన, సహజంగా ఆచరణీయమైన గమ్య స్థానంగా ఉద్భవించింది అని స్పష్టంగా కనిపిస్తుంది. సిఏఏ వేధింపులకు గురైనవారిని చేర్చడం, ఆశ్రయం కల్పించడంపై ఎక్కువ దృష్టి పెడుతుంది. ముస్లింలతో సహా ఇప్పటికే ఉన్న కమ్యూనిటీల హక్కులను రక్షించే చట్టాలు, నిబంధనలను భర్తీ చేయదు. రాజ్యాంగం ముస్లింలను ప్రత్యేక పౌరులుగా పరిగణిస్తున్నంత కాలం వారి ప్రాథమిక హక్కులను ఏ కొత్త చట్టం ఉల్లంఘించదు.

**-అల్తాఫ్ మీర్, పిహెచ్‌డి, జామియా మిలియా ఇస్లామియా**



# దేశ ప్రజలకు ప్రధాని మోడీ లేఖ

**న్యూఢిల్లీ, మార్చి 16:** దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధాని మోడీ శనివారం లేఖ రాశారు. అందులో ప్రధానంగా విక్షిత్ భారత్ గురించి ఆయన ప్రస్తావించారు. భారతదేశ భవిష్యతును 'విక్షిత్ భారత్' (అభివృద్ధిచెందిన భారతదేశం)గా పునర్నిర్మించడంలో పౌరులు చురుగ్గా పాల్గొనాలని మోడీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్యం గొప్పతనాన్ని ఆయన ప్రస్తావించారు. ప్రగతిశీల దేశం కోసం పౌరుల మద్దతు ఎంత ముఖ్యమో ఆయన గుర్తు చేశారు.

'ప్రభుత్వ విధానపర నిర్ణయాల్లో పౌరులు తమ ఆలోచనలు, సూచనలు పంచుకోవాలి. అభివృద్ధి చెందిన భారత్ సంకల్పాన్ని నెరవేర్చడానికి ప్రజలు ముందుకురావాలి. గడిచిన 10 యేళ్లలో బిజెపి సర్కార్ ఎన్నో అభివృద్ధి పథకాలను చేపట్టింది. ఎన్నో మైలురాళ్లను చేరుకుంది. నిరుపేదలు, రైతులు, యువత, మహిళల అభ్యున్నతే ధ్యేయంగా ప్రభుత్వ విధానాలు ఉన్నాయి. తద్వారా ఆయా వర్గాల ప్రజల్లో గణనీయమైన మార్పులు వచ్చాయి. దేశ ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని ఎప్పుడూ వమ్ముచేయను. సంస్కృతీ సంప్రదాయాలు కాపాడుతూ అభివృద్ధి పథంలో పయనిస్తున్నాం. జిఎస్టీ అమలు, ట్రిపుల్ తలాక్ వ్యతిరేక చట్టాలు, ఆర్టికల్ 270 రద్దు, నారీ శక్తి బంధన్ వంటి అనేక చట్టాలు తీసుకొచ్చాం. తద్వారా మహిళల సాధికారితకు పెద్దపీట వేశాం. ఉగ్రవాదం. నక్సలిజాన్ని తగ్గించగలిగాం' అని మోడీఆ లేఖలో పేర్కొన్నారు.

# జమ్ము-కాశ్మీర్‌కు లోక్‌సభ మాత్రమే

## అసెంబ్లీ ఎన్నికలు సెప్టెంబర్ 30లోగా జరుపుతాం: సిఇసి

**శ్రీనగర్, మార్చి 16:** దేశంలోని ఇతర రాష్ట్రాలకు భిన్నంగా జమ్ముకాశ్మీర్‌లోపరిస్థితులు ఉన్నందున లోక్‌సభ, అసెంబ్లీకి ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించబోమని కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్‌కుమార్ తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రపతిపాలనలో జమ్ముకాశ్మీర్‌లో ఆరేళ్లుగా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించలేదు. అయితే సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా ఈ ఏడాది సెప్టెంబరు 30వ తేదీలోపు అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిస్తామని సిఇసి రాజీవ్‌కుమార్‌చెప్పారు. ప్రస్తుతం జమ్ముకాశ్మీర్‌లో లోక్‌సభ ఎన్నికలు ఐదుదశల్లో జరుగుతాయన్నారు. ఏప్రిల్ 19, ఏప్రిల్ 26, మే ఏడు, మే 13, మే 20 తేదీల్లో ఐదు విడతల పోలింగ్ జరుగుతుందన్నారు. అసెంబ్లీతో కూడిన కేంద్రపాలితప్రాంతంగా ఉన్న జమ్ముకాశ్మీర్‌లో ఐదు లోక్‌సభ స్థానాలు, లడఖ్‌లో ఒక ఎంపి స్థానం ఉన్నాయి.



దేశవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికలు ఏడు విడతలుగాజరగనున్నాయి. ఏప్రిల్ 19న ప్రారంభం అయి జూన్ ఒకటవ తేదీతో ముగుస్తాయి. కాగా జమ్ముకాశ్మీర్‌లోని ఐదు స్థానాలను ఐదు విడతలపోలింగ్‌లో చేర్చి సమస్యాత్మకం కాకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు ఎన్నికల కమిషనర్ వివరించారు.

# ఢిల్లీ లిక్కర్ స్కాంలో కేజ్రీవాల్‌కు బెయిల్

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఊరట లభించింది. ఈ కేసులో ఆయనకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు శనివారం నాడు బెయిల్ ఇచ్చింది. ఎనిమిదిసార్లు నోటీసులు ఇచ్చినా విచారణకు రాకపోవడంతో ఇడి అధికారులు కోర్టును ఆశ్రయించడం తెలిసిందే. దీంతో రౌస్ అవెన్యూ కోర్టు కేజ్రీవాల్‌కు సమన్లు జారీచేసి శనివారం నాడు కోర్టులో విచారణకు హాజరు కావాలని కోరింది. కోర్టు ఆదేశాల మేరకు కేజ్రీవాల్ శనివారం ఉదయం 11 గంటల సమయంలో రౌస్ అవెన్యూ కోర్టులో హాజరయ్యారు. అనంతరం ఈ కేసును విచారించిన న్యాయమూర్తి కేజ్రీవాల్‌కు 15 వేల రూపాయల బెయిల్ బాండ్, లక్ష రూపాయల పూచీకత్తుపై బెయిల్ మంజూరు చేసింది. అనంతరం కేజ్రీవాల్ న్యాయమూర్తి అనుమతితో కోర్టు నుంచి వెళ్లిపోయారు. కాగా కేజ్రీవాల్‌పై ఇడి తరపు న్యాయవాదులు తీవ్రమైన ఆరోపణలు చేశారు. ఈ కేసులో నిందితులుగా వున్న ఆప్ నేతలతో కేజ్రీవాల్ ఇప్పటికీ టచ్‌లోనే వున్నారని, ఢిల్లీ మద్యం పాలసీలో జరిగిన కుంభకోణం విషయం అంతా ఆయనకు తెలిసే జరిగిందని వారు వాదించారు.

# ఏ దశలో ఎక్కడెక్కడ పోలింగ్!



## మొదటి రెండు విడతల్లో 34 రాష్ట్రాలు

**న్యూఢిల్లీ, మార్చి 16:** మొదటి విడత లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం 21 రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాల్లోని 102 నియోజకవర్గాల్లో పోలింగ్ జరుగుతుంది. ఏప్రిల్ 19వ తేదీ జరిగే పోలింగ్ తర్వాత ఫలితాలు మాత్రం జూన్ నాల్గవ తేదీనే విడుదలవుతాయి. ఎన్నికల్లో కండబలం, సొమ్ముల ప్రభావం, తప్పుడుప్రచారం,ఎన్నికల నైతిక నియమావళి ఉల్లంఘన వంటి వాటిపై కఠిన చర్యలుంటాయి. మొట్టమొదటిసారిగా 85 ఏళ్లకుపైబడిన వారికి 45శాతం వైకల్యం ఉన్నవారు ఇంటినుంచే ఓటుహక్కు వినియోగించుకోవచ్చు. 2019 ఎన్నికల్లో బిజెపికి 303 స్థానాలు గెలచుకుంది. కాంగ్రెస్ పార్టీకేవలం 52 స్థానాలతోనే సరిపెట్టుకుంది. మొత్తం ఏడుదశల్లోను పోలింగ్ జరిగే రాష్ట్రాలు మూడున్నాయి. అవి ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్, బీహార్ రాష్ట్రాలని ఎన్నికల సంఘం ప్రకటించింది. రెండో విడతలో 13 రాష్ట్రాల్లోని 89 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ ఏప్రిల్ 26వ తేదీ జరుగుతుంది. ఫలితాలు మాత్రం ఒకేరోజు అంటే జూన్ నాల్గవ తేదీ వెల్లడవుతాయి. గత ఎన్నికల్లో ఈరాష్ట్రాల్లో 67శాతానికిపైగా పోలింగ్ జరిగింది. సుమారు 61.5 కోట్లమంది దేశవ్యాప్తంగా ఓటుహక్కు వినియోగించుకున్నారు.

**నాలుగో విడతలో 96 నియోజకవర్గాలకు పోలింగ్**

లోక్‌సభకు జరిగే ఏడుదశల పోలింగ్‌లో నాలుగోదశకు పది రాష్ట్రాల్లోని 96 నియోజకవర్గాలను కేటాయించారు. యధావిధిగా ఓట్లలెక్కింపు జూన్ 4వ తేదీయే జరుగుతుంది. ఏడుదశల పోలింగ్ జూన్ ఒకటవ తేదీతో ముగుస్తుంది. మే 13వ తేదీ జరిగే నాలుగోదశలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, బీహార్‌లోని కొన్ని ప్రాంతాలు, జార్ఖండ్, మహారాష్ట్ర,మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఒడిశా, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలుంటాయి. జమ్ముకాశ్మీర్‌లో ఉన్న ఐదు స్థానాల్లో ఒకస్థానానికి నాలుగోదశలో పోలింగ్ జరుగుతుంది. నాలుగో దశకు గజిట్ నోటిఫికేషన్ ఏప్రిల్ 18వ తేదీ విడుదలవుతుంది. నామినేషన్ల స్వీకరణ 25వ తేదీనుంచి ప్రారంభం అవుతుంది. పరిశీలన ఏప్రిల్ 26వ తేదీ, ఉపసంహరణకు ఏప్రిల్ 29వ తేదీ ఉంటుంది. మే 13వ తేదీ పోలింగ్ జరుగుతుంది. ఓట్లలెక్కింపు జూన్ 4వ తేదీ జరుగుతుండగా మొత్తం ఎన్నికల ప్రక్రియ జూన్ ఆరవతేదీ ముగుస్తుంది. ఇదేదశలో ఆంధ్రప్రదేశ్‌లోని 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఒకేదశలో పోలింగ్ ముగుస్తుంది. ఒడిశాకు మాత్రం మొదటి విడతపోలింగ్ 13వ తేదీ జరుగుతుంది.


**ఐదారు దశల్లో మొత్తం 17 రాష్ట్రాల్లో పోలింగ్**

దేశంలో ఏడు విడతలుగా జరిగే లోక్‌సభ ఎన్నికల్లో ఐదో దశకు ఎనిమిది రాష్ట్రాలపరిధిలోని 49 నియోజకవర్గాలకు పోలింగ్ జరుగుతుంది. కొన్ని కేంద్రపాలిత ప్రాంతాల్లోకూడా పోలింగ్ జరుగుతుంది. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, జర్ఖాండ్, కేంద్రపాలితప్రాంతం లడక్‌లో ఈ పోలింగ్ ఝురుగుతుంది. మే 3వ తేదీ నామినేషన్లకు చివరితేదీగా ఉంటుంది. ఇక ఆరో విడతలోజరిగే ఎన్నికల్లో ఢిల్లీ, హర్యానా రాష్ట్రాల నియోజకవర్గాలుంటాయి. మే 25వ తేదీ జరిగే ఆరో విడతలో ఢిల్లీలోని ఏడుస్థానాలు, హర్యానాలోని పది స్థానాలు పోలింగ్‌కు వెళతాయి. ఈరెండు రాష్ట్రాలతోపాటు మొత్తం ఏడురాష్ట్రాలు మే 25వ తేదీపోలింగ్‌కు వస్తున్నాయి. ఉత్తరప్రదేశ్, బెంగాల్, బీహార్‌రాష్ట్రాలు కూడా ఉన్నాయి. ఆరోదశలో బీహార్‌లో 40 స్థానాలు, ఉత్తరప్రదేశ్‌లో 14, బెంగాల్‌లో ఎనిమిది స్థానాలు పోలింగ్‌కువస్తున్నాయి. ఒడిశాలో ఆరు, జార్ఖండ్‌లో నాలుగు సీట్లకు కూడా ఈ దశలోనే పోలింగ్ జరుగుతుంది. ఈరాష్ట్రాలకు మే 13నుంచి జరిగే పోలింగ్ నాలుగుదశల్లోను కొనసాగుతుంది. గత ఎన్నికల్లో ఢిల్లీ, హర్యానాల్లో బిజెపి క్లీన్‌స్వీప్‌చేసింది. ఇండియా కూటమి పార్టీలు కాంగ్రెస్, ఆప్ పార్టీలు ఈ ఎన్నికల్లో సీట్ల వాటాలు కేటాయింపుచేసుకుని సమిష్టిగా పోరాడుతున్నాయి. ఢిల్లీలో ఆప్ నాలుగు, హర్యానాలో ఒకటి, కాంగ్రెస్ ఇతర స్థానాలకు పోటీలో ఉన్నాయి. నామినేషన్లకు చివరి తేదీ మే ఆరుకాగా మే 9వ తేదీ ఉపసంహరణకు గడువు ఇచ్చారు. అన్ని స్థానాలకు లెక్కింపు జూన్‌4వ తేదీనే ఉంటుంది. సార్వత్రిక ఎన్నికలకు ఏడోదశలో మొత్తం 57 నియోజకవర్గాలకు పోలింగ్ జరుగుతుంది. జూన్ ఒకటవ తేదీ చివరిదశ పోలింగ్ జరుగుతుంటే నాల్గవ తేదీ ఓట్లలెక్కింపు జరుగుతుంది. ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లోని 59 స్థానాలకు పోలింగ్ జరుగుతుంది. యధావిధిగా జూన్ ఒకటవ తేదీనే ఓట్లలెక్కింపుజరుగుతంది. ఈ మూడు రాష్ట్రాల్లోని లోక్‌సభ నియోజకవర్గాలు అన్ని దశల్లోను పోలింగ్‌కు వస్తున్నాయి.



# 'పిఎం సూర్యఘర్' నెలలోనే కోటి దాటిన రిజిస్ట్రేషన్లు

**న్యూఢిల్లీ, మార్చి 16:** సౌరవిద్యుత్ వినియోగాన్ని మరింత విస్తరించి, పౌరులపై కరెంట్ ఛార్జీల భారం తగ్గించేలా పిఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకానికి కేంద్రం ఇటీవల శ్రీకారంచుట్టింది. దీని ద్వారా కోటి ఇళ్లకు ఉచిత విద్యుత్ అందచేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకం కోసం నమోదు చేసుకున్న కుటుంబాల సంఖ్య ఇప్పటికే కోటి దాటిందని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ వెల్లడించారు. ఒక నెలలోనే ఈ స్థాయి స్పందన లభించిందని, ఇదొక అద్భుతమైన వార్త అని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. సూర్యఘర్ పథకానికి దేశవ్యాప్తంగా రిజిస్ట్రేషన్లు వెల్లువెత్తుతున్నాయి. అస్సాం, బీహార్, గుజరాత్, మహారాష్ట్ర, ఒడిశా, తమిళనాడు, ఉత్తర్‌ప్రదేశ్‌లలో 5 లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చాయి అని ప్రధాని మోడీ చెప్పారు. ఈ పథకం విద్యుత్ ఉత్పత్తితో పాటు కరెంట్ బిల్లులు గణనీయంగా తగ్గుముఖం పట్టేందుకు దోహదపడుతుంది. ఇటువంటి పర్యావరణహిత చర్యలు భూగ్రహంపై జీవన పరిస్థితులు మరింత మెరుగయ్యేందుకు తోడ్పడతాయి అని తెలిపారు. ఇంతవరకు నమోదు చేసుకోనివారు ముందుకు రావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



# కెనడాలో భారత సంతతి కుటుంబం అనుమానాస్పద మృతి

**ఒటావా, మార్చి 16:** కెనడాలోని ఒంటారియో ప్రావిన్స్‌లో భారతసంతతికి చెందిన దంపతులు, వారి కుమార్తె అనుమానాస్పదస్థితిలో మృతి చెందారు. ఈ నెల 7న బ్రాంప్టన్ లోని వారి నివాసంలో మంటలు చెలరేగి సజీవ దహనమయ్యారు.

దీంతో గుర్తుపట్టలేనంతగా కాలిపోయిన మృతదేహాలకు పోలీసులు పరీక్షలు జరిపారు. మృతులను భారత సంతతికి చెందిన రాజీవ్ వరికూ (51), అతని భార్య శిల్ప కొత్త (47) వారి కుమార్తె మహెక్ వరికూ (16)గా నిర్ధారించారు. ఈ ఘటనపై అగ్నిమాపకదళం అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# ఏడుదశల్లోనూ ఖాళీ అయిన అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు




## ఏడు రాష్ట్రాల్లో 26 స్థానాలకు బైపోల్

**న్యూఢిల్లీ, మార్చి 16:** సార్వత్రిక ఎన్నికలతోపాటే దేశవ్యాప్తంగా కొన్ని రాష్ట్రాల్లో ఖాళీ అయిన 26 అసెంబ్లీ స్థానాలకు కూడా ఎన్నికల సంఘం ఉప ఎన్నికలు నిర్వహిస్తోంది. తెలంగాణలోని కంటోన్మెంట్ స్థానానికి మే 13వ తేదీ ఎన్నిక జరుగుతుంది. మొత్తం ఏడుదశల్లోను ఈ రాష్ట్రాల్లోని అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరుగుతాయి. బీహార్‌లోని ఎస్సీ అగియాన్, గుజరాత్‌లోని విజాపూర్; ఖంభాట్, వాఘోడియా, మనవదర్, పోర్బందర్‌స్థానాలు, హర్యానాలోని కర్నాల్, జార్ఖండ్‌లోని గండే, మహారాష్ట్రలోని అకోలా వెస్ట్, త్రిపురలో రామ్‌నగర్,ఉత్తరప్రదేశ్‌లోని దాద్రౌల్, లక్నో ఈస్ట్, జైన్సారి, ఎస్టీస్థానం దుధి, పశ్చిమబెంగాల్‌లోని భగవాన్‌గోలా, బారానగర్, తెలంగాణలోని సికింద్రాబాద్ కంటోన్మెంట్, హిమాచల్‌ప్రదేశ్‌లోని ధర్మశాల, లాహౌల్, స్పిటి ఎస్టీస్థానాలు, సుజన్‌పూర్, బర్సార్, గాగ్రెత్, కుట్లేహార్, రాజస్థాన్‌లోని బాగిడోనా ఎస్టీస్థానం, కర్ణాటకలోని ఎస్టీ షోరాపూర్; తమిలనాడులోని విలవన్‌కోడ్ స్థానాలకు ఉప ఎన్నికలు జరుగుతాయి.

ఇక లోక్‌సభతోపాటే ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఆరుణాచల్‌ప్రదేశ్,సిక్కింగ్‌లకు అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. ఒడిశాలో నాలుగుదశల్లోను, అరుణాచల్, సిక్కింలలో ఒకేదశలోపోలింగ్ నిర్వహిస్తున్నారు. ఒడిశాలో మొత్తం 147 అసెంబ్లీ స్థానాలున్నాయి. ఇక్కడ మే 13, 20, 25,జూన్ ఒకటవ తేదీ ఎన్నికలు జరుగుతాయి. 60 స్థానాలున్న అరుణాచల్‌ప్రదేశ్‌లో ఏప్రిల్ 19న ఒకేదశలో జరుగుతుంది. బిజెపి నేషనల్ పీపుల్స్ పార్టీ, స్వతంత్రుడితో కూడిన ఎన్డీయే కూటమి పాలనసాగుతోంది. సిక్కింలో మొత్తం 32అసెంబ్లీ స్థానాలున్నాయి. ఈరాష్ట్రంలోనూ ఏప్రిల్ 19న ఒకేదశలో ఎన్నికలు జరుగుతాయి. బిజెపి, సిక్కింక్రాంతికారి మోర్చాలతో ఎన్డీయే కూటమి అధికారంలో ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోని 175 అసెంబ్లీస్థానాలు, 25 లోక్‌సభ స్థానాలకు ఒకదశలో అంటే మే 13వ తేదీ ఎన్నికలు జరుగుతున్నాయి.

# కేట్ మిడిల్టన్ అదృశ్యం వేళ..

## బ్రిటన్ యువరాజు విలియం సంబంధంపై మళ్లీ కథనాలు



**లండన్, మార్చి 16:** బ్రిటన్ యువరాజు విలియం సతీమణి, ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్ కేట్ మిడిల్టన్ కొద్దిరోజులుగా బాహ్య ప్రపంచంలో కనిపించడం లేదు. దాంతో ఆమె చుట్టూ ఎన్నో కథనాలు వినిపిస్తున్నాయి. ఇటీవల కెన్సింగ్టన్ ప్యాలెస్ విడుదల చేసిన ఎడిటెడ్ ఫొటోతో ఆ ఊహాగానాలు మరింత తీవ్రమయ్యాయి. ఈ క్రమంలో విలియం వివాహేతర సంబంధంపై కథనాలు వైరల్‌గా మారాయి. తాజా కథనాల్లో వినిపిస్తోన్న పేరు సారా రోజ్ హాండ్బరీ. బ్రిటన్ రాజవర్గాలతో అత్యంత సన్నిహిత సంబంధాలున్న కుటుంబంలో ఆమె జన్మించారు. దాంతో ఆమెకు విలియం, కేట్‌తో సాన్నిహిత్యం ఉంది. చేరువలోనే వారి నివాసాలు కూడా ఉంటాయని మీడియా కథనాలు వెల్లడించాయి. విలియం, సారా మధ్య అఫైర్ ఉందని తొలిసారి 2019లో వదంతులొచ్చాయి.

తాజాగా ఒక టాక్‌షోలో కమెడియన్ స్టీఫెన్ కోల్బర్ట్ చేసిన జోక్‌తో వారి బంధం మరోసారి చర్చకు దారితీసింది. 'కేట్' అదృశ్యంతో ఈ రాజ్యం అల్లకల్లోలమవుతోంది. కొందరు నెట్‌జన్లు ఇందుకు విలియం అఫైర్ కారణమని భావిస్తున్నారు.

ఆ మహిళ ఎవరో మీ అందరికీ తెలుసను కుంటున్నాను' అంటూ గతంలో వచ్చిన వార్తలను స్టీఫెన్ కోల్బర్ట్ ప్రస్తావించారు. అనారోగ్యం వల్ల కేట్ శస్త్రచికిత్స చేయించుకున్నారని ప్రిన్స్ అండ్ ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్ కార్యాలయం జనవరిలో వెల్లడించింది. ఈ తర్వాత నుంచి ఆమె బాహ్య ప్రపంచానికి కనిపించకపోవడంతో అనేక వదంతులు మొదలయ్యాయి. ఈ క్రమంలోనే బ్రిటన్‌లో మాతీ దినోత్సవాన్ని పురస్కరించుకుని కెన్సింగ్టన్ ప్యాలెస్ ఓ ఫొటో విడుదల చేసింది. అది గందరగోళానికి దారితీసిన సంగతి తెలిసిందే.

# చెప్పిందే చెప్పే చెత్త రికార్డు మీది

## పాక్‌ను ఎండగట్టిన భారత్

**న్యూఢిల్లీ, మార్చి 16:** అంతర్జాతీయ వేదికగా దాయాదిదేశం పాకిస్థాన్ తీరును భారత్ ఎండగట్టింది. చెప్పిందే చెప్పే చెత్త రికార్డు ఆ దేశం సొంతమని విసుగు ప్రదర్శించింది. ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో అయోధ్య రామాలయం, సిఏఏ గురించి ఆ దేశ రాయబారి లేవనెత్తిన నేపథ్యంలో ఈ స్పందన వచ్చింది. యూఎన్‌జిఏలో జరిగిన ప్లీనరీ సమావేశంలో పాకిస్తాన్ అంబాసిడర్ మునిర్ అక్రమ్ మాట్లాడుతూ అయోధ్యలో రామమందిర ప్రాణ ప్రతిష్ఠ, ఇటీవల అమల్లోకి వచ్చిన పౌరసత్వ సవరణ చట్టం గురించి ప్రస్తావించారు. దీనిపై ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధి రుచిరా కాంబోజ్ స్పందించారు.

'నా దేశానికి సంబంధించిన విషయాలపై ఈ ప్రతినిధి బృందం సంకుచిత, తపుదోవ పట్టించే దృక్ప థాన్ని కలిగి ఉండటం దురదృష్టకరం. అలాగే ఈ జనరల్ అసెంబ్లీ అంతర్జాతీయ స్థాయి కలిగిన లోతైన అంశాల గురించి పరిగణిస్తుంటే మీ దగ్గర నుంచి భిన్నమైన వైఖరి కనిపిస్తోంది. ఎప్పుడూ చెప్పిందే చెప్పే చెత్త రికార్డు కలిగిన ఆ దేశ ప్రతినిధి బృందం ప్రపంచం పురోగమిస్తున్న తరుణంలో స్తబ్దుగా ఉండటం విచారకరం అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

ఈ యేడాది జనరిలో అయోధ్యలో రామాలయ ప్రారంభోత్సవం జరిగింది. మరోవైపు రెండు రోజుల క్రితం సిఏఏ విధివిధానాలపై కేంద్రం నోటిఫికేషన్ విడుదల చేసింది. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్ఘానిస్తాన్‌ల నుంచి వలస వచ్చిన ముస్లిమేతర శరణార్థుల వద్ద తగిన పత్రాలు లేకపోయినా వారికి సత్వరం మన పౌరసత్వాన్ని ఇచ్చేందుకు వీలుగా కేంద్రం సిఏఏ 2019ని తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఇదిలా ఉంటే కొద్దిరోజుల క్రితంకూడా ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలిలో జమ్మూకాశ్మీర్ అంశాన్ని లేవనెత్తిన దాయాదికి మనదేశం గట్టిగా బుద్ధి చెప్పింది. ఉగ్రదాడులతో పారిన రక్తంతో వారి చేతులు తడిసిపోయాయని న్యూఢిల్లీ మండి పడింది. తమ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకునే హక్కు వారికి లేదని మరోసారి గట్టిగా హెచ్చరించిన సంగతి తెలిసిందే.

# ఎన్నికల బాండ్లపై ఏడుపెందుకు? లెక్కలు చూడండి..

## విపక్షాలకు అమిత్‌షా కౌంటర్

**న్యూఢిల్లీ, మార్చి 16:** రాజకీయాల్లో నల్లధన ప్రభావాన్ని అరికట్టేందుకే ఎన్నికల బాండ్ల పథకాన్ని తీసుకొచ్చామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వెల్లడించారు. దీనిపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తాము పూర్తిగా గౌరవిస్తామన్నారు. అయితే దీన్ని రద్దుచేయడానికి బదులుగా మెరుగుపరిచే అవకాశమిస్తే బాగుండేదని అభిప్రాయం వ్యక్తంచేశారు. ఇండియాటుడే నిర్వహించిన కాంక్లేవ్‌లో మాట్లాడుతూ షా ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల బాండ్ల పథకం ఓ కుంభకోణం అంటూ విపక్షాలు చేస్తున్న ఆరోపణలకు హోంమంత్రి గట్టిగా బదులిచ్చారు. ఈ పథకంలో మా పార్టీ లబ్ధి పొందిందని కొందరు ఆరోపణలు చేస్తున్నారు. మొత్తం రూ.20వేల కోట్ల ఎన్నికల బాండ్లలో బిజెపికి దాదాపు రూ.6 వేల కోట్లు వచ్చాయి. మరి మిగతా నిధులన్నీ ఎక్కడికి వెళ్లాయి? టిఎంసికి రూ.1600 కోట్లు, కాంగ్రెస్‌కు రూ.1400కోట్లు, ఇలా మిగతా పార్టీలకు కూడా అందాయి. పార్లమెంట్‌లో 303 మంది ఎంపీలున్న మా పార్టీకి రూ.6 వేల కోట్లు వస్తే 242మంది ఎంపీలున్న విపక్షాలకు రూ.14వేల కోట్లు దక్కాయి. మరి ఈ ఏడుపు ఎందుకు? బాండ్లపై ఒకసారి లెక్కలన్నీ తేలితే ప్రతిపక్షాలు ప్రజలకు ముఖం చూపించలేవు అని అమిత్ షా మండిపడ్డారు. ఎన్నికల బాండ్ల రద్దుతో రాజకీయాల్లోకి మళ్లీ నల్లధన ప్రవాహం మొదలయ్యే అవకాశముందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ బాండ్లతో నగదు నేరుగా దాతల ఖాతాల్లో నుంచి పార్టీల బ్యాంకు ఖాతాలకు చేరింది. ఇందులో ఎలాంటి రహస్య సమాచారం లేదు. కాంగ్రెస్ తమ విరాళాలను నగదు రూపంలో తీసుకోవాలని అనుకుంటోంది. ఎందుకంటే ఎవరైనా వారికి రూ.1100 ఇస్తే అందులో నుంచి రూ.100 పార్టీకి జమచేసి మిగతా రూ.1000ని నాయకులు జేబుల్లో వేసుకుంటారు.

గత కొన్నేళ్లుగా ఆ పార్టీలో ఇదే జరుగుతోందిఅని షా దుయ్యబట్టారు. ఈ సంద ర్భంగా జమిలి ఎన్నికల అంశాన్ని ప్రస్తావిం చారు. దేశంలో పలుమార్లు వివిధ ఎన్నికలు జరగడం వల్ల పోలింగ్‌పై భారీగా ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇక కోడ్ అమలుతో అభివృద్ధి పనులకు ఆటంకం కలుగుతోంది. వీటికి ఒకే దేశం, ఒకే ఎన్నికనే సరైన పరిష్కారం. ఇది అమల్లోకి వస్తే అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుంది అని కేంద్ర మంత్రి వెల్లడించారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి 370కి పైగా సీట్లలో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# సముద్రపు దొంగల ఆటకట్టించిన భారత్ నేవీ

**న్యూఢిల్లీ, మార్చి 16:** భారత నేవీ మరోసారి సముద్రపు దొంగల ఆటలు సాగనివ్వలేదు. తమ ప్రాంతం ద్వారా ప్రయాణించే నౌకలను దోచుకునేందుకు వారు చేసిన యత్నాలను అడ్డుకుంది. ఈ క్రమంలో భారత బలగాల వైపు పైరెట్లు కాల్పులు జరిపారు. దీనికి సంబంధించిన దృశ్యాలను నౌకాదళం ఎక్స్ వేదికగా షేర్ చేసింది. గత యేడాది డిసెంబర్‌లో ఒక నౌకను సముద్రపు దొంగలు హైజాక్ చేశారు. ఇతర దేశాలనౌకలను దోచుకునేందుకు దానిని ఉపయోగిస్తున్నారని భారత నేవీ గుర్తించింది. ఈ క్రమంలోనే వారున్న ఆ షిప్‌ను అడ్డగించింది. ఆత్మరక్షణ, దోపిడీకి వ్యతిరేకంగా అంతర్జాతీయ చట్టాల ప్రకారం వారిపై చర్యలు తీసుకున్నామని చెప్పింది. ఈ క్రమంలో కొందరు పైరెట్లు ఆ నౌక డెక్‌పైకి వచ్చి కాల్పులకు తెగబడ్డారు. వెంటనే లొంగిపోవాలని, ఎవరైనా పౌరులు బందీలుగా ఉంటే విడిచిపెట్టాలని తాము హెచ్చరించినట్లు పేర్కొంది.

తాము సముద్ర భద్రతకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేసింది. ఇటీవల హిందూ మహాసముద్రంలో సముద్రపు దొంగలు రెచ్చి పోయిన సంగతి తెలిసిందే. బంగ్లాదేశ్ జెండాతో ఉన్న ఓ కార్గో నౌకను హైజాక్ చేశారు. ఈ నౌక హిందూ మహాసముద్రంలో ప్రయాణిస్తుండగా సముద్రపు దొంగలు అందులోకి చొరబడ్డారు. ఆయుధాలతో సిబ్బందిని బెదిరించి నౌకను తమ నియంత్రణలోకి తీసుకున్నారు.



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

17 ఆదివారం, మార్చి 2024



# చిన్నాసెంటర్ కు చేరిన యానాం వెంకన్న రథం

**యానాం మార్చి 16, ప్రభాతవార్త**

యానం నియోజకవర్గం యానాం వెంకటేశ్వరస్వామి వారి కళ్యాణోత్సవాలలో భాగంగా స్వామివారి రథంను స్థానిక బస్ కాంప్లెక్స్ లోని రథం షెడ్ నుంచి చిన్నా సెంటరుకు ట్రాక్టర్ సహాయంతో చేర్చారు. స్వామి వారి రథోత్సవం ఈనెల 22న జరగనుంది. దేవస్థానం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఖండవల్లి రామకృష్ణ, కళ్యాణోత్సవాల కమిటీ ప్రతినిధులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



# "తప్పులనుండి పాఠాలు నేర్చుకొని ఉన్నత శిఖరాలకు ఎదగండి"

## రాజమండ్రి కేంద్ర కారాగారంలో

## వి. సాల్మన్ రాజు, మోటివేషనల్ స్పీకర్ సూచన

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 16, ప్రభాతవార్త**

రాజమండ్రి కేంద్ర కారాగారంలో సూపరింటెండెంట్. ఎస్. రాహుల్ నేతృత్వంలో శనివారం యువకులైన ఖైదీలకు "సామాజిక పరివర్తనా కేంద్రం" (సోషల్ ఇంకుబేషన్ సెంటర్) లో శిక్షణా కార్యక్రమం జరిగింది. జైలు డిప్యూటీ సూపరెంటిండెంట్ ఎం. రాజ కుమార్ అధ్యక్షతన, ప్రముఖ మోటివేషనల్ స్పీకర్, రచయిత మరియు "స్టాండవుట్ లీడర్ షిప్ అకాడమి", బెంగళూర్, ఖైదీలకు మానసిక శిక్షణా కార్యక్రమాన్ని ఇచ్చారు. జరిగిన తప్పులు, నష్టాలు, కోల్పోయిన జీవితాన్ని తలంచుకొంటూ క్రుంగిపోకుండా, తప్పులనుండి పాఠాలు నేర్చుకొని ఉన్నత శిఖరాలకు చేరాలని, మనిషి జీవితం ఎంతో విలువైనదని, ప్రతి ఒక్కరికి ఎంతో శక్తి సామర్థ్యాలు ఉంటాయని, వాటిని సద్వినియోగం చేసుకొని ఉన్నతమైన గౌరవప్రదమైన జీవితాన్ని జీవించడానికి, తమ జీవితాలను విజయాల వైపు మళ్ళించిన పలువురి గాథలను వివరించారు. ఏ వృత్తి లోనైనా నైపుణ్యాన్ని పెంచుకొని చేసే పనిని అద్భుతంగా ఉండేలా చేయాలని, మన అభివృద్ధిని నిరోధించే చెడ్డ స్నేహితులను, మత్తు పదార్థాలను విడిచి, జీవితంను ఉన్నతంగా, ఆనందంగా మార్చుకోవాలని, అందుకోసం దృఢమైన ఆత్మ విశ్వాసంతో ముందుకు వెళ్లాలని సూచించారు. జైలు డిప్యూటీ సూపరెంటిండెంట్ ఎం. రాజ కుమార్ మాట్లాడుతూ జైలు లో ఉండే సమయాన్ని, సానుకూల దృక్పథంతో పరివర్తన చెందాలన్నారు. ఇకమీదట నిష్ణాతులతో 'సోషల్ ఇంక్యుబేషన్' కార్యక్రమాల ద్వారా నిరంతరము జరిగే మానసిక, మనోధైర్య శిక్షణా కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోని తన కుటుంబం గర్వించే విధంగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జైలు వెల్ఫేర్ ఆఫీసర్ ఆర్ శ్రీనివాసరావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.



# భక్తుల సౌకర్యార్థం ప్రసాదం కౌంటర్ ఏర్పాటు

## దేవాదాయ శాఖ మంత్రి కొట్టు - బైపాస్ లో మరొ కౌంటర్ ప్రారంభం

## నాలుగు కోట్లతో నమోనాలయం





**అన్నవరం/ శంఖవరం మార్చి 16 ప్రభాతవార్త**

జాతీయ రహదారిపై ప్రయాణించే భక్తుల సౌకర్యార్థం అన్నవరం బైపాస్ లో ప్రసాదం కౌంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ పేర్కొన్నారు. అన్నవరం బైపాస్ రోడ్ లో సత్య దేవా డిగ్రీ కళాశాలకు సమీపంలో దేవస్థానం నిర్మించిన ప్రసాదం కౌంటర్ ను శనివారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విజయవాడ నుండి వైజాగ్ వైపు వెళ్లే భక్తుల సౌకర్యార్థం గతంలో బైపాస్ రోడ్ లో ప్రసాదం కౌంటర్ నమోనాలయం ఏర్పాటు చేయడం జరిగిందని, దీనితో ఆ ప్రాంతం అభివృద్ధి చెందిందని, ఈ విధంగా వైజాగ్ నుండి విజయవాడ వెళ్లే భక్తులు ప్రసాదం కోసం రోడ్డు దాటి వెళ్లడం వల్ల పలు ప్రమాదాలు సంభవించడం జరుగుతున్నాయని వీటిని దృష్టిలో పెట్టుకుని మరో కౌంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నాలుగుకోట్లతో స్వామివారి నమూనా ఆలయం, ఆలయంలో స్వామి వారి రాతి విగ్రహం ఏర్పాటు, ఆలయంలో భక్తులు దర్శనానికై పురోహితులు, స్వామివారి నైవేద్యానికై నివేదనాశాల, మరుగుదొడ్లు పిల్లలకు పార్కు, పలు షాపులు నిర్మించడం జరుగుతుందని , కొండపైకి వచ్చి స్వామివారిని దర్శించుకోలేని భక్తులు, నమూనా ఆలయం వద్ద స్వామివారిని దర్శించుకునేందుకు ఆధ్యాత్మిక వాతావరణం కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. వాహనాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సుమారు 30 వాహనాలు నిలిపే విధంగా పార్కింగ్ స్థలం కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం నమూనాలయ నిర్మాణ పనులు పరిశీలించారు. ప్రారంభానికి విచ్చేసిన మంత్రికి ఆలయ మర్యాదలతో దేవస్థానం కార్యనిర్వాహణాధికారి రామచంద్ర మోహన్, చైర్మన్ రోహితులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్లు కృష్ణారావు, సుబ్రమణ్యం, లక్ష్మీనారాయణ, ఇంజనీరింగ్ విభాగం అధికారులు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పిఠాపురం వర్మ కు యం.యల్. సి తథ్యం

## -చంద్రబాబు భరోసా -పవన్ కళ్యాణ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తా

## -పిఠాపురం టిడిపి ఇన్చార్జి వర్మ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ఇంచార్జ్ మార్చి 16, (ప్రభాతవార్త) :**

తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి అధికారం చేపట్టగానే మొట్టమొదటి జాబితాలో ఎమ్మెల్సీ కోటా లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిఠాపురం మాజీ శాసనసభ్యులు ఎస్వీఎస్ఎన్ వర్మ ను ఎమ్మెల్సీ పదవితో ఉన్నతంగా గౌరవిస్తానని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భరోసా ఇచ్చారు.జనసేన అధినేత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పిఠాపురం నుంచి పోటీ చేస్తున్నట్లు ప్రకటించడంతో ఒక్కసారిగా టిడిపి జనసేన పొత్తులో గందరగోళ వాతావరణానికి దారితీసింది.దాంతో అప్పటివరకు కష్టాలలో ఇబ్బందుల్లో ఉన్న తెలుగుదేశం పార్టీని కంటికి రెప్పలా కాపాడిన మాజీ శాసనసభ్యులు ఎస్వీఎస్ఎన్ వర్మ అభిమానులు నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేసి పార్టీ నుండి వీడెందుకు సిద్ధమయ్యారు. పరిస్థితిని గమనించిన అధిష్టానం హుటాహుటిన వర్మను హైదరాబాదుకు పిలిపించి చంద్రబాబు చర్చలు జరిపారు. అప్పటివరకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ భీమవరం నియోజకవర్గం నుండి పోటీ అనుకున్నామని పిఠాపురం కాదని చంద్రబాబు చెప్పుకొచ్చారు. పవన్ కళ్యాణ్ పిఠాపురం నుండి పోటీని ప్రకటించగానే స్థానికంగా కార్యకర్తలకు నాయకులకు పార్టీని కాపాడుకొచ్చిన వర్మకు ఇబ్బంది ఉంటుందని దాన్ని కాదననని తప్పనిసరి పరిస్థితుల్లో పొత్తు ధర్మం పాటించాలని టిడిపి శ్రేణులకు చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. పిఠాపురం నియోజకవర్గంలో పోటీ చేసి ఎమ్మెల్యే అయినా అవ్వకపోయినా పోటీ లేకుండా అధికారంలోకి రాగానే తొలి జాబితాలో ఎమ్మెల్సీ కోటాలో వర్మకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవంగా సత్కరించడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు ఎమ్మెల్యే వర్మ రానున్న రోజుల్లో ఎమ్మెల్సీ వర్మ కానున్నారని చంద్రబాబు తెలిపారు. అదేవిధంగా అభివృద్ధి దిశలో క్షత్రియ సామాజిక వర్గానికి ప్రత్యేక కార్యాచరణ జరుగుతుందని అందులో వర్మకు తొలి ప్రాధాన్యత ఉంటుందన్నారు.రాష్ట్ర భవిష్యత్తు కోసం వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు వర్మ పై ఉన్న అభిమానాన్ని పవన్ కళ్యాణ్ పై చూపించి పిఠాపురంలో పవన్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. పవన్ కళ్యాణ్ గత ఎన్నికల్లో ఎన్డీఏ అధికారంలోకి రావాలి అని పోటీ చేయకుండా పవన్ కళ్యాణ్ మద్దతు ఇచ్చిన వ్యక్తి. పిఠాపురం నియోజకవర్గంలో టిడిపి కార్యకర్తలు వర్మ పోటీ చేస్తే ఎలా కష్టపడతారో అలాగే పవన్ కళ్యాణ్ కి ఎన్నికల్లో కష్టపడి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చంద్రబాబు తెలిపారు.వర్మ మాట్లాడుతూ పొత్తు ధర్మాన్ని అనుసరించి స్థానిక నేతలతో కలిసి పవన్ కళ్యాణ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తానని తెలిపారు.



# అమరజీవి పొట్టి శ్రీరాములు నివాళులు అర్పిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ మాధవీలత

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , మార్చి 16 ప్రభాతవార్త**

భాషా ప్రయుక్త రాష్ట్రాల కొరకు ప్రాణాలర్పించిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములని జిల్లా కలెక్టర్ డాక్టర్ కే మాధవీలత పేర్కొన్నారు. శనివారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కలెక్టర్ డాక్టర్ మాధవీ లత డిఆర్ఓ జి. నరసింహులు జిల్లా అధికారులతో కలిసి శ్రీ పొట్టి శ్రీరాములు 124వ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలు లేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా కలెక్టర్ డా. మాధవీలత మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాల కొరకు ప్రాణాలు అర్పించిన మహనీయులు పొట్టి శ్రీరాములన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యాలు చేరుకోవడానికి పట్టుదలతో ఉద్యమించారన్నారు. స్వాతంత్రం అనంతరం ప్రత్యేక రాష్ట్రం కావాలంటూ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారని వివరించారు. జాతి అభివృద్ధిని కాంక్షిస్తూ భాష ప్రయుక్త రాష్ట్రాలు ఉండాలని అవిశ్రాంత ఉద్యమం చేశారన్నారు. తెలుగు ప్రజల మనోభావాలు కాపాడటానికే ఆయన నడిపిన ఉద్యమాలు చరిత్రలో నిలిచాయన్నారు. అలాంటి గొప్ప నాయకుల జయంతి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం శుభపరిణామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి నరసింహులు , జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీ శ్రేణుల్లో ఉత్సాహం

## తోట త్రిమూర్తులు కే మండపేట వైసీపీ సీటు...

**ఉమ్మడితూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 16 ప్రభాతవార్త**

వైఎస్సార్సీపీ అభ్యర్థుల ప్రకటన శనివారం విడుదలైన నేపథ్యంలో మండపేట నియోజకవర్గ వ్యాప్తంగా వైసీపీ శ్రేణులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. అధికార వైసీపీ మండపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా తోట త్రిమూర్తులు పేరు ముఖ్యమంత్రి జగన్ ఇడుపులపాయలో ప్రకటించారు. మొదటినుంచి అభ్యర్థి ఆయనే అన్న విషయం అందరికీ తెలిసిందే. అధికారిక ప్రకటన విడుదల కావడం లాంచనమైంది. ఈ నేపథ్యంలో వైసీపీ టౌన్ ప్రెసిడెంట్ ముమ్మిడివరపు బాపిరాజు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు. కలువపువ్వు సెంటర్ వద్ద పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి మిఠాయిలు పంచారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కలువ పువ్వు సెంటర్ నుంచి పెద్ద కాలువ వరకు బైక్ ర్యాలీ చేపట్టి అక్కడ నుంచి వైసీపీ కార్యాలయానికి చేరుకున్నారు. విజయలక్ష్మి నగర్ నుంచి కలువపువ్వు సెంటర్, కేపీ రోడ్డు మీదుగా మారేడుబాక వరకు ఆనందోత్సాహాలతో బైక్ ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండపేట అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పేరును సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎప్పుడో ప్రకటించారని పేర్కొన్నారు. విడుదలైన వైసీపీ అభ్యర్థుల జాబితాలో ఆయన పేరును మరోసారి ప్రకటించారన్నారు. మండపేట నియోజకవర్గంలో ఆయనను అఖండ మెజారిటీతో గెలిపించు కుంటామని ధీమా వ్యక్తంచేశారు. ఇప్పటికే నియోజక వర్గంలోని అన్ని వర్గాల ప్రజల్లోను ఆయన విశేషమైన ఆదరణ కలిగి ఉన్నారన్నారు. ప్రజల సమస్యల పట్ల, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరవేయడంలోను తనదైన ముద్ర వేసుకున్నారని అన్నారు. ప్రజాసేవే పరమావధిగా భావించిన ఎమ్మెల్సీ తోట 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కారం చేస్తున్నారన్నారు. నియోజక వర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి బాట పట్టడంలో స్థానిక ప్రజా ప్రతినిధులకు సహాయ సహకారాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల కోసం పనిచేసే నాయకుడు తోట త్రిమూర్తులు అవసరం నియోజక వర్గానికి ఎంతో ఉందన్నారు. ఈ ఎన్నికల్లో ఎమ్మెల్సీ తోటను భారీ మెజారిటీతో గెలిపించుకుని సీఎం జగన్ కు కానుకగా ఇచ్చి, రెండోసారి అధికారం చేపట్ట బోయే వైసీపీ ప్రభుత్వంలో ఆయనను ఉప ముఖ్యమంత్రి గా చేసు కుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ విప్ పోతంశెట్టి వరప్రసాద్, కౌన్సిలర్ లు పిల్లి శ్రీనివాస్, గ్రంధి శ్రీనివాస్, మెండు బాపిరాజు, మారిశెట్టి సత్యనారాయణ, మొండి భవాని, నీలం దుర్గమ్మ, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు మీగడ శ్రీనివాస్, షేక్ అలీఖాన్ బాబా, మారేడుబాక సర్పంచ్ మట్టపర్తి గోవిందరాజు,పట్టణ కాపు సంఘం అధ్యక్షులు జిన్నూరి సాయిబాబా, అన్యం ప్రసాద్, సీతిని సూరిబాబు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# గురు మాతాజీ తృతీయ వార్షికారాధన..

## 25 మంది గురువులకు పాదపూజ..

**అంబాజీపేట,మార్చి 16, ప్రభాతవార్త..**

భాగవత కృష్ణ దేశిక శాఖా వత్తుల భీంపల్లి గిడ్డయాగల పరంపర నర్సమాంబ సమేత పూర్ణ గురు నిజానంద గని రాజార్యుల శిష్యరత్నం శ్రీగురుసేవా విశిష్ట విమలాంభ వీరవరపు సుబ్బాయమ్మ గురు మాతాజీ తృతీయవార్షికారాధనా పూజా కార్యక్రమాన్ని అంబాజీపేట శివారు కుమ్మరిపాలెంలో ఆదుర్తి నారాయణమూర్తి స్వగృహం వద్ద శనివారం ఘనంగా నిర్వహించారు. కాకినాడ జిల్లా తొండంగి మండలం పైడికొండల గురు ఆశ్రమం శ్రీ శివరామ దీక్షితుల అచల గురు సంప్రదాయంగా పూజా కార్యక్రమం, 25 మంది గురువులకు పాద పూజ చేశారు. అంబాజీపేట మండలం మాచవరం పంచాయతీ పరిధిలోని కుమ్మరపాలెంకు చెందిన గురు మాతాజీ విశాఖపట్నం పైడికొండగ్రామంలో ఉన్న శ్రీ శివరామ దీక్షితులు పీఠంలో చిన్న తనం నుండి ఆధ్యాత్మిక చింతనలోనేఉంటూ రాష్ట్ర నలుమూలల పర్యటించి ఎంతో మంది శిష్యులను, భక్తులనుసంపాదించుకున్నారని అమ్మ వారి కుటుంబ సభ్యులు, శిష్యబృందం తెలిపారు. సుమారు 50 ఏళ్లుగా గురుపూజ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అనకాపల్లి, పైడికొండ, పెదరామ భద్రపురం, చిన్నయ్యపాలెం,పాలతేరు, మంగవరం, ముంగండ, గెద్దపాలెం లకు చెందిన గురు మాతాజీ శిష్య గురు మాతాజీ తృతీయ వార్షికారాదన పూజా కార్యక్రమంలో



పాల్గొన్నారు.అనంతరం భారీ అన్నసమారాధన నిర్వహించారు.తొలుత మాతాజీ చిత్రపటం వద్దప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో గురు సేవా విశిష్ట మంగతాయారమ్మ మాతాజీ, బ్రహ్మానంద గట్టిం సత్యనారాయణ,నిజానంద తాడి సూరిమూర్తి, నిశ్చలానంద కోలా అప్పారావు, దయానంద గొల్లపల్లి నాగేశ్వరరావు, నిర్గుణానంద వీసం ఆదినారాయణ, నిష్కల్మషాంబ లోక, సుగుణాంబ కోలా లక్ష్మి, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ చే పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు.

**ఆత్రేయపురం, మార్చి 16( ప్రభాతవార్త )**

ఆత్రేయపురం లో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు నిర్వహించారు. స్థానిక వల్లి దేవసేన సమేత శ్రీ సంతాన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ కళ్యాణ మండపం వద్ద గల అమరజీవి పొట్టి శ్రీరాములు, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి వాసవి క్లబ్ సభ్యులు నివాళులర్పించారు. ప్రజలకు స్వీట్లు పంచా రు.అలాగే వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆదేశాల మేరకు ఉచ్చిలి కాలువ రేవు కనకదుర్గమ్మ వారి గుడి వద్దా చలివేంద్రం ఏర్పాటు చేసి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో అధ్యక్షులు పట్నాల నాగరాజు, వెచ్చ నాగ వెంకట సుబ్రహ్మణ్యం, కోశాధికారి శ్రీకాకుళపు సత్యనారాయణ, జోన్ చైర్మన్ పేరూరి నాగేశ్వరరావు, సంఘ ప్రముఖులు వెచ్చా గోపాలకృష్ణమూర్తి, పులవర్తి సతీష్, అద్దేపల్లి సుబ్రహ్మణ్యేశ్వర రావు, బచ్చు శివ, వెచ్చ గోపాలం, కేదార్శెట్టి కాశీ విశ్వనాథం పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# వైసీపీ అభ్యర్థుల ప్రకటన.

## పట్టునిలుపుకున్న విశ్వరూప్

**అమలాపురం,మార్చి16,ప్రభాతవార్త**

వైఎస్సార్ సీపీ అమలాపురం అసెంబ్లీ అభ్యర్థిగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ ను అధిష్టానం ఖరారు చేసింది.దీంతో అదిష్టానం వద్ద మంత్రి తన సత్తాను చాటుకున్నట్టైంది. ప్రస్తుత సిట్టింగ్ గా ఉన్న నియోజవర్గం నుంచి ఆసమ్మతి వాదులు చేసిన ఆరోపణలు ఏమాత్రం బేఖాతరు చేస్తూ అధిష్టానం వద్ద తన పట్టును నిలుపుకున్నారు.జిల్లాలో వైసిపి అభ్యర్థుల కు సంబంధించి పార్లమెంట్ అభ్యర్థిగా రాజోలు సిటింగ్ ఎమ్మెల్యే రాపాక వరప్రసాద్ ను ప్రకటించారు. ముమ్మిడివరం నియోజకవర్గానికి సీటింగ్ ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్,కొత్తపేటకు చిర్ల జగ్గిరెడ్డి లను ఖరారు చేశారు. ఇన్చార్జిగా ఉన్న జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణు గోపాలరావును , రాజోలుకు మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు, మండపేటకు ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, రామచంద్రపురం కి పిల్లి సూర్య ప్రకాష్ ను అభ్యర్థులు గా వైసిపి ప్రకటించింది.దీంతో అమలాపురం, ముమ్మిడివరం, కొత్తపేట నియోజకవర్గాలకు సిటింగులకు అవకాశం కల్పించింది. అదేవిధంగా పార్లమెంటుకు పోటీ చేయడం పట్ల కొంత అసంతృప్తితోఉన్న రాపాక వరప్రసాద్ ని అధిష్టానం ఖరారు చేయడంతో సిట్టింగ్ ఎంపీ చింతా అనురాధకు, పి గన్నవరం సిటీ ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబులకు జలక్కిచ్చింది. మంత్రి విశ్వరూప్ తనయుడు శ్రీకాంత్ తో పాటు పలువురు అమలాపురం అసెంబ్లీకి ఆశించినా అధిష్టానం వాటిని పరిగణనలోకి తీసుకోకుండా మంత్రి విశ్వరూప్ నకు నియోజకవర్గంలో బలమైన నేతగా మొగ్గుచూపినట్లు తెలుస్తోంది. దీనికి తోడు పార్లమెంట్ తో పాటు మూడు అసెంబ్లీ సెగ్మెంట్లు ఎస్సీ రిజర్వుడు స్థానాలు కాక వీటి వీటిలో మంత్రి విశ్వరూప్ ప్రాతినిధ్యం వహిస్తున్న అమలాపురం మినహా మిగిలిన అసెంబ్లీ పి గన్నవరం రాజోలు సిగ్మెంట్లతో పాటు పార్లమెంటు సిగ్మెంట్ కూడా కొత్త అభ్యర్థిని అభ్యర్థులు మార్పులు చేర్పులు శ్రీకారం చుట్టింది.తన సొంత సామాజికవర్గం తోపాటు ఇతర వర్గాలలోను విశ్వరూప్ కి బలమైన ఓటుబ్యాంకు ఉంది.పరిశీలనలో సైతం ఇదే విషయం నిర్ధారణ కావడంతో మంత్రి విశ్వరూప్ టికెట్టు ఖరారు చేసినట్లు తెలుస్తోంది. అయితే ప్రత్యర్థి కూటమికి చెందిన అభ్యర్థి ఏ పార్టీ పోటీ చేస్తుందో ఇంకా తేలవలసి ఉంది.అలాగే కూటమిలో అమలాపురం, పి గన్నవరం అసెంబ్లీల తో పాటు అమలాపురం పార్లమెంటుకు అభ్యర్థిని కూడా ఆ పార్టీలు ప్రకటించాల్సిన పరిస్థితి ఉంది. దీంతో జిల్లాలో అభ్యర్థుల ప్రకటనలతో వైసిపి ముందంజలో ఉన్నట్టైంది.దీంతో అభ్యర్థులు తమ ప్రచారాలకు పదును పెడుతున్నారు.



# సివి రామన్ కి బెస్ట్ అవార్డు

**అమలాపురం,మార్చి16,ప్రభాతవార్త**

అంతర్జాతీయస్థాయి ఒలింపియాడ్ ఫౌండేషన్ అయినటువంటి సుచిర్ ఇండియా ఫౌండేషన్ వారు సర్ సివి రామన్ స్కూల్ ను 2024 బెస్ట్ స్కూల్ గా ఎంపిక చేయడం జరిగింది. ఈ సంస్థ వారు నిర్వహించిన ఒలింపియాడ్ ఎగ్జామినేషన్స్ లో సర్ సివి రామన్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి ప్రధమ స్థానాలను కైవసం చేసు కోవడంతో ఆంధ్రప్రదేశ్ లో సివి రామన్ స్కూల్ కు బెస్ట్ స్కూల్ అవార్డును ప్రకటించడం జరిగింది. సర్ సి.వి. రామన్ విద్యార్థిని కత్తుల సౌమ్య యంగ్ జీనియస్ అవార్డును గెలుచుకున్నది. స్టేట్ సెకండ్ థర్డ్ అవార్డులను బి.దృతి ,ఏ నరసింహ గెలుచుకున్నారు .ఏప్రిల్ 4న హైదరాబాదు సత్య సాయి నిగ మగమం ఆడిటోరియంలో బెస్ట్ స్కూల్ అవార్డును స్కూల్ డైరెక్టర్ ఆర్ వేణుగోపాలరావు కి అందజేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలియజేశారు.

# గ్రామాల అభివృద్ధి టిడిపి తోనే సాధ్యం యనమల దివ్య

**తొండంగి /శంకవరం మార్చి 16 ప్రభాత వార్త**

గ్రామాల అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి ప్రతి గ్రామం ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలంటే తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని తుని టిడిపి అభ్యర్థి యనమల దివ్య పేర్కొన్నారు. తొండంగి మండలంలోని బెండపూడి తమ్మయ్యపేట గ్రామాల్లో భవిష్యత్తు గ్యారెంటీ బాబు షూరిటీ లో భాగంగా మీ ఇంటికి మీ దివ్య కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన దివ్యకు విజయ భాజాలు మోగిస్తూ.... యనమల బిడ్డను మా ఇంటి ఆడపడుచంటూమహిళలు.. మంగళహారతులు పట్టి, పిలిస్తే పలికే ప్రజా బాంధవి యనమల దివ్య నుదుటన విజయ తిలకం దిద్ది తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు .వైకాపా పాలనలో బెండపూడి కాలనీ వాసుల ప్రజా అవసరాలు కానరాలేదని, మురికి కాల్వలు,మట్టిరోడ్లు మధ్య ఆవాసం ఉంటున్న ప్రజలు తమ సమస్యలను దివ్య దృష్టికి తీసుకొచ్చారు.ప్రజాసమస్యలపై స్పందించిన యనమల దివ్య, రాబోయేది టిడిపి బిజెపి జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, బెండపూడిలోని మారుమూలవీధుల మౌలిక సదుపాయాలు కల్పించి గ్రామాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు.. తెలుగుదేశం సూపర్ సిక్స్ పథకాలను వివరించిన ఉమ్మడి అభ్యర్థి కరపత్రాలను అందజేశారు.ఈకార్యక్రమంలో జిల్లా తెలుగు యువత అధ్యక్షులు యనమల శివరామకృష్ణ మండల పార్టీ అధ్యక్షులు చొక్కా అప్పారావు మాజీ సర్పంచ్ సాధనాల నూకరాజు, మాజీ వైస్ ప్రెసిడెంట్ బూసాల శ్రీనివాసరావు, టిడిపి నాయకులు పాలచర్ల ఎర్రబ్బు, పాలచర్ల బాబురావు, పాలచర్ల డాక్టర్ బాబు, గొర్రిపల్లి రమేష్, తూరుబిల్లి బాబ్జి, బూసాల నాగ సత్యనారాయణ, జనసేన నాయకులు సోమిరెడ్డి వీర్రాజు నాయుడు, కోరుకొండ శివ, బూసాల మణిబాబు, బూసాల ప్రవీణ్, గజ్జి దాసు తదితరు పాల్గొన్నారు



# కొత్తపేట అసెంబ్లీ బరిలో ఐదోసారి

## వైసీపీ అభ్యర్థిగా చిర్ల జగ్గిరెడ్డి - టికెట్ ఖరారు చేసిన సిఎం జగన్

**రావులపాలెం, మార్చి 16, (ప్రభాతవార్త) :**

కొత్తపేట వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి పేరును ఆ పార్టీ అధిష్టానం శనివారం ప్రకటించింది. రావులపాలెం మండలం గోపాలపురం గ్రామానికి చెందిన జగ్గిరెడ్డి తన తండ్రి, దివంగత మాజీ ఎమ్మెల్యే చిర్ల సోమసుందరరెడ్డి అడుగుజాడల్లో నడిచి రాజకీయ రంగ ప్రవేశం చేసారు. 2001 రావులపాలెం జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి విజయం సాధించారు. నియోజకవర్గంలో సోమసుందరరెడ్డి కుటుంబానికి ప్రత్యేక ఓటు బ్యాంకు ఉండడం, ఆయన ఓటు బ్యాంకు, ఆయన అనుచరగణం తనయుడు జగ్గిరెడ్డి వెంట నడవడంతో రాజకీయంగా బలపడ్డారు. అనంతరం జరిగిన 2004 అసెంబ్లీ ఎన్నికల్లో కొత్తపేట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అయితే 2009 ఎన్నికల్లో ప్రజారాజ్యం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన బండారు సత్యానందరావు చేతిలో ఓటమి చెందారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మరణానంతరం చోటు చేసుకున్న రాజకీయ పరిణామాల్లో ఆయన కుమారుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో 2011లో చేరారు. 2014, 2019 ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థిగా రంగంలోకి దిగి వరుస విజయాలు సాధించారు. పోటీ చేసిన నాలుగు సార్లలో మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందడం, ఈ నాలుగు సార్లు ఆయన సమీప ప్రత్యర్థి బండారు సత్యానందరావు కావడం విశేషం. ప్రస్తుత ఎన్నికల్లో మళ్ళీ అదే ప్రత్యర్థితో ఐదోసారి జగ్గిరెడ్డి బరిలోకి దిగుతున్నారు. నియోజకవర్గంలో రెడ్డి సామాజికవర్గానికి చెందిన ఓట్లు కేవలం 12 వేలు మాత్రమే ఉన్నా అన్ని వర్గాల్లో చిర్ల కుటుంబంపై ఉన్న అభిమానం జగ్గిరెడ్డి విజయానికి దోహదం చేస్తూ వచ్చింది. ఈసారి ఎన్నికలు ఆయనకు ఎలాంటి ఫలితం ఇస్తాయో మరో రెండు నెలల్లో తేలనుంది.

రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబం:

జగ్గిరెడ్డిది ఎంతోకాలంగా రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబం. ఆయన తాత స్వర్గీయ చిర్ల జగ్గిరెడ్డి

1957, 1958 సంవత్సరాల్లో కొత్తపేట సమితికి అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. అలాగే తండ్రి దివంగత చిర్ల సోమసుందరరెడ్డి 1983లో టీడీపీ తరపున, 1989లో కాంగ్రెస్ పార్టీ తరపున కొత్తపేట ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. చిర్ల జగ్గిరెడ్డి 26 నవంబర్ 1974లో జన్మించారు. బెంగుళూరులోని న్యూ పోర్ట్ యూనివర్సిటీలో ఎంబీఏ పూర్తి చేసారు. తల్లిదండ్రులు చిర్ల సోమసుందర రెడ్డి, రాధాదేవి. ఆయన సతీమణి లావణ్య. కుమారుడు సోమసుందరరెడ్డి, కుమార్తె శ్రీనిధి రెడ్డి.



# వైభవంగాశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి రెండో రోజు బ్రహ్మోత్సవాలు.


- ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు హాజరు.

**ఆత్రేయపురం, మార్చి 16( ప్రభాతవార్త)**

ఆత్రేయపురంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి నవమి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా రెండో రోజు పండగ వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తన అనుచరులతో పాల్గొన్నారు. ఈయనకు ఆలయ మర్యాదలతో ఆలయ వ్యవస్థాపక చైర్మన్ పాతపాటి వెంకట సత్యనారాయణ రాజు( రమణ రాజు)రాజ్యలక్ష్మి దంపతులు, సోదరులు రామాంజనేయ రాజు దంపతులు స్వాగతం పలికి, స్వామిని



దర్శించిన అనంతరం తీర్థ ప్రసాదాలు ఆశీస్సులు స్వామి వారి ఫోటో అందజేసి ఘనంగా సత్కరించారు. శ్రీ బండారు వెంట మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు ( గబ్బర్ సింగ్ ) సోదరులు, లొల్ల సర్పంచ్ కాయల జగన్నాథం, ప్రముఖులు ఉన్నారు. కాగా జగత్ కళ్యాణార్థం స్వామి వారి కళ్యాణోత్సవాన్ని ఆగమ శాస్త్రానుసారం శ్రీమాన్ ఖండవల్లి సూర్యనారాయణ ఆచార్యులు ఆలయ ప్రధాన అర్చకులు వాడపల్లి పవన్ దీక్షితులు, వేద పండితుల బృందం సభ్యులు కన్నుల పండుగ నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవంలో పెద్ద సంఖ్యలో దంపతులు, మహిళలు, భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. రాత్రి వైభవంగా హనుమత్ వాహనంపై స్వామివారి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఏపీ ట్రాన్స్కో డి ఈ ఎం రవి కుమార్, ఏఈ బాపిరాజు, సిబ్బంది వెంకట్ తదితరులు పాల్గొన్నారు.




# కోనసీమ తిరుమల వాడపల్లి వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు, ఆదాయం 32 లక్షలు.

- ఆలయ ఈవో బిహెచ్ విఎస్ఎన్ రాజకుమార్.

**ఆత్రేయపురం, మార్చి 16( ప్రభాత వార్త )**



కోనసీమ తిరుమల గా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనానికి శనివారం పెద్ద సంఖ్యలో భక్తులు పోటెత్తారు. కాగా ఈ ఒక్క రోజే స్వామివారికి 32 లక్షల 57 వేల 853 రూపాయలకు పైగా ఆదాయం లభించినట్లు ఆలయ ఈవో బిహెచ్ వి ఎస్ఎన్ కిషోర్ కుమార్ తెలిపారు. ఆలయంలో స్వామివారి శిఖరాల ను బిందెలు ఏర్పాటు చేయడానికి శాస్త్రవేత్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి భక్తులు వివిధ మార్గాల ద్వారా కాలినడకన సైతం వాడపల్లి గ్రామానికి చేరుకొని గౌతమీ గోదావరి నదిలో స్నానాలు ఆచరించి క్యూలైన్లో నిలబడి స్వామిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు కు సహకరించారు. ప్రత్యేక పూజలు లో టీటీడీ వేద పండితులుఖం దవల్లి రాజేశ్వర వరప్రసాదాచార్యులు పర్యవేక్షణలో వేద పండితులు, ఆలయ అర్చకులు నిర్వహించారు. ప్రముఖ వైయస్ఆర్సీపీ నేత మేడపాటి శ్రీనివాస్ రెడ్డి ( ఎం ఎస్ ఆర్) దంపతులు, ఆలయ ఈవో రాజకుమార్ దంపతులు, కమిటీ సభ్యులు పి.సురేష్ వర్మ దంపతులు పాల్గొన్నారు. భక్తులకు వసతుల కల్పనకు, ఉచిత అన్న ప్రసాదాలు తీర్థప్రసాదాలు పంపిణీకి ఆలయ పర్యవేక్షకులు రాపాక శ్రీనివాస్, శ్రీదేవి, సిబ్బంది రామానుజన్, ఆలయ కమిటీ సభ్యులు మెర్ల వెంకటేశ్వరరావు, రొట్టె రాజేశ్వరి రాజబాబు, మన్యం సూర్యకుమారి భాను, కే శారదాంబ శ్రీనివాస్,ఏపు గంటి కనకారావు, శనగన సత్యనారాయణ, వాడపల్లి వెంకట సత్య సాయి, ఆలయ అర్చకులు సిబ్బంది సహకరించారు. కొత్తపేట డిఎస్పి కెవి రమణ, సిఐ రామకుమార్ ల పర్యవేక్షణలో స్థానిక ఎస్సై ఎస్ శ్రీనివాసు, ఆలయ ఆవరణలో శాంతిభద్రతల అదుపు చేసి, వాడపల్లిలో ట్రాఫిక్ ను నియంత్రించారు.



# దేశవ్యాప్తంగా మోగిన ఎన్నికల నగారా

## పుదుచ్చేరి లోక్ సభ స్థానానికి ఏప్రిల్ 19నఎన్నికలు

**యానాం మార్చి16, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి ఏకైక లోక్ సభ స్థానానికి మొదటిదశలో ఏప్రిల్ 19న పోలింగ్ జరిగనుంది. ఈనెల 20న నోటిఫికేషన్, నామినేషన్లు దాఖలు చేయడానికి ఆఖరు తేదీ 27, అభ్యర్థుల నామినేషన్ల స్క్రూటీనీ 28, నామినేషన్ల ఉపసంహరణ 30, ఏప్రిల్ 19 న పోలింగ్ నిర్వహించనున్నారు. జూన్ 4న కౌంటింగ్ జరగనుంది. ఈ మేరకు శనివారం పుదుచ్చేరి ఎన్నికల అధికారి ఒక ప్రకటన విడుదల చేశారు.ఎన్నికల నగారా మ్రోగడంతో ఎన్నికల కోడ్ అమలలోకి వచ్చింది. 24 గంటలు లోగా ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ప్లెక్సీలు బ్యానర్లు తొలగించాలని ఆదేశించారు

# 38 లక్షల మండల ప్రజా పరిషత్ నిధులతో మండలంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన. ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు

**గోకవరం మార్చి 16.ప్రభాత వార్త**

గోకవరం మండలంలోని వివిధ గ్రామాల్లో 38 లక్షల రూపాయల మండల పరిషత్ నిధులతో వివిధ అభివృద్ధి పనులకు శనివారం శంకుస్థాపన చేసినట్లు ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు తెలిపారు. జగ్గంపేట వైకాపా ఇన్చార్జ్ మాజీ మంత్రి తోట నరసింహం ఆదేశాల మేరకు మండలంలోని గోకవరంలో ముస్లిం కాలనీలో ఆరు లక్షల వ్యయంతో రెండు సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా గోకవరంలోని బ్రహ్మల కాలనీలో పది లక్షల రూపాయలు వ్యయముతో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. గోకవరంలో 8 లక్షల రూపాయలు వ్యయముతో ఎస్సీ స్మశానవాటికు ఫినిషింగ్ మరియు గేట్లు పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా రంప ఎర్రంపాలెం , పెంటపల్లి గ్రామంలో ఆరు లక్షల రూపాయలు వేయంతో మూడు హ్యాండ్ బోర్లు, డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది అన్నారు. గుమ్మలదొడ్డి గ్రామంలో ఆరు లక్షల రూపాయలు వ్యయముతో స్మశాన వాటికి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు, సొసైటీ చైర్ పర్సన్ దాసరి చినబాబు, వైకాపా మండల కన్వీనర్ పాటి రాంబాబు, రాష్ట్ర క్రిస్టియన్ కార్పొరేషన్ డైరెక్టర్ వరసాల కుమారి, వరసాల ప్రసాదు, సర్పంచ్ కొమరం శ్రావణి, సర్పంచ్ బాదంపూడి హర్షిత, కర్రి సురారెడ్డి, నరాల శెట్టి నరసయ్య, సుంకర రమణ, ఆలీషా, తోలేటి రమ్య శ్రీ ప్రసాద్, మాజీ ఎంపీటీసీ బుజ్జి, వైకాపా టౌన్ కన్వీనర్ వీర్ల వెంకటేశ్వర్లు, మందపాటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి..

**అంబాజీపేట, మార్చి 16, ప్రభాతవార్త..**

ఆంధ్ర రాష్ట్రం అవతరణ కోసం ఆమరణనిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు 123వ జయంతిని అంబాజీపేట శాఖా గ్రంథాలయంలో గ్రంథ పాలకులు జి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.తొలుత పొట్టి శ్రీరాముల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ తో పాటు ఆర్టిఐ కార్యకర్త వీరిన గోపాలం లు మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం 1952లో అక్టోబర్ 19 నుండి డిసెంబర్ 15 వరకు 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి డిసెంబర్ 16న ఆంధ్ర రాష్ట్రం కోసం తన ప్రాణాన్ని బలిదానం చేసిన పొట్టి శ్రీరాములు ఆంధ్ర ప్రజల హృదయాలలో స్థిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. 2008 మే 22 నెల్లూరు జిల్లాను శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా నామకరణం చేసి ఆయన పేరు శాశ్వతంగా నిలిచిపోయేలా అప్పటి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేసిందన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు ఇప్పటి తరానికి ఎంతో ఆదర్శనీయులన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.




# గోకవరం మండలంలో పోలీసు కవాతు

**గోకవరం మర్చి 16ప్రభాత వార్త**

రానున్న సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో గోకవరం ఎస్సై కె నాగరాజు ఆధ్వర్యంలో సిఎపిఎఫ్ (సెంట్రల్ ఆర్మీడ్ పోలీస్ ఫోర్స్) బలగాలతో గోకవరంలోను, పరిసర గ్రామాలలో పోలీసు కవాతును నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై నాగరాజు మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛగా, స్వచ్ఛందంగా తమ ఓటు హక్కు వినిగించుకోవచ్చని ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించడానికి పోలీస్ వ్యవస్థ సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు.ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా,తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవచ్చునని, ప్రజలకు పోలిస్ వ్యవస్థ అండగా ఉందనే భరోసా కల్పించడమే ఈ కావాతు యొక్క ముఖ్య ఉద్దేశమని ఎస్సై నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి ఐ పాల్గొన్నారు



# ఎంపి గెలుపుకు కృషి చేయండి

## కాంగ్రెస్ క్యాడర్ కు పిలుపునిచ్చిన పుదుచ్చేరి సీఎల్పీ లీడర్ వైద్యనాథన్

**యానం మార్చి 16, ప్రభాతవార్త:**

యానాం నియోజకవర్గం యానాం కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో ఏకైక ఎంపీ స్థానానికి జరగనున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో పుదుచ్చేరి కాంగ్రెస్ పార్టీ సీఎల్పీ లీడర్ వైద్యనాథన్ శనివారం యానంలో పర్యటించారు. ఈ సందర్భంగా వైద్యనాథన్ కు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సత్య పెరుమాళ్ళు యానం పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జ్ మల్లాడి సత్యనారాయణ (సత్తిబాబు) సామర్లకోట రైల్వే స్టేషన్లో ఘన స్వాగతం పలికారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో భారీ ర్యాలీగా యానం చేరుకుని పాత బస్టాండ్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం యానం బైపాస్ లో ఉన్న జీవీఎస్ హోటల్లో యానం కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యనాథన్ మాట్లాడుతూ లోక్సభ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల నుండి విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అర్ధాని దినేష్, కాటం శెట్టి వెంకట రామమూర్తి, విల్లా చిన్ని ,దవులూరి పతి, మల్లాడి బిరస్వామి, రాము రాజు ,దున్న చక్రవర్తి,లంక బంగారం,మున్నా, గణేష్, ప్రసాద్ అత్యధిక సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



# ఎన్ ఎస్ ఎస్ వలంటీర్ల స్వచ్ఛభారత్..

**యానాం మార్చి16, ప్రభాతవార్త**

యానం నియోజకవర్గం యానాం లోని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో చేపట్టిన ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా శనివారం కురసాంపేట, అయ్యన్న నగర్ గ్రామాల్లో స్వచ్ఛ భారత్ నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సి.హెచ్.నరేష్ , ఎస్.శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో వలంటీర్లు గ్రామస్తులతో మమేకమై విధ్య ప్రాముఖ్యత, యువత, పిల్లలకు ఉన్నత విద్యావకాశాలు గురించి వివరించారు.



# అమరజీవి కి ఘన నివాళులు

**అమలాపురం,మార్చి16,ప్రభాతవార్త**

అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి అమలాపురం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి వైశ్య సంఘం ఆధ్వర్యంలో పచ్చిగోళ్ళ జనార్దనరావు కళ్యాణ మండపం లో గల అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి సంఘ కార్యదర్శి నంబూరి సత్య నారాయణమూర్తి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సంఘ మాజీ కార్యదర్శి వరదా సూరిబాబు మాట్లాడుతూ తెలుగు వారందరికీ ప్రత్యేక రాష్ట్రం కావాలని 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలను అర్పించి ఆంధ్ర రాష్ట్రం సాధించిన పొట్టి శ్రీరాములు త్యాగాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలని, మహాత్మా గాంధీజీ ఆధ్వర్యంలో జరిగిన అనేక ఉద్యమాలలో పాల్గొన్న మహనీయులు శ్రీరాములు అని అమరజీవి చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి వైశ్య సంఘం ప్రతినిధులు,వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.అనంతరం శ్రీ పొట్టి శ్రీరాములు సర్కులర్ బజార్లో గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి కూడా పూలమాలలు వేసి నివాళు లర్పించారు.



# రైతుల ప్రయోజనాలకే పరపతి సంఘాలు - ఎంపీపీ దొమ్మేటి..

**అంబాజీపేట,మార్చి 16, ప్రభాతవార్త..**

రైతుల ప్రయోజనాల కోసమే పరపతి సంఘాలు ఏర్పడ్డాయని, సంఘాల ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించడం ద్వారా సంఘాల అభివృద్ధితో పాటు రైతుల ప్రయోజనాలు నెరవేరతాయని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు అన్నారు.అంబాజీపేట ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (సొసైటీ) మహాజన సభ సంఘ అధ్యక్షులు దొమ్మేటి సత్యమోహన్ అధ్యక్షతన శనివారం జరిగింది. తొలుత సొసైటీ సీఈవో కుంపట్ల అయ్యప్ప బడ్జెట్ను ప్రవేశపెట్టారు. 2024 ఫిబ్రవరి నెలాఖరుకు రూ. 5 లక్షల 50 వేల 351 లాభం వచ్చిందని, సొసైటీ అభివృద్ధి పథంలో నడుస్తోందన్నారు. సొసైటీ ఫిబ్రవరి నెలాఖరుకు కొత్తగా ఇచ్చిన అప్పులతో కలిపి రూ. 9 కోట్ల 50 లక్షల 34వేల 300 రూపాయలు వివిధ రకాలుగా ఇచ్చామన్నారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రైతులకు వడ్డీ రాయితీ సక్రమంగా రావడం లేదని పేర్కొన్నారు.పంట ఉత్పత్తులకు తగినంత మద్దతు ధర లేనప్పుడు స్థిరీకరణ నిధులతో రైతుల వద్ద నుండి ఉత్పత్తులను కొనుగోలు చేయాలని తద్వారా రైతులను ఆదుకోవచ్చునన్నారు.కౌలు రైతులకు పెట్టుబడి రుణాలను రూ.20 నుంచి 50 వేల రూపాయలకు పెంచాలని,పెట్టుబడి రుణం రూ.10 వేల నుండి 20 వేలకు పెంచాలన్నారు. రైతు భరోసా అందరి రైతులకు సక్రమంగా రావటం లేదని ఆ విషయంలో కూడా కృషి చేయాలని కోరారు. సొసైటీలలో బంగారం రుణాలపై వడ్డీని ఎక్కువగా వసూలు చేస్తున్నారని, ప్రభుత్వ రంగ బ్యాంకులలో వడ్డీ తక్కువగా పడుతుందని దీనిపై ఆలోచించాలని వా కలగరువు ఎంపీటీసీ సభ్యుడు వాకపల్లి దొరబాబు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. వేదికలెక్కి ప్రసంగించే ప్రతి నాయకుడు రైతులకు అదిచేశాం.. ఇది చేశామని చెప్తుంటారని, అయినా రైతుల ఆర్థిక పరిస్థితి ఎందుకు మెరుగు కావడంలేదో ఎవరు ఆలోచన చేయడం లేదని రైతు దొమ్మేటి రాంబాబు ఆవేదనతో మాట్లాడారు. రైతు అని చెప్పుకోవడమే తప్పు, రైతులకు ఆర్థిక స్థిరత్వం లేకుండా పోయిందన్నారు. పై విషయాలను సొసైటీలో తీర్మానం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపించారని సభ్యులకు కోరారు.విషయం పై సొసైటీ సీఈఓ పట్ల అయ్యప్ప నాయుడు మాట్లాడుతూ రాయితీ పై మూడు శాతం రాష్ట్ర ప్రభుత్వం, నాలుగు శాతం కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సి ఉందని ఆ మొత్తం రావడం ఆలస్యం అవుతుందని వచ్చిన వెంటనే రైతుల ఖాతాలలో జమ చేస్తామని వివరించారు. డీసీసీబి అంబాజీపేట బ్రాంచ్ బి. నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతు నేస్తం పథకం ద్వారా ఎకరాకు రూ.8 లక్షల రుణం మంజూరు చేస్తున్నామని, వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటివరకు రైతులు తీసుకున్న రుణాల ద్వారా రూ.1.70 కోట్లు ఓవర్ డ్యూ ఉందన్నారు. సకాలంలో రుణాలు చెల్లిస్తే మరి కొంతమందికి రుణాలు ఇచ్చే అవకాశం ఉంటుందని నాగేశ్వరరావు తెలిపారు. అనంతరం 2024-2025 అంచనా బడ్జెట్ ను ఆమోదించారు.ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ సూదాబత్తుల లక్ష్మీ భార్గవి, సొసైటీ డైరెక్టర్లు నందెపు సూరిబాబు, గోసంగి గంగిశెట్టి, పేరి శ్రీనివాస్, పత్తి దత్తుడు, గుత్తుల సూర్యనారాయణ, వాసంశెట్టి శ్రీనివాస్, మైలా ఆనందరావు, కొర్లపాటి చంటి, నక్క భాస్కరరావు, ఉప్పుగంటి భాస్కరరావు, సుంకర పేరయ్య నాయుడు, రైతులు,సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పుంత రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీపీ పర్వత.

**శంఖవరం మార్చి 16 ప్రభాతవార్త**


శంఖవరం గ్రామ శివారు కోనేరు చెరువు నుండి బంగారు దొడ్డి మెట్ట సుమారు 2 కిలోమీటర్ల మేర మెటల్ రోడ్డు నిర్మాణానికి శనివారం శంఖవరం ఎంపీపీ పర్వత రాజబాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ పనులు నిమిత్తం నిత్యం ఈ రోడ్డు లో రైతులు తిరుగుతూ ఉంటారని వారి సౌకర్యార్థం ఎంపీపీ నిధుల నుండి సుమారు 15 లక్షల లతో ఈ రోడ్డు నిర్మాణం చేపట్టం జరిగిందని తెలియజేశారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా వైకాపా పార్టీ పని చేస్తుందన్నారు. రోడ్డు పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో యువ నాయకులు పర్వత వివేకానంద, ఆచంట వెంకటేశ్వర రావు, పెనుపోతుల శివ, షేక్ నూర్, రైతులు పాల్గొన్నారు.



# 75 కేసులు పరిష్కారం

**పిఠాపురం, మార్చి 16, ప్రభాతవార్త :**

పెండింగ్ కేసులు పరిష్కారానికి నివేదిక లోక్ అదాలత్ ఎంతో ఉపయోగపడుతుందని 12వ అదనపు జిల్లా జడ్జి ఏ.వాసంతి అన్నారు. పిఠాపురం కోర్టు ఆవరణలో శనివారం నేషనల్ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ లోక్ అదాలత్ నందు 75 కేసులు పరిష్కారమయ్యాయి. అధికంగా ఎం వి ఓ పి కేసులు పరిష్కారమైనట్లు న్యాయమూర్తి ఏ వాసంతి తెలిపారు. కోర్టుల ఆవరణలో రెండు బెంచీలు నిర్వహించగా జిల్లా అదనపు జడ్జి ఏ వాసంతి, మెజిస్ట్రేట్ ఎం.సాయి సుభాష్ ఆధ్వర్యంలో కేసులు పరిష్కారించారు. దీనిలో భాగంగా న్యూ ఇండియా ఇన్సూరెన్స్ అధికారులు కక్షిదారులకు క్లెయిమ్ చెక్కు అందజేశారు. లోక్ అదాలత్ లో బార్ కౌన్సిల్ అధ్యక్షులు మేరుగా రాజారావు, కే.భాస్కర్ రావు, ఎస్.ఎం. ఆలీ, కొసిరెడ్డి పేర్రాజు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# టీడీపీని వీడి పలు కుటుంబాలు వైసీపీలో చేరిక.

**మామిడికుదురు.మార్చి16 ప్రభాతవార్త.**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అనేక మంది వైఎస్సార్ సీపీ పార్టీలో చేరుతున్నట్లు జెడ్పీ చైర్మన్,పి.గన్నవరం నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి విప్పర్తి వేణుగోపాలరావు పేర్కొన్నారు. శనివారం నగరం గ్రామశాఖ అధ్యక్షుడు కదలి శ్రీనివాస్ స్వగృహం వద్ద మండల పార్టీ అధ్యక్షుడు కొమ్ముల రాము అధ్యక్షతన జరిగిన సమావేశంలో విప్పర్తి వేణుగోపాలరావు సమక్షంలో నగరం గ్రామానికి చెందిన రాయుడు శ్రీనివాస్,బొంతు సత్యవతి,పెచ్చెట్టి తులసీరత్నం, కుడుపూడి సత్యనారాయణ తదితర పది కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్సార్ సీపీ లో చేరారు.వారికి అభ్యర్థి విప్పర్తి పార్టీ కండువాలు వేసి సాదరంగా పార్టీలో ఆహ్వానించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి,సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్ పరిపాలన చూసి అన్ని వర్గాల ప్రజలు వైసీపీలో చేరుతున్నారన్నారు. అనంతరం నగరం పన్జేషా లో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.మండల కో ఆప్షన్ సభ్యుడు నూరైన్ అబ్బాస్ స్వగృహం వద్ద ముస్లిం పెద్దలను కలుసుకున్నారు.ఈ కార్యక్రమాల్లో ఉప సర్పంచ్ అన్వర్ తాహెర్ హుస్సేన్,ఎంపీటీసీ జాలెం అనూష, జిల్లా వక్ఫబోర్డు వైస్ ఛైర్మన్ సజ్జాద్ హుస్సేన్,పార్టీ నాయకులు జక్కంపూడి తాతాజీ,తేతలి మోహన్ రెడ్డి,జక్కంపూడి వాసు, నెల్లి దుర్గాప్రసాద్,తులా గోపాలకృష్ణ,తాడి రామకృష్ణ,పిల్లి శ్రీనివాస్, చిక్కం బుజ్జిబాబు, పొలమూరి గోపాల్ అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలు అమలు జరగాలంటే జగన్ ప్రభుత్వం రావాలి... గొల్లపల్లి.

**మామిడికుదురు.మార్చి16 ప్రభాతవార్త.**

సంక్షేమ పథకాలు నిరంతరంగా అమలు జరగాలంటే మరలా జగనన్న ప్రభుత్వం రావాలని మాజీమంత్రి,రాజోలు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు పేర్కొన్నారు. మామిడికుదురు డా.బిఆర్. అంబేద్కర్ సామాజిక భవనం నందు మండల పార్టీ అధ్యక్షుడు బొలిశెట్టి భగవాన్ అధ్యక్షతన శనివారం జరిగిన కార్యకర్తల సమావేశంలో గొల్లపల్లి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటు,అసెంబ్లీలకు పోటీచేసే అభ్యర్థుల ఎంపిక విషయంలో అన్ని వర్గాల వారికి ప్రాధాన్యత నిస్తూ మహిళలకు కూడా సముచిత స్థానం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కల్పించారన్నారు.బడుగు బలహీన వర్గాలకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు అందరి సంక్షేమం జగన్ ప్రభుత్వం తోనే సాధ్యమన్నారు. అన్ని వర్గాల వారు రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలని గొల్లపల్లి కోరారు.ఈ సమావేశంలో ఎంపిపి కుసుమ వనజకుమారి,పార్టీ నాయకులు కటకంశెట్టి ఆదిత్యకుమార్,సూరిశెట్టి బాబి,యెరుబండి సూరిబాబు, ఎండివై షరీఫ్,వర్ధినేని రాము,చేట్ల సత్యనారాయణ,సరెళ్ళ విజయప్రసాద్,మంగెన సింహాద్రి, కంచి శ్రీరామ్,నయినాల సత్యమూర్తి,ఉచ్చుల విష్ణు, బండారు కాశి,కుసుమ శ్రీధర్, వలవల శ్రీధర్ అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



# అసాదులకు అండగా ఉండే ఎమ్మెల్సీ తోట కే మద్దతు...

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 16, ప్రభాతవార్త**

ఆసాదుల సామాజిక వర్గానికి అన్ని విధాలా అండగా ఉంటానని, ఏ కష్టం వచ్చినా తానున్నానన్న సంగతి మర్చిపోవద్దని భరోసా కల్పించిన ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులుకే వచ్చే ఎన్నికల్లో కట్టుబడి పని చేస్తామని మండపేట పట్టణ ఆసాదులు సంఘం నాయకులు హామీ ఇచ్చారు. ఏడిద రోడ్డు పోలేరమ్మ ఆలయం ఆవరణలో శనివారం పట్టణ ఆసాదులు సమావేశం నిర్వహించారు. ఆసాదుల సంక్షేమ సంఘం స్టేట్ ప్రెసిడెంట్ వేమరపు రాంబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 22, 27 వార్డు కౌన్సిలర్లు బొక్కా సరస్వతి, నీలం దుర్గమ్మ, కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ రబ్బానీ, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ మీగడ శ్రీనివాస్, కాపు అభ్యుదయ సంఘం అధ్యక్షుడు జిన్నూరి సత్య సాయిబాబాలు అతిథులుగా పాల్గొన్నారు. తొలుత వారిని సంఘ సభ్యులు పూల మాలలు, దుశ్శాలువాలతో సత్కరించారు. అనంతరం సంఘ సభ్యులు మాట్లాడుతూ పట్టణంలోని అన్ని సామాజిక వర్గాలకు చిన్నదో పెద్దదో కమ్యూనిటీ భవనాలు ఉన్నాయన్నారు. కేవలం తమ కులానికి మాత్రమే కమ్యూనిటీ హాలు లేకుండా పోయిందని ఎమ్మెల్సీ తోట వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. గత టీడీపీ ప్రభుత్వంలో ఇదే సమస్య కోసం ఎమ్మెల్యే వేగుళ్ళను ఆశ్రయిస్తే ఏనాడూ పట్టించుకోలేదన్నారు. అదే సమస్యను కాపు నాయకుడు జిన్నూరి సాయిబాబా ద్వారా తోట వద్దకు తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించారన్నారు. తమ సామాజిక వర్గం అభ్యున్నతికి, కమ్యూనిటీ స్థలం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులుకు వచ్చే ఎన్నికల్లో తమ పూర్తి మద్దతు తెలియజేస్తున్నామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మాట్లాడుతూ ఆసాదుల సామాజిక వర్గం నాయకులు కోరినట్టుగా తాను కమ్యూనిటీ హాలు నిర్మాణానికి స్థలం ఇప్పించే ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఆ స్థలంలో భవనం నిర్మించుకోవడానికి కావాల్సిన సహకారం కూడా అందిస్తానని మాట ఇవ్వడంతో ఆసాదులు హర్షం వ్యక్తం చేశారు. తానేదైన మాట ఇస్తే నాలుగు రోజులు అటూ ఇటూ అవుతుందే తప్ప హామీ నెరవేర్చడం పక్కా అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసాదుల సంఘం నాయకులు మందపల్లి మహేష్, పిల్లి ఏడుకొండలు, కోరుకొండ సత్యనారాయణ, లేగా రమేష్, కోరుకొండ సీతా రాజు, లేగా శ్యామ్ కుమార్, పిల్లి బాబి, పిల్లి ఆది నాగేశ్వరరావు, వైసీపీ నాయకులు అధికారి శ్రీనివాస్, ఏలి తాతాజీ, శాకా సత్యనారాయణ, తణుకు అశోక్, పేపకాయల సూరిబాబు, సీతిని సూరిబాబు, శెట్టి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల నిబంధనలు పాటించాలి

## మే 13 ఎన్నికలు, జూన్ 4 కౌంటింగ్, జూన్ 6 ఎన్నికల ప్రక్రియ పూర్తి

## ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ ఎస్ రామ సుందర్ రెడ్డి

**పిఠాపురం, మార్చి 16, ప్రభాతవార్త :**

ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్న ఎన్నికలలో ప్రతి ఒక్కరు తారతమ్యం లేకుండా ఎన్నికల నియమావళిని తప్పక పాటించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్ రామ సుందర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికల విధివిధానాలపై వివరాలు వెల్లడించారు. ఎన్నికల నోటిఫికేషన్ షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో శనివారం మధ్యాహ్నం నుండే ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందన్నారు. షెడ్యూల్డ్ ప్రకారం మే 13న ఎన్నికలు , జూన్ 4న కౌంటింగ్, జూన్ 6తో ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందన్నారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన సందర్భంగా ప్రభుత్వ కార్యాలయంలో ఉన్న ప్రభుత్వ పోస్టర్లను, ఫోటోలను తొలగిస్తామన్నారు. అదేవిధంగా ప్రభుత్వ భవనాలలో, పాఠశాలలలో, పరిసర ప్రాంతాలలో ఫోటోలను ఫ్లెక్సీలను, ప్రభుత్వేతర సంస్థలలో భవనాలలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ఫ్లెక్సీలను హోర్డింగ్లను తొలగిస్తామన్నారు. పిఠాపురం నియోజకవర్గం సంబంధించి 2,31,624 ఓటర్లు ఉండగా 242 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ నిర్వహణకు ఈవీఎంలు సిద్ధంగా ఉన్నాయని, నామినేషన్ అభ్యర్థుల వారీగా ఈవీఎంలను పోలింగ్ కేంద్రాలకు పంపించడం జరుగుతుందన్నారు. ఎన్నికలలో ప్రచారానికి మైకులను పోలీసు అనుమతితో ఉదయం 6 నుంచి రాత్రి 10 వరకు మాత్రమే ఉపయోగించాలన్నారు. ఎన్నికల నియమావళికి సంబంధించి ఇబ్బందులు ఉంటే హెల్ప్ డెస్క్ 08869 294202, 7981441591 నంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయ వచ్చునన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేంతవరకు పిఠాపురం, గొల్లప్రోలు, కొత్తపల్లి మండలాల తహసిల్దార్లు ఏ. ఆర్. ఓ. లుగా, గొల్లప్రోలు నగర పంచాయతీ, పిఠాపురం మున్సిపాలిటీ కమిషనర్లు, గొల్లప్రోలు, పిఠాపురం కొత్తపల్లి మండలాల ఎంపిడిఓ లు ఎన్నికల విధులలో ఉంటారన్నారు. ఇబ్బందికర పోలింగ్ కేంద్రాలను గుర్తించి వాటి వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు అన్ని పార్టీల నాయకులతో సహా ప్రతి ఒక్కరు సహకరించాలని ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవన్నారు. సమావేశంలో ఆర్ఓ వెంట ఏ ఆర్ ఓ పిఠాపురం తాసిల్దార్ కాళీ లక్ష్మి తదితరులు ఉన్నారు.



# యువత బాధ్యతగా మెలగాలి





## సమాజ అభ్యున్నతి.. దేశ ప్రగతికి అంకితం కావాలి

## ఇంటర్ విద్యార్థుల వీడ్కోలు సభలో వక్తలు

**అనపర్తి మార్చి 16, ప్రభాతవార్త**

నేటి ఆధునిక సమాజంలో యువత చెడు మార్గాల వైపు పయనించకుండా ఆధునిక టెక్నాలజీ ని ఉపయోగించుకుంటూ అన్ని రంగాల్లో అభ్యున్నతి సాధించాలని ఎమ్ ఎన్ ఆర్ విద్యాసంస్థల ఛైర్మెన్ మల్లిడి అనంత సత్యనారాయణరెడ్డి అన్నారు. స్థానిక కెనాల్ రోడ్ లో గల ఎమ్.ఎన్.ఆర్ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ తాడి సతీష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అయన మాట్లాడుతూ, తమ చిన్నారుల భవిష్యత్ పట్ల తల్లిదండ్రులు ఏర్పరుచుకున్న కలలు, లక్ష్యాలను సాధించి వారికి ఆనందం కలిగించినప్పుడే జీవితానికి నిజమైన సార్ధకత చేకూరుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ సమాజం, దేశం పట్ల గౌరవ భావం కలిగి ఉండాలని, సమాజంలో జరిగే మంచి చెడుల పట్ల అవగాహనా కలిగి ఉంటూ ఉన్నత భావాలూ కలిగిన వ్యక్తులుగా రాణించాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం ఇంటర్ ప్రధమ సంవత్సర విద్యార్థులు అదే కళాశాలలో గల ద్వితీయ సంవత్సర విద్యార్థులకు వీడ్కోలు పలుకుతూ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎమ్.ఎన్.ఆర్ విద్యాసంస్థల వ్యవస్థాపకుడు మల్లిడి నారాయణరెడ్డి, సత్యభామ ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ డైరెక్టర్ మల్లిడి మాధవి లత, శ్రీ సాయి మాధవి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్స్ ఎన్.నవీన్, తేతలి రామభద్రారెడ్డి,సత్యభామ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ బి.చలపతి, పి.శివయ్య మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# కన్నుల పండగగా అపర్ణాదేవి కళ్యాణం

## వేద మంత్రోచ్ఛణల మధ్య కల్యాణ వేడుక - విశేషంగా పాల్గొన్న భక్తులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరోమార్చి 16 ప్రభాత వార్త**

అపర్ణ సమేత నాగేశ్వర స్వామి వారి కళ్యాణం కమనీయం రమణీయంగా నిర్వహించారు. గొల్లప్రోలు మండలం తాటిపర్తి గ్రామంలో వేంచేసియున్న అపర్ణాదేవి ఆలయ సమీపంలో గల కళ్యాణ వేదిక వద్ద స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. స్వామివారి కళ్యాణ మహోత్సవాల్లోభాగంగా సుందరంగా అలంకరించిన వేదికపై స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను ఉంచి దైవజ్ఞ రత్న ఆకొండ వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలోఆలయ ప్రధానఅర్చకులు ఆకొండి ప్రభాకర్ శాస్త్రి బృందం చేతుల మీదుగా ఉదయం నుండిమహాగణపతి పూజ, పుణ్యాహవాచన, రక్షాబంధన ధారణ, భేరి పూజ , అంకురార్పణ ధ్వజారోహణం, స్వామి అమ్మవాళ్లను పెండ్లికొడుకు పెండ్లి కూతురు చేయుట మహా గణపతి హెూమం పూర్ణాహుతి నిర్వహించారు. అదేవిధంగా కళ్యాణ మహోత్సవం లో భాగంగా విగ్నేశ్వర పూజ కన్యాదానం, సుముహూర్తం, తలంబ్రాలతో వైభవంగా కళ్యాణ మహోత్సవాలు నిర్వహించారు. . స్వామివారి కళ్యాణ విశేషాల వివరణ తో వైభవంగా నిర్వహించారు లోక శాంతి కోసం దేవుళ్ళ కళ్యాణం నిర్వహించడం జరుగుతుందని, ఇటువంటి కళ్యాణంలో పాల్గొన్న వేదమంత్రాలను ఆలకించిన ఎంతో పుణ్యం లభిస్తుందని తెలిపారు. కళ్యాణ తంతులో భాగంగా చదివే మంత్రాలు వాటిలో దాగివున్న పరమార్థం భక్తులకు తెలియజేశారు.భక్తులకు ఇటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ సేవా సభ్యులు పర్యవేక్షణ చేశారు. భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని కనులారా తిలకించారు. కళ్యాణం అనంతరం కళ్యాణ తలంబ్రాలు ప్రసాద వితరణ గావించారు.బంగారు కిరీట అలంకరణలో అపర్ణ దేవి అపర్ణ దేవి కళ్యాణ మహోత్సవంలో భాగంగా అమ్మవారి అలంకరణ తీరు భక్తులు విశేషంగా కట్టుకుంది. అమ్మవారిని బంగారు కిరీటంతో అలంకరించి భక్తులకి దర్శనం కల్పించారు. వివిధ రకాల పుష్పాలు బంగారు కిరీటం అలంకరణతో అమ్మవారు దేదీప్యమానంగా భక్తులకు దర్శనం ఇచ్చారు.





# అమలాపురం అసెంబ్లీ సీటు జనసేనకే ఇవ్వాలి

## జనసేన కేడర్ నిరసన ...

**అమలాపురం టౌన్, మార్చి 16 ప్రభాతవార్త.**

అమలాపురం నియోజకవర్గం అసెంబ్లీ సీటు ని జనసేన పార్టీ కే కేటాయించాలని అమలాపురం నియోజకవర్గ జనసైనికులు అమలాపురం పట్టణం గడియారం స్తంభం సెంటర్ లో భారీ ఎత్తున జన సైనికులు, వీర మహిళలు నిరసన తెలిపారు, ఈ కార్యక్రమంలో సుధా చిన్న, ఆకుల బుజ్జి, పిండి రాజా, మోకా బాలయోగి, చిక్కాల సతీష్, చిక్కం సూర్య మోహన్, చిక్కం భీముడు, కొప్పుల నాగ మానస అధిక సంఖ్యలో జనసైనికులు ఈ నిరసన కార్యక్రమం లో పాల్గొన్నారు.



# పదవతరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి -ఎంఇఓ నాయక్

**గండేపల్లి మార్చి 16 (ప్రభాతవార్త):**

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు గండేపల్లి మండలంలోని మూడు పరీక్షా కేంద్రాల్లో 532 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నారని అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని మండల విద్యాశాఖాధికారి కె.హెచ్.నాయక్ తెలిపారు.గండేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,మల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,తాళ్ళూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు కేంద్రాలుగా ఈ పరీక్షలు జరుగుతాయన్నారు.పరీక్షలు సజావుగా జరుగుటకు సిబ్బందిని నియమించడం జరిగిందని పరీక్షా కేంద్రాల్లో తరగతి గదులకు విద్యుత్తు ,ఫ్యాను ఫర్నిచర్ అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని 18 వ తేదీ సోమవారం నుండి ప్రారంభమయ్యే పరీక్షలకు శనివారం మధ్యాహ్నం మూడు కేంద్రాలలో సిబ్బంది అందరూ హాజరై పరీక్షల నిర్వహణపై శిక్షణ ఇచ్చారన్నారు.పదవ తరగతి పరీక్షలు మార్చి 18 నుండి 27 వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు.పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ విధించడం జరిగిందని పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, వైద్య ఆరోగ్య సిబ్బందిని ఏర్పాటు చేశామని చెప్పారు.



# ఇక ఎన్నికల కురుక్షేత్రమే

### ఎట్టకేలకు వైసీపీ అభ్యర్థుల జాబితా విడుదల

### సిట్టింగ్‌లకు అవకాశాలు

### నలుగురు ఎమ్మెల్యేలను పక్కన పెట్టారు

### కూటమి తరపున మూడు స్థానాలు పెండింగ్

**అనంతపురం, మార్చి 16 ప్రభాతవార్త బ్యూరో:** ఎట్టకేలకు ఎన్నికల నోటిఫికేషన్ శనివారం విడుదలైంది. ఇక ఎన్నికల నిబంధనలు అమల్లోకి వచ్చినట్లే అధికారులు నిక్కచ్చిగా నిబంధనలు పాటించాల్సిందే. ఎన్నికల నిబంధనలు అమలు చేసేందుకు అధికారులు శ్రీకారం చుట్టబోతున్నారు. ఇదే సమయంలో రాజకీయ పార్టీలు కూడా తమ అభ్యర్థులను ప్రకటించి ఎన్నికల కురుక్షేత్రంలో యుద్ధానికి సిద్ధమవుతున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి తరపున రెండు ఎంపి స్థానాలు, మూడు ఎమ్మెల్యే స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. అనంతపురం అర్బన్, గుంతకల్, ధర్మవరం స్థానంతోపాటు అనంతపురం హిందూపురం ఎంపి స్థానాలకు టిడిపి, జనసేన కూటమి అభ్యర్థులను ప్రకటించాల్సింది. ఇందులో భాగంగా ఆయా పార్టీల అధిష్ఠాన వర్గాలు కసరత్తు చేస్తూనే ఉన్నాయి. అనంతపురం అర్బన్ స్థానాన్ని జనసేన, ధర్మవరం స్థానాన్ని బిజెపి అడుగుతోంది. అయితే అన్ని ఎమ్మెల్యే స్థానాలతోపాటు ఎంపి స్థానాలకు తెలుగు తమ్ముళ్లలో కూడా గట్టిగా పోటీ ఉండడం గమనించ దగ్గ విషయం. ఇదిలా ఉండగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో 14 ఎమ్మెల్యే, రెండు ఎంపి స్థానాలకు శనివారం రాబోయే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను అధికారికంగా ప్రకటించడం విశేషం. రాష్ట్రస్థాయిలోనే అభ్యర్థులను ఇడుపులపాయలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో వైసీపీ నేతలు విడుదల చేశారు. అందులో భాగంగా తాడిపత్రి స్థానానికి సిట్టింగ్ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, గుంతకల్లుశాసనసభ స్థానానికి సిట్టింగ్ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, శింగనమల శాసనసభ స్థానానికి నియోజకవర్గ సమన్వయ కర్త వీరాంజినేయులు, ఉరవకొండ శాసనసభ స్థానానికి మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి, కళ్యాణదుర్గం శాసనసభ స్థానానికి అనంతపురం ఎంపి తలారి రంగయ్య, రాయదుర్గం శాసనసభ స్థానానికి నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి, అనంతపురం అర్బన్ స్థానానికి సిట్టింగ్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, రాప్తాడు స్థానానికి సిట్టింగ్ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిలను రాబోయే ఎన్నికల్లో వైసీపీ తరపున బరిలో దిగనున్న అభ్యర్థులుగా వైసీపీ అధికారికంగా ప్రకటించింది. కదిరి శాసనసభ స్థానానికి నియోజకవర్గ సమన్వయకర్త మగ్బుల్ అహ్మద్, పుట్టపర్తి శాసనసభ స్థానానికి సిట్టింగ్ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, మడకశిర శాసనసభ స్థానానికి నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప, హిందూపురం శాసనసభ స్థానానికి నియోజకవర్గ సమన్వయ కర్త కురుబ దీపిక, పెనుకొండ శాసనసభ స్థానానికి మంత్రి ఉషాశ్రీ చరణ్, ధర్మవరం శాసనసభ స్థానానికి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్లను రాబోయే ఎన్నికల్లో ఆయా అసెంబ్లీ స్థానాలకు వైసీపీ తరపున పోటీ చేసే అభ్యర్థులుగా అధికారికంగా ప్రకటించారు. ఇదే విధంగా హిందూపురం లోక్ సభ స్థానానికి వైసీపీ అభ్యర్థిగా వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన మాజీ ఎంపి శాంతమ్మ, అనంతపురం శాసనసభ స్థానానికి కురువ సామాజిక వర్గానికి చెందిన మాజీ మంత్రి పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ పేరును రాబోయే ఎన్నికల్లో ఎంపి అభ్యర్థులుగా వైసీపీ అభ్యర్థులుగా ప్రకటించారు. వైసీపీ ఎమ్మెల్యే త్రోపాటు ఎంపి అభ్యర్థులను ప్రకటించడంతో ఇక వారు ఎన్నికల ప్రచారంలో మరుసగా పాల్గొనే అవకాశం ఉంది. నలుగురు సిట్టింగులకు పక్కన పెట్టారు. ఉమ్మడి అనంతపురంజిల్లాలో నలుగురు సిట్టింగ్ ఎమ్మెల్యేలను పక్కన పెట్టారు. శింగనమల ఎమ్మెల్యేగాఉన్నజొన్నలగడ్డ పద్మావతి, రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, కదిరి ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి, మడకశిరఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామిలకు టికెట్లు ఇవ్వలేదు. వాళ్ల స్థానంలో ఇతరులకు ముందుగానే నియోజకవర్గ సమన్వయకర్తలుగా నియమించి వారికే ఇప్పుడు టికెట్లు ఇవ్వడం విశేషం. రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి మాత్రం వైసీపీ నుంచి బిజెపిలోకి చేరారు. బిజెపి తరుపున ఎక్కడ పోటీ చేస్తారో తెలియడం లేదు. టికెట్ దక్కని మిగతా ఎమ్మెల్యేలు స్తబ్దగా ఉన్నారు.పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు.

**వైసీపీలో మార్పులు ఫలితాన్ని ఇస్తాయా..**

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఒక స్థానంలో ఉన్న సిట్టింగ్ ఎమ్మెల్యేని తీసుకెళ్లి మరొక స్థానానికి టికెట్లు ఇచ్చిన సంఘటనలు ఉన్నాయి. ముందుగానే వైసీపీ కసరత్తుచేసి సమన్వయకర్తలుగా నియమించి ఇప్పుడు టికెట్లు ఇచ్చింది. అందులో భాగంగా కళ్యాణదుర్గం స్థానం నుంచి మంత్రిగా ఉన్న ఉషాశ్రీ చరణ్‌ను పెనుకొండ స్థానం టికెట్ ఇచ్చింది. పెనుకొండ ఎమ్మెల్యేగా ఉన్న మాజీ మంత్రి శంకర్‌నారాయణకు అనంతపురం లోక్ సభ టికెట్ ఇచ్చింది. అనంతపురం ఎంపిగా ఉన్న తలారి రంగయ్యకు కళ్యాణదుర్గం శాసనసభ స్థానం టికెట్ ఇచ్చింది. ఈ విధంగా వైసీపీ అధిష్ఠాన వర్గం చేసిన మార్పులు చేర్పులు, ప్రయోగాలు ఏమేరకు ఫలిస్తాయో వెయిట్ చేయాలి.




## ధర్మవరంలో కదం తొక్కిన టిడిపి శ్రేణులు

### వరదాపురం సూరికి టికెట్ కేటాయించవద్దంటూ మిన్నంటిన నిరసనలు

**అనంతపురం, మార్చి 16 ప్రభాతవార్త బ్యూరో :** అనంతపురం జిల్లా ధర్మవరంలో తెలుగుదేశం పార్టీకి, కార్యకర్తలకు తీవ్ర ద్రోహం చేసిన వ్యక్తికి టికెట్ ఇవ్వొద్దంటూ పార్టీ శ్రేణులు భారీ స్థాయిలో నిరసన వ్యక్తం చేశారు. పొత్తులో భాగంగా బిజెపి నేత సూర్యనారాయణకు టికెట్ కేటాయిస్తున్నట్టు వార్తలు రావడంతో టిడిపి శ్రేణులు ఆగ్రహించాయి. నియోజవకర్గ వ్యాప్తంగా ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు వేల సంఖ్యలో ధర్మవరం చేరుకున్నారు. కాలేజీ సర్కిల్ నుంచి గాంధీ విగ్రహం వరకు భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. సూరి మా కొద్దు అంటూ నినాదాలతో హోరెత్తించారు. పార్టీని బ్రతికించాలంటూ నినదించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ.. ధర్మవరంలో 2014 నుంచి 2019 వరకు ఎమ్మెల్యేగా ఉన్న సూరి.. ఏ రోజు కార్యకర్తల్ని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఒంటెద్దు పోకడలతో పార్టీని పూర్తిగా నాశనం చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే 2019 ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత కనీసం నెలరోజులు కూడా ఉండకుండా కేతిరెడ్డి కాళ్లు పట్టుకుని కమిషన్లు ఇచ్చి కాంట్రాక్ట్ పనుల బిల్లులు మంజూరు చేయించుకుని బిజెపిలోకి వెళ్లిపోయారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో ఇక్కడ టిడిపి గెలిచే పరిస్థితికి తీసుకొచ్చారన్నారు. కానీ అధిష్టానం మాత్రం పొత్తులు అంటూ ఆ టికెట్ ఒక ద్రోహికి కేటాయిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తాము పార్టీ నిర్ణయాలకు, అలాగే పొత్తులకు, బిజెపికి ఎంత మాత్రం వ్యతిరేకం కాదన్నారు.పొత్తు ధర్మవరం ప్రకారం టికెట్ బిజెపికి ఇస్తామంటే తాము అడ్డు పడతామని, కానీ పార్టీ ద్రోహికి టికెట్ ఇస్తామంటే మాత్రం ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకోమన్నారు.

## ఏపీ ప్రభుత్వ ఉద్యోగులకు రెండు డీఏలు మంజూరు

**విజయవాడ.మార్చి16,ప్రభాతవార్త:** ఉద్యోగులు,పెన్షనర్లుకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. ప్రభుత్వ ఉద్యోగులకు రెండు డీఏలను మంజూరు చేసింది.గత ఏడాది జనవరి 1 నుంచి ఉద్యోగులకు,పెన్షనర్లుకు ఇవ్వాల్సిన డీఏ 3.64శాతం, జూలై1 నుంచి ఉద్యోగులకు,పెన్షనర్లుకు ఇవ్వాల్సి మరో డీఏ 3.64శాతం మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.గత ఏడాది జనవరి1 నుంచి ఇవ్వాల్సిన డీఏను ఈ ఏడాది ఏప్రిల్ నుంచి వేతనాలతో నగదు రూపంలో చెల్లిసారు.ఇందుకు సంబంధించి ఏపీ ప్రభుత్వ ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్ శుక్రవారం రాత్రి బాగా పొద్దుపోయిన తరువాత ఈ ఉత్తర్వులు జారీ చేసారు.శనివారం అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు ఈ ఉత్తర్వులు అందుబాటులోకి వచ్చాయి.గత ఏడాది జూలై1 నుంచి ఇవ్వాల్సిన డీఏను ఈ ఏడాది జూలై నుంచి వేతనాలతో నగదు రూపంలో చెల్లిస్తారు.డీఏ బకాయిలను సమాన వాయిదాల్లో జనరల్ ప్రావిడెంట్ ఫండ్(జీపీఎఫ్)కు జమచేస్తారు.డీఏ పెంపు గ్రామ పంచాయతీ,మండల పరిషత్, జిల్లా పరిషత్, మున్సిపల్ కార్పొరేషన్,వ్యవసాయ మార్కెట్ కమిటీలు, జిల్లా గ్రంథాలయ సమితి, సవరించిన రెగ్యులర్ స్కేళ్ళు పొందుతున్న వర్క్ చార్జ్‌డ్ ఉద్యోగులకు వర్తిస్తుందని ఉత్తర్వుల్లో తెలిపారు.సవరించిన రెగ్యులర్ స్కేళ్ళు పొందుతున్న ఎయిడెడ్ ఇనిసిట్యూషన్స్ టీచింగ్,నాన్ టీచింగ్ సిబ్బంది,ఎయిడెడ్ పాలిటెక్నిక్, యూనివర్శిటీ సిబ్బంది,ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీ,డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం బోధన,బోధనేతరక సిబ్బంది డీఏ పెంపు వర్తిస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొంది.

# ఏపిలో వైద్యసేవలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శం

### గుంటూరు జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్‌కుమార్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి 16,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో అందుతున్న వైద్యసేవలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉంటాయనటంలో ఎటువంటి సందేహం లేదని గుంటూరు జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్‌కుమార్ అన్నారు.ఆచార్య నాగార్జున విశ్వవిదా ్యలయంలోని ఎంబిఏ హాస్పటల్ అడ్మినిస్ట్రేషన విభాగం ఎమర్జింగ్ ట్రెండ్స్ అండ్ ఆపర్చునిటీస్ ఇన్ హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్ అనే అంశంపై నిర్వహిస్తున్న మూడు రోజుల అంతర్జాతీయ సదస్సులో రెండో రోజు డాక్టర్ ఏకుల కిరణ్‌కుమార్ ముఖ్యఅతిధిగా కీలకోపన్యాసం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో వైద్యరంగం మరింత అశ్రద్ధకు గురైందని వాపోయారు.నేడు ప్రభుత్వం వైద్యరంగం మీద ప్రత్యేక దృష్టిసారించి వైద్యరంగ స్థిరీకరణ వైపుగా అడుగులు వేస్తుందన్నారు.మౌలిక వసతుల కల్పన,హెల్త్ వాలంటీర్ల ద్వారా సమగ్ర ఆరోగ్య సేవా విధానం,తగిన బడ్జెట్ కేటాయింపులు మొదలైన అంశాలతో వైద్యరంగం రోల్ మోడల్‌గా నిలుస్తుందన్నారు.రాష్ట్రంలో కరోనా మహమ్మారి సమయంలో ప్రజలకు విలువైన సేవలు అందినట్లు గుర్తుచేశారు.దీంతో రాష్ట్రంలో మరణాల సంఖ్యను గణనీయంగా తగ్గించగలిగినట్లు





పేర్కొన్నారు.మెరుగైన వైద్యం,గుండె శస్త్ర చికిత్సలు ఇప్పుడు ప్రభుత్వ ఆస్పత్రుల్లో అధికంగా జరుగుతున్నాయని తెలిపారు.సామాన్యునికి వైద్యం అందుబాటులోనికి వచ్చిందన్నారు.ఈ సందర్భంగా వైద్యులు,వాలంటీర్లు,హెల్త్ ఆర్గనైజర్ల సేవలను కొనియాడారు.ఈ టెకి ్నకల్ సెషన్ ్కు సదస్సు డైరెక్టర్ డాక్టర్ బట్టు నాగరాజు అధ్యక్షత వహించారు.మరో వక్త కర్నూల్ సర్వజన ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ పి.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో వైద్యరంగ సంస్కరణలు వాటి విశిష్టత ఫలితాలు అనే అంశంపై అవగాహన కల్పించారు.ఈ రంగం సంస్కరణల వలన ప్రసూతి మరణాలు,శిశు మరణాలు తగ్గుముఖం పట్టడమే కాకుండా మెరుగైన వైద్యసేవలు సాధారణ పౌరులకు అందుబాటులోకి వచ్చాయని వివరించారు.జీవన్‌దాన్ వంటి కార్యక్రమాల ద్వారా అవయవ మార్పులు,అవయవ దానాలు ప్రభుత్వ ఆస్పత్రిలో జరుగుతున్నాయని పేర్కొన్నారు.ఈ ఏడాది ప్రారంభించిన ఐదు మెడికల్ కళాశాలల్లో ఇప్పటికే ప్రవేశాలు జరుగుతున్నట్లు వివరించారు. జూమ్ ద్వారా విద్యార్థులతో ఆన్‌లైన్‌లో అమెరికాలోని సౌత్ కరోలినా లో ఉన్న ఆల్బమ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ సారా కార్డ్ తన పరిశోధన పత్రాన్ని సమర్పించారు.దామోదర సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ నుంచి ప్రొఫెసర్ విజయలక్ష్మీ,హాస్పటల్స్ అసోసియేషన్ అధ్యక్షులు మహ్మద్ మసూద్ అహ్మద్,మంగళగిరి ఎయిమ్స్ ఎంబిఏ హాస్పటల్ అడ్మినిస్ట్రేషన్ అధ్యక్షుడు డాక్టర్ డి.రామ్మోహన్,హైదరాబాద్ కిమ్ ్ఆస్పత్రి వైద్యులు డాక్టర్ కాటూరి పద్మ,రిస్టోర్ హెల్త్ టెక్ ప్రై.లిమిటెడ్ సీఈవో డాక్టర్ హర్ష తదితరులు వారి పరిశోధన పత్రాలతో విశ్లేషణలను అందించారు.సదస్సులో విభాగం అధ్యక్షులు డాక్టర్ పి.శ్రీనివాస్,డాక్టర్ శ్రీధర్‌రెడ్డి,డాక్టర్‌సాధిక్ అహ్మద్,డాక్టర్ డెవిడ్‌రాజు,డాక్టర్ చుండి ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## హైవే దోపిడి దొంగల అంతర్‌రాష్ట్ర ముఠా అరెస్టు

### 6 కేజీల గంజాయి, 2 ద్విచక్రవాహనాలు స్వాధీనం: డిఎస్పీ రాజగోపాల్‌రెడ్డి

**యాదమరి, మార్చి 16 ప్రభాతవార్త:** చిత్తూరు వెస్ట్ పోలీస్ సర్కిల్ పరిధిలో యాదమరి పోలీసులు శుక్రవారం సాయంత్రం 3 గంటలకు యాదమరి మండలం జోడిచింతల–కొట్టాలం రోడ్డులోని తుమ్మిందపాళ్యం క్రాస్ వద్ద ఒక హైవే దోపిడి దొంగల ముఠా సభ్యులను పట్టుకొని వారి నుండి 6 కేజీల గంజాయి, 2 ద్విచక్రవాహనాలు, 5 కత్తులు, ఒక బ్లూటూత్‌ను స్వాధీనం చేసుకొన్నట్లు చిత్తూరు డిఎస్పీ రాజగోపాల్‌రెడ్డి వెల్లడించారు. యాదమరి పోలీస్ స్టేషన్ ఆవరణలో డిఎస్పీ రాజగోపాల్‌రెడ్డి శనివారం విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీ అర్ధరాత్రి 12.30 గంటలకు బెంగళూరు–చెన్నై హైవేలో గుడిపాల మండలం గుడిపాల సమీపంలోని డ్రమ్స్ ఫ్యాక్టరీ వద్ద చెన్నై వైపుగా వెళ్తున్న ఒక ఈచర్ వాహనంను అడ్డగించి ఈ దోపిడి దొంగల ముఠా డ్రైవర్‌ను కత్తులతో బెదిరించి అతని నుండి రూ.6,200 దోచుకొన్నారన్నారు. ఈ మేరకు గుడిపాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారన్నారు. ఈ క్రమంలో ఈ నెల 14వ తేదీ రాత్రి 10 గంటలకు యాదమరి పోలీస్ స్టేషన్ పరిధిలోని బెంగళూరు–తిరుపతి రహదారిలో రామభద్రపురం వద్ద బద్వేలు నుండి నువ్వుల బస్తాలను లారీలో లోడ్ చేసుకొని తమిళనాడు పుదుకోటకు వెళ్తున్న ఓ లారీని అంతర్‌రాష్ట్ర దోపిడి దొంగలు అడ్డగించి డ్రైవర్‌ను కత్తులతో బెదిరించి అతని నుండి 18 వేల రూపాయలు దోచుకొన్నారన్నారు. ఈ మేరకు యాదమరి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి విచారిస్తున్నారన్నారు. ఈ క్రమంలో ఎస్పీ జాషువా ఆదేశాల మేరకు తన పర్యవేక్షణలో చిత్తూరు రూరల్ ఇన్స్‌పెక్టర్ రవిశంకర్‌రెడ్డి నేతృత్వంలో ఎస్ఐశివాంజనేయులు, సిబ్బంది జోడిచింతల–కొట్టాలం రోడ్డులో తుమ్మిందపాళ్యం క్రాస్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా శుక్రవారం సాయంత్రం 3 గంటలకు తుమ్మిందపాళ్యం వైపు నుండి యాదమరి వైపుగా రెండు ద్విచక్రవాహనాల్లో ఐదుగురు అనుమానస్పదంగా వస్తుండటం చూసి వారిని నిలుపుదల చేయడానికి పోలీసులు ప్రయత్నించారన్నారు. అయితే పోలీసులను చూసిన వీరు అక్కడి నుండి పారిపోవడానికి ప్రయత్నించడంతో వీరిని పట్టుకొని విచారిస్తే దోపిడి దొంగతనాల విషయం తేలిందన్నారు. ఈ మేరకు ఐదు మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డిఎస్పీ రాజగోపాల్ పేర్కొన్నారు. ఈ కేసులో నిందితులను పట్టుకోవడానికి కృషి చేసిన హెడ్‌కానిస్టేబుల్ రామారావు, పిసిలు గోపినాధ్, బాలసుబ్రమణ్యంలను ఎస్పీ జాషువా అభినందించారని డిఎస్పీ వెల్లడించారు. ఈ సమావేశంలో చిత్తూరు వెస్ట్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రవిశంకర్‌రెడ్డి,యాదమరి ఎస్ఐ శివాంజనేయులు,గుడిపాల ఎస్ఐ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## ప్రీలాంచ్ పేరిట అమాయకులకు రూ.80 కోట్ల టోకరా

### సిసిఎస్‌కు చిక్కిన చీటర్ బిల్డర్లు



సిసిఎస్‌కు చిక్కిన చీటర్ బిల్డర్లు

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** ప్రీ లాంచ్ పేరిట అమాయకులకు టోక రా వేస్తున్న బిల్డర్ల పరంపర కొనసాగుతూనే వుంది. ఇప్పటికే పలు మోసకారి రియల్ ఎస్టేట్ కంపెనీల నిర్వాహకులు ఈ తరహాలో మోసం చేసి అరెస్టవగా తాజాగా మరో మోసకారి సంస్థ యజమానులు అరెస్ట య్యారు. సిసిఎస్ డిసిపి శ్వేతారెడ్డి దీనికి సంబంధించిన వివరాలను శనివారం మీడియాకు వెల్లడించారు. శివార్లలోని శామీర్‌పేట్‌లో హ్యాపీ హోమ్స్ భువన్‌తేజ్ ఇన్‌ఫ్రా పేరిట జూబ్లీహిల్స్‌కు మాన్సన్ అపార్ట్ మెంట్స్‌లో నివసించే జె్రిపోతుల ఫణి భూషణ్ రావు (50), అతని సమీప బంధువు రాజ్‌కుమార్ (27)లు ఓ సంస్థను ఏర్పాటు చేశారు.

మూడేళ్ల క్రితం దీనిని స్థాపించి ప్రీ లాంచ్ స్కీం కింద 300 మంది అమాయకుల నుంచి 80 కోట్ల రూపాయలు వసూలు చేసి బిచాణా ఎత్తివేశారు. దీనిపై బాధితులు సిసిఎస్‌లో ఫిర్యాదు చేయగా ఈ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ఇద్దరు నిందితులను శనివారం అరెస్టు చేసి రిమాండుకు తరలించారు.


### రామగుండం ఎన్టీపిసికి సౌర్ ఎనర్జీ అవార్డ్

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** తెలంగాణలోని రామగుండం జాతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టు కార్పొరేషన్ (ఎన్టీపీసీ)కు సౌర్ ఎనర్జీ ఇంటర్నేషనల్ అవార్డు లభించింది. హైదరాబాద్‌లో జరిగిన సోలార్ ట్రైల్ బ్లేజర్స్ కాన్ఫరెన్స్‌లో సౌర్ ఎనర్జీన గ్రూప్ ఎడిటర్ ప్రసన్నసింగ్ అవార్డును రామ గుండం ఎన్టీపీసీ ప్రాజెక్టు సీజీఎం కేదర్ రంజన్ పాండే కు అందర చేశారు. ప్రాజెక్టు రిజర్వాయర్‌లో ఏర్పాటు చేసిన 100 మెగావాట్ల ప్రాజెక్టు వాణిజ్య పరంగా విజయవంతం అయిన సందర్భంగా అవార్డు రావడం పట్ల ఎన్టీపీసీ సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కెటిఆర్‌పై ఫిర్యాదు చేయని ఇడి అధికారులు

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** లిక్కర్ స్కాంలో శుక్రవారం బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితను అరెస్టు చేసిన సందర్భంగా ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ వాదనలకు దిగిన విషయమై ఆగ్రహం వ్యక్తం చేసిన ఈడీ అధికారులు దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని చెప్పినా పోలీసులకు మాత్రం ఎలాంటి ఫిర్యాదు అందలేదు. జూబ్లీహిల్స్‌లోని కవిత ఇంట్లో శుక్రవారం సాయంత్రం ఈ ఘటన జరగడం తెలిసిందే. సుప్రీం కోర్టులో విచారణ జరుగుతుండగా కవితను ఎలా అరెస్టు చేస్తా రని కెటిఆర్ ఈడీ అధికారులను ప్రశ్నించడం తెలిసిందే. దీంతో పాటు ట్రాన్సిట్ వారెంట్ లేకుండా ఎలా అరెస్టు చేస్తారని వారితో వాదనలకు దిగడం విదితమే. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఈడీ జాయింట్ డైరక్టర్ భానుప్రియ మీనా నిబధనలు మాకు చెప్పకండి, అసలు మీరు లోపలికి ఎలా వచ్చారు, ఎందుకు వచ్చారు, ఎవరు అను మతించారు. ఒక క్రిమినల్‌కు సోదరుడు మీరు...అంటు ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు మీరు వెంటనే వెళ్లిపోండి, దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తాం అని చెప్పారు. ఇదంతా మీడియాలో ప్రముఖంగా వచ్చింది. దీంతో ఈడీ అధికారులు కెటిఆర్‌పై పోలీసులకు ఫిర్యాదు చేస్తారని వార్తలు వచ్చాయి. దీనిపై శనివారం నాడు మీడియా ప్ర తినిధులు బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లో వాకబు చేయగా ఈడీ అధికారుల నుంచి తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

## నెహ్రూ జూ పార్కులో 125 యేళ్ల తాబేలు మృతి



**హైదరాబాద్ (చార్మినార్), మార్చి 16, ప్రభాతవార్త:** హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పుర శివారులో ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కుకు చెందిన మగ తాబేలు శనివారం మృతి చెందింది.గత వారం రోజుల నుంచి తాబేలు కొద్దిగా మాత్రమే ఆహారం తీసుకుంటున్నది.జూపార్కుకు చెందిన ఈ మగ తాబేలు 125 సంవత్సరాలు జీవించింది.వృద్ధాప్య కారణంగా తాబేలు మృతి చెందిందని జూపార్కు అధికారులు వెల్లడించారు.నాంపల్లి పబ్లిక్ గార్డెన్ ఆవరణలో ఉండే జూపార్కు (బాగ్ఇఆమ్)ను 1963లో హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పుర శివారులో ఉన్న జూపార్కుకు తరలించారు.1963 నుంచి తాబేలు నెహ్రూ జూలాజికల్ పార్కులో ఉంది. కాగా 1963 కంటే ముందు నిజాం ప్రభుత్వం కాలంలో నగరంలోని నాంపల్లి పబ్లిక్ గార్డెన్ ఆవరణలోని బాగ్ ఇ ఆమ్ పేరుతో జూపార్కు ఉండేది.నిజాం కాలంలో దాదాపు 1899 సంవత్సరం నుంచి బాగ్ఇఆమ్‌లో తాబేలు ఉన్నటు సమాచారం.జూ పార్కులో ప్రస్తుతం 95 సంవత్సరాలు వయస్సుగల తాబేలు,25 సంవత్సరాలు వయస్సు గల మగ,20 సంవత్సరాలు వయస్సు గల ఆడ తాబేలు ఉన్నాయి.శనివారం మృతి చెందిన మగ తాబేలుకు జూపార్కుకు చెందిన వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎంఎ హకీం బృందం ఆధ్వర్యంలో వైద్యులు పోస్టుమార్టం నిర్వహించారు.వృద్ధాప్య కారణంగా మృతి చెందిన తాబేలును జూపార్కులో ఖననం చేశారు.

## లిక్కర్‌స్కాం కేసు.. కవిత అరెస్టుతో బిజెపికి ఎలాంటి సంబంధం లేదు

### రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి) మార్చి 16, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఎమ్మెల్సీ కల్వ కుంట్ల కవిత అరెస్టుకు బిజెపికి ఎలాంటి సంబంధం లేదని రాజ్యసభ సభ్యుడు, బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ స్పష్టం చేశారు. యేడాదికాలంగా ఇడి ఈ కేసులో దర్యాప్తు జరుపుతోందని, ఢిల్లీప్రభుత్వంలోని పెద్దలపై ఈ కేసులో అనేక ఆరో పణలు వచ్చాయని, ఆ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి గత కొన్నేళ్ల నుంచి జైలులోనే ఉన్నారని, లిక్కం స్కాం కేసులో కవితకు సంబంధం ఉందో లేదా ఆవిడే చెప్పాలని లక్ష్మణ్ అన్నా రు. శనివారం బాగ్‌లింగంపల్లిలో ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ దర్యాప్తు సంస్థలు నిష్పక్షపాతంగా, ఆధారాలతో కవితను అరెస్టు చేస్తే దానిని రాజకీయానికి ముడి పెడుతున్నారన్నారు. తప్పు చేసిన వారిని వదిలే ప్రసక్తే లేదని, తప్పు చేసిన వారు ముఖ్యమంత్రైనా, కుటుంబ సభ్యులైనా శిక్షార్హులేనని స్పష్టం చేశారు. కోర్టులో తమ వాదన చెప్పుకునే అవకాశం కవితకు ఉంటుందని అన్నారు. బిఆర్ఎస్ హయాంలో ప్రజల ఆస్తులను దోచుకున్నారని, కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో భారీ అవినీ తికి బిఆర్ఎస్ నేతలు పాల్పడ్డారని చెప్పారు. కాంగ్రెస్ కూడా అవినీతి పార్టీనే అంటూ విమర్శలు గుప్పించారు. డాక్టర్ కె.లక్ష్మణ్ వెంట కార్పొరేటర్ చారి, బిజెపి నేత టి.నవీన్ ముదిరాజ్, జివి.గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కులగణనతోనే అన్నివర్గాలకు సామాజిక న్యాయం

### ప్రొఫెసర్ మురళీమనోహర్

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** కులగణనతోనే అన్నివర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుందని పీపుల్స్ కమిటీ ఆన్ క్యాస్ట్ సెన్సెస్ ప్రతినిధి ప్రొఫెసర్ మురళీమనోహర్ తెలిపారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ప్రజాతెలంగాణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమగ్రకుల గణన వల్ల సామాజిక ,విద్యాపర, సాంస్కృతి, ఉద్యోగ,సంపద రాజకీయం ,వృత్తిపరమైన సమాచారం లభిస్తుందన్నారు.

ఈ సమాచారం ఆధారంగానే సంక్షేమం, అభివృద్ధి సంబంధిత కార్యక్రమాల రూపకల్పన, వెనకబడిన వర్గాల గుర్తింపు ,రిజర్వేషన్లు నిజమైన లబ్దిదారులకు అందుతాయన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మాణం చేసి జీవోను తీసుకువచ్చిందని దానిని వెంటనే అమల్లోకి తీసుకురావాలన్నారు. బిసిలకు సంబంధించి బిసి కమిషన్ సహాయాన్ని తీసుకోవాలని నిపుణులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసి వారి పర్యవేక్షణలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అమలు చేయాలన్నారు. ఈసమావేశంలో దేవళ్ల సమ్మయ్య, ప్రొఫెసర్ తిరుమలి, ప్రొఫెసర్ పి.నరేంద్రబాబు, డాక్టర్ పృథ్వీరాజ్, వినోద్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పిఠాపురం వర్మకు ఎంఎల్‌సి తథ్యం చంద్రబాబు భరోసా

### పవన్ కళ్యాణ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తా: పిఠాపురం టిడిపి ఇంచార్జి వర్మ




**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 16, ప్రభాతవార్త :** తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి అధికారం చేపట్టగానే మొట్ట మొదటి జాబితాలో ఎమ్మెల్సీ కోటాలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిఠాపురం మాజీ శాసనసభ్యులు ఎస్వీఎస్ఎన్ వర్మను ఎమ్మెల్సీ పదవితో ఉన్నతంగా గౌరవిస్తానని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భరోసా ఇచ్చారు. జనసేన అధినేత పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ పిఠాపురం నుంచి పోటీ చేస్తున్నట్లు ప్రకటించడంతో ఒక్కసారిగా టిడిపి జనసేన పొత్తులో గందరగోళ వాతావరణానికి దారితీసింది. దాంతో అప్పటి వరకు కష్టాలలో ఇబ్బందుల్లో ఉన్న తెలుగుదేశం పార్టీని కంటికి రెప్పలా కాపాడిన మాజీ శాసనసభ్యులు ఎస్వీఎస్ఎన్ వర్మ అభిమానులు నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేసి పార్టీ నుండి వీడెందుకు సిద్ధమయ్యారు. పరిస్థితిని గమనించిన అధిష్టానం హుటాహుటీన వర్మను హైదరబాద్‌కు పిలిపించి చంద్రబాబు చర్చలు జరిపారు. అప్పటివరకు జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ భీమవరం నియోజకవర్గం నుండి పోటీ అనుకున్నామని పిఠాపురం కాదని చంద్రబాబు చెప్పుకొచ్చారు. పవన్‌కళ్యాణ్ పిఠాపురం నుండి పోటీని ప్రకటించగానే స్థానికంగా కార్యకర్తలకు నాయకులకు పార్టీని కాపాడుకొచ్చిన వర్మకు ఇబ్బంది ఉంటుందని దాన్ని కాదనని తప్పనిసరి పరిస్థితుల్లో పొత్తు ధర్మం పాటించాలని టిడిపి శ్రేణులకు చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. పిఠాపురం నియోజకవర్గంలో పోటీ చేసి ఎమ్మెల్యే అయినా అవ్వకపోయినా పోటీ లేకుండా అధికారంలోకి రాగానే తొలి జాబితాలో ఎమ్మెల్సీ కోటాలో వర్మకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవంగా సత్కరించడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు ఎమ్మెల్యే వర్మ రానున్న రోజుల్లో ఎమ్మెల్సీ వర్మ కానున్నారని చంద్రబాబు తెలిపారు. అదేవిధంగా అభివృద్ధి దిశలో క్షత్రియ సామాజిక వర్గానికి ప్రత్యేక కార్యాచరణ జరుగుతుందని అందులో వర్మకు తొలి ప్రాధాన్యత ఉంటుందన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు వర్మపై ఉన్న అభిమానాన్ని పవన్ కళ్యాణ్‌పై చూపించి పిఠాపురంలో పవన్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. పవన్‌కళ్యాణ్ గత ఎన్నికల్లో ఎన్డీఏ అధికారంలోకి రావాలి అని పోటీ చేయకుండా పవన్‌కళ్యాణ్ మద్దతు ఇచ్చిన వ్యక్తి. పిఠాపురం నియోజకవర్గంలో టిడిపి కార్యకర్తలు వర్మ పోటీ చేస్తే ఎలా కష్టపడతారో అలాగే పవన్‌కళ్యాణ్‌కి ఎన్నికల్లో కష్టపడి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చంద్రబాబు తెలిపారు.

# ఊబకాయం తగ్గేదెలా ?



ప్రస్తుత సమాజంలో ఊబకాయం ఎంతో ప్రమాదకరంగా పరిణమిస్తోంది. ఆరోగ్య సమస్యల్లో ఇది ప్రధాన సమస్యగా మారుతోంది. మారుతున్న జీవన విధానంలో ఆహార అలవాట్లు మారుతుండటం ఊబకాయం (ఒబెసిటీ) వ్యాధికి కారణమని వైద్యనిపుణులు పేర్కొంటున్నారు. శారీరక వ్యాయామం లేకపోవడం ఇందుకు కారణం. పెద్దలతో పాటు చిన్నారులు ఊబకాయం బారినపడడం ఆందోళన కల్గిస్తుంది.

**సమస్య ఇలా..** పెద్దవారిలో సహా, చిన్నపిల్లలు 20 శాతం ఈ ఊబకాయం వ్యాధి బారినపడుతున్నారు. నెయ్యి, డాల్డా, నూనె అధిక మోతాదులో కలిసిన ఆహార పదార్థాలు ఎక్కువగా తినటంతో రక్తంలో కొవ్వు శాతం పెరుగుతుంది. దీని కారణంగా ఊబకాయ బాధితుల్లో 40 శాతం మంది గుండెపోటుకు గురవుతున్నారు. అధిక రక్తపోటు, మధుమేహం సమస్యలు వీరిని పట్టిపీడిస్తున్నాయి. పక్షవాతం, నరాల సమస్యలు వంటివి దారితీస్తున్నాయి. గత పదేళ్లలో ఆహార అలవాట్లు ఇతరనరతా కారణాల వల్ల చిన్నారుల్లో ఊబకాయ సమస్యలు తీవ్రంగా ఉంది.

**ముందు జాగ్రత్తలు..**
సమతుల్యమైన ఆహారపు అలవాట్లు రోజు తీసుకోవాలి. వ్యాయమాన్ని కొనసాగిస్తే బరువు పెరగకుండా కాపాడు కోగలుగుతాం. ఒబెసిటీకి గురయ్యాక చేసే వర్కవుట్ల కంటే ముందస్తూ జాగ్రత్తలు పాటించాలి.

**వ్యాయమాలు చేయాలి...**
చాలామంది ఒబెసిటీకి గురవుతుంటారు. మొదటి నుంచే బరువు పెరుగకుండా సమతుల్యత పాటిస్తే బరాయాన్ని కచ్చితంగా నివారించవచ్చు. మంచి ఆహారపు అలవాట్లు, మానసిక ప్రశాంతత, రోజు వ్యాయమాలు చేయాలి.

**జాగ్రత్తలు ఇవే..**

★. ఊబకాయ సమస్యతో బాధపడేవారు శరీర బరువు తగ్గాలంటే వారంలో రెండు రోజులు ఉపవాసం చేయాలి. ★ 20 ఏళ్ల దాటినవారు ప్రతీరోజు 2,500 కేలరీలు తీసుకోవాలి. ఏ ఆహారం తీసుకున్న ఈ కెలరీలు దాటకుండా చూసుకోవాలి. మిగిలిన రెండు రోజుల్లోకేవలం పావు వంతు అంటే 500 కేలరీలు మాత్రమే తీసుకోవాలి.

★. కార్బొహైడ్రేట్లు తక్కువగా ప్రోటీన్లు అధికంగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవాలి. కూరగాయలతోపాటు అన్నానికి బదులు రాగి, జొన్న, చేపలు, చికెన్ తీసుకోవాలి.

★ కాఫీ టీ తీసుకోవచ్చు. తరచూ నీటిని తాగుతూ ఉండాలి. □

# ప్రత్యేకత ఉంటేనే విజయం సాధిస్తాం..

**బెంగళూరుకు చెందిన వీణా అంబరీష బస్సు ప్రమాదంలో కుడి కాలిని కోల్పోయింది. ఆ తరువాత డిప్రెషన్ బారిన పడింది. ఆ చీకటి నుంచి అతి కష్టం మీద బయటపడి అర్థంతరంగా ఆగిపోయిన చదువును కొనసాగించింది. ఆ తరువాత ఎంబిఎ చేసింది. 'కరీ దోశ' ఫుడ్ స్టాల్ ప్రారంభించి తన కాళ్ల మీద తాను నిలబడుతూ ఎంతో మందికి స్ఫూర్తి ఇస్తోంది వీణా అంబరీష.**



కొన్ని సంవత్సరాల క్రితం..
భరతనాట్యం డ్యాన్సర్ అయిన వీణ తన ఆరంగేట్రం కోసం సన్నాహాలు చేసుకుంటోంది. కాలేజీకి వెళ్లడానికి రోడ్డు దాటుతున్నప్పుడు బస్సు ఢీకొట్టడంతో ప్రమాదానికి గురైకుడికాలు కోల్పోయింది. హాస్పిటల్ నుంచి డిశ్చార్జి అయిన తరువాత వాకింగ్ స్టిక్‌తో నడవడం మొదలుపెట్టింది. చాలా కష్టంగా అనిపించేది. భరతనాట్య కళాకారిణిగా పేరు తెచ్చుకోవాలని ఎన్నో కలలు కన్న వీణ తనకు జరిగిన ప్రమాదాన్ని జీర్ణించుకోలేకపోయింది. కలల రెక్కలు విరిగిన బాధ ఆమె కళ్లలో కన్నీరై కనిపించేది.

నాకు ఇలా జరగిందేమిటి! అని ఒకటికి పదిసార్లు అనుకోవడంవల్ల వీణ పరిస్థితి ఎక్కడి దాకా వెళ్లిందంటే.. ఆత్మ హత్య చేసుకోవడం తప్ప మారోదారి లేదు అని బలంగా అనుకునేంతగా. అయితే వీణ తన నిర్ణయం మార్చుకోవడానికి ఒక దృశ్యం కారణం అయింది. ఆ దృశ్యం తనకు వేకప్-కాల్‌గా పనిచేసింది. ఫిజికల్ డిజేబిలిటీ సర్టిఫికెట్ తీసుకోవడానికి విక్టోరియా హాస్పిటల్‌కు వెళ్లిన వీణ అక్కడ ఒక మహిళను చూసింది. ఆమెకు రెండు కాళ్లు లేవు. ఆమె తన బిడ్డను లాలిస్తూ బువ్వ తినిపిస్తోంది. ఒక క్షణం ఆమె ముఖం వైపు చూసింది వీణ. రవ్వంత బాధ కూడా ఆమె ముఖంలో కనిపించలేదు. జీవనోత్సాహంతో ఆ ముఖం వెలిగిపోతోంది. తాను ఏవైతే పెద్ద సమస్యలు అనుకుంటుందో అవి గాలిలో దూదిపింజల్లా ఎగిరిపోయాయి. ఈ ఒక్క దృశ్యం వీణ ఆలోచనలో పూర్తి మార్పు తీసుకువచ్చింది. 'ఏదో సాధించాలి' అనే ఉత్సాహం మనసులోకి వచ్చింది. ఆగిపోయిన చదువును కొనసాగించింది. మంచి మార్కులతో పరీక్షలు పాసైంది. ఆ తరువాత ఎంబిఎ పూర్తి చేసింది. బ్యాంకులలో సేల్స్ ఆఫీసర్‌గా, ఐటీ పరిశ్రమలో సాఫ్ట్‌వేర్ టెస్టర్‌గా పనిచేసింది. ఒకవైపు గంటల కొద్దీ చేసేత ఉద్యోగం.. మరోవైపు పిల్లల అలనా పాలనా కష్టమనిపించింది. ఒక సౌత్ అమెరికన్ కంపెనీలో పనిచేస్తున్నప్పుడు ఎడతెగకుండా జరిగే మీటింగ్‌లు, పనిభారం వల్ల కాలికి ఇన్‌ఫెక్షన్ వచ్చి హాస్పిటల్‌లో పదిహేను రోజులు ఉండాల్సి వచ్చింది. ఈ సమయంలోనే సొంతంగా ఏదైనా చేయాలని నిర్ణయించుకుంది వీణ. దానికి ఫిట్‌నెస్ ట్రెయినర్ అయిన ఆమె భర్త ప్రోత్సాహం తోడైంది. గత సంవత్సరం బెంగళూరులో 'కరీ దోశ' పేరుతో దోశ



స్టాల్ మొదలు పెట్టినప్పుడు 'ఎంబిఎ చదివి ఇదేమిటీ' అన్నట్లుగా మాట్లాడారు కొద్దిమంది. వారి మాటలేమీ పట్టించుకోలేదు వీణ. ప్రత్యేకత ఉంటేనే ఫుడ్ స్టాల్ అయినా పెద్ద వ్యాపారమైనా విజయం సాధిస్తుంది. మరి 'కరీ దోశ' స్పెషల్ ఏమిటి? కరీదోశ ! తమిళనాడులోని మధురై ప్రాంతంలో 'కరీ దోశ'గా పిలిచే వేడి వేడి దోశ దానిపై ఆమ్లెట్, మటన్ కీమా చాలా ఫేమస్. కరీ దోశ బెంగళూరులో కూడా హిట్ అయింది. ఈ దోశ కోసం కస్టమర్‌లు పొద్దున్నే లైన్ కడతారు.

స్టాల్ ప్రారంభించడానికి ముందు 'కరీ దోశ' రుచులలో ప్రావీణ్యం సంపాదించడానికి రెండు నెలల పాటు ఇంట్లోనే ఉంది మీణ. వంటగది తన పాఠశాలగా, ప్రయోగశాలగా మారింది. 'కరీ దోశ' స్టాల్ పొద్దున ఏడు నుంచి మధ్యాహ్నం పన్నెండు వరకు అందుబాటులో ఉంటుంది. ఇక మిగిలిన సమయమంతా ఇంట్లోనే పిల్లలతో గడుపుతుంది వీణ.

**చిరునవ్వే సందేశం..** బాధ లేనిది ఎవరికి? బాధ పడుతూ కూర్చోవడం కంటే దాని నుంచి బయట పడడానికి కొత్తబాట వెదకాలి. మనకంటే ఎక్కువ బాధలు పడుతున్న వారు, పెద్ద పెద్ద సమస్యల్లో ఉన్న వారు ఎంతోమంది మన చుట్టుపక్కలే ఉన్నారు. అంత కష్టంలోనూ వారి పెదవి మీద కనిపించే చిరునవ్వు మనకు సందేశాన్ని ఇచ్చి ముందుకు నడిపిస్తుంది. □

# హద్దులు తప్పనిసరి..




**భార్యాభర్తల మధ్య ఎంత ప్రేమైనా ఉండొచ్చు. కానీ కొన్ని హద్దులు మాత్రం తప్పనిసరిగా ఉండాలి. అవే భవిష్యత్తులో మీరు**

★ పెళ్లి నిశ్చయం అవగానే అతనితో ప్రతి చిన్న విషయాన్నీ చర్చించడం మొదలు పెడుతున్నారా? ఈ తీరు సరి కాదు. అప్పటికి అవి సంతోషంగా అనిపించినా తర్వాత అవే సమస్యలుగా మారతాయి. మన ఇష్టాయిష్టాలను పంచుకోవడంలో తప్పులేదు. కానీ మన గతం గురించి పూసగుచ్చినట్లు ప్రతిదీ చెబితే భవిష్యత్తులో వైవాహిక జీవితంలో సమస్యలు తలెత్తవచ్చు.

★. మీ బలహీనతలను అవతలి వారితో విపులంగా పంచుకోవడమూ మంచిది కాదు. భవిషత్తులో అవే వారికి ఆయుధాలుగా మారతాయి.

★ మనమధ్యలో డబ్బు ప్రస్తావన రాకూడదు లాంటి మాటలు పక్కనపెట్టి.. ఆర్థికాంశాల గురించి తప్పనిసరిగా మాట్లాడుకోవాలి. జీతం.. ఖర్చులు వంటివి ముందుగానే ప్రణాళిక వేసుకుంటే మంచిది. ఇద్దరూ ఉద్యోగస్థులైతే ఇంటిపని పంచుకోవడం వంటివి చర్చించు కోవడం తప్పనిసరి. అవతలి వ్యక్తి వీటికి సానుకూలంగానే ఉన్నారా తెలుసుకోండి. లేంటే పెళ్లి తర్వాత చిన్న విషయాలు అనుకున్నవే పెద్దగా మారి ఇబ్బందులు తెచ్చిపెడతాయి. □

# కుంగుబాటుని గుర్తించడం ముఖ్యం..



**వెనుకపడుతుంటారు. అలసట, ఇతరత్రా ఆందోళనలు అన్నీ సాధారణమే అని కొట్టిపారేస్తుంటారు. కానీ, దీన్ని నియంత్రించకపోతే మరెన్నో అనారోగ్యాలకు దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు మానసిక నిపుణులు. మరి దీన్నెలా గుర్తించాలో తెలుసా?**

♦ ఒక్కోసారి కంటిమీదకు కనుకురాదు. వచ్చినా కలత నిద్రే. మరోసారి ఏడెనిమిది గంటలు నిద్రపోయాక కూడా అలసటగానే అనిపిస్తుంది. ఈ అలసట మనసునే కాదు.. శరీరాన్నీ ప్రభావితం చేస్తుంది. దాంతో ఒళ్లునొప్పులూ, తలనొప్పి వంటివి సహజంగానే ఇబ్బంది పెడతాయి. వీటికి ఒత్తిడీ, కుంగుబాటే కారణం కావొచ్చట. మరి ఇలాంటి లక్షణాలు తరచూ కనిపిస్తుంటే చికిత్స తీసుకోవడానికి వెనుకాడొద్దు!

♦ చిన్నచిన్న విషయాలు గుర్తుండవు. తెలియని దిగులు వెంటాడుతుంది. దేనిమీదా ఏకాగ్రత ఉండదు. అప్పటికప్పుడు భావోద్వేగాల్లో తీవ్ర మార్పులు కనిపిస్తాయి. చిన్న విషయానికే ఏడవడం, తీవ్రమైన కోపం, అపరాధభావం వంటివన్నీ కలగలపి కనిపిస్తుంటాయి.

♦. లైంగిక వాంఛలు తగ్గడం కూడా కుంగుబాటు లక్షణమే. మెదడులోని అనేక విషయాలు అలజడి రేపడమే ఇందుకు కారణం. ఎక్కువ రోజులు భాగస్వామికి దూరంగా ఉండటానికి యత్నిస్తుంటే ఓసారి వైద్యులను సంప్రదించడమే మేలు. □

# వేసవిలో ఫిదా చేసే ఫలూదా !

చిక్కని పాలతో చల్లటి ఐస్‌క్రీమ్ జోడీ.. చలువ చేసే సబ్జా/చియా గింజలు.. తోడుగా సేమ్యా.. తియ్యటి చాక్లెట్, తాజా పండ్లు.. పోషకాల డ్రైఫ్రూట్స్.. ఆకర్షించే టూటీఫ్రూటీలు..చిట్టి చెర్రీలు.. అన్నీ కలసి.. మండే ఎండల్లో నోటికి రుచకరమైన ఫలూదాను అందిస్తున్నాయి. మరెందుకాలస్యం తయారు చేద్దామా మరి.

## చాక్లెట్..

**కావాల్సినవి :** పాలు-నాలుగు కప్పులు, కోకో పొడి, కస్టర్డ్ పొడి, సబ్జా గింజలు, డ్రై ఫ్రైట్స్ తరుగు-రెండు చెంచాల చొప్పున, సేమ్యా-పావు కప్పు, చాక్లెట్ సిరప్ (సూపర్ మార్కెట్‌లో దొరుకుతుంది) అర కప్పు, నచ్చిన ఐస్‌క్రీమ్ రెండు స్కూప్‌లు, పాలు 550 ఎం.ఎల్., చాక్లెట్ ముక్కలు - కొన్ని.

**తయారీ :** పొయ్యి మీద గిన్నె పెట్టి అర లీటరు పాలు పోసి వేడి చేయాలి. పావు కప్పు పాలలో కోకో పొడి, కస్టర్డ్ పొడి వేసి ఉండలు లేకుండా బాగా కలపాలి. నాలుగైదు నిమిషాలు మరిగించాలి. స్టవ్ కట్టేసి చల్లార్చాలి. ఆ తర్వాత గంటపాటు ఫ్రిజ్‌లో పెట్టాలి. మరో చిన్న గిన్నెలో సబ్జా గింజలు వేసి, నీళ్ల పోసి నానబెట్టాలి. ఆ తర్వాత గంటపాటు ఫ్రిజ్‌లో పెట్టాలి. మరో చిన్న గిన్నెలో సబ్జా గింజలు వేసి, నీళ్ల పోసి నానబెట్టాలి. వేరొక గిన్నెలో పావు కప్పు సేమ్యా తీసుకోవాలి. దీన్ని ఉడికించి చల్లార్చి పక్కన పెట్టుకోవాలి. కాజూ, పిస్తా, బాదం పలుకులను చిన్న ముక్కలుగా తరిగి పెట్టుకోవాలి. ఇప్పుడు రెండు గ్లాసులను తీసుకోవాలి. అందులో చాక్లెట్ ఫలుదా కోసం చాక్లెట్ సిరప్‌ను



వాడుకోవచ్చు. మొదట చెంచా చొప్పున చాక్లెట్ సిరప్‌ను గ్లాసుల్లో పోయాలి. మరికాస్త సిరప్‌ను గ్లాసు అన్ని వైపులా అతుక్కునేలా పోయాలి. కావాలనుకుంటే మరో చెంచానూ వేసుకోవచ్చు. ఇందులో రెండు చెంచాల చొప్పున సేమ్యా, నానబెట్టిన సబ్జాగింజలు, డ్రై ఫ్రూట్ తరుగు వేయాలి. ఆ తర్వాత తయారుచేసి పెట్టుకునన పాల మిశ్రమాన్ని పోయాలి. ఆ పైన ఐస్‌క్రీమ్‌ను వేయాలి. నచ్చిన ఐస్‌క్రీమ్ ప్లేవర్‌ను వాడుకోవచ్చు. ఐస్‌క్రీమ్ ఎకునకవగా ఇష్టపడేవారు రెండు స్కూప్‌లూ వేసుకోవచ్చు. దీనిపై చాక్లెట్ ముక్కలు, డ్రైఫ్రూట్స్ తరుగుతో గార్నిష్ చేసుకుంటే నోరూరించే చాక్లెట్ ఫలూదా రెడీ.

## పాన్ రబ్డీ ..

**కావల్సినవి :** తమలపాకులు-నాలుగు, జీలకర్ర-చెంచా, యాలకులు-రెడు, గుల్‌ఖండ్-పెద్ద చెంచా, కండెన్స్‌డ్ మిల్క్-70 ఎం.ఎల్. ఆర్గానిక్ ఫుడ్ కలర్-పావు చెంచా, కార్న్‌ఫ్లోర్-పెద్ద చెంచా, టూటీ ఫ్రూటీ, ఫుగర్ కన్‌ఫెట్టి (సూపర్ మార్కెట్‌లో దొరుకుతుంది), కొబ్బరి తురుము-రెండు చెంచాల చొప్పున, చియా గింజలు-చెంచా, పాలు-550 ఎం.ఎల్., సేవ్-పావు కప్పు, గులాబీ రేకలు, కిస్‌మిస్‌న-కొన్ని.

**తయారీ :** గిన్నెలో కార్న్‌ఫ్లోర్ వేసి, 50 ఎం.ఎల్.పాలు పోసి ఉండలు లేకుండా కలిపి పెట్టుకవోఆలి చినన గిన్నెలో చియావిత్తనాలు వేసి, నీళ్ల పోసి అరగంట నానబెట్టాలి. ఇంకొక గిన్నెలో తమలపాకులు, జీలకర్ర, యాలకులు, గుల్‌ఖండ్, కండెన్స్‌డ్ మిల్క్, ఫుడ్ కలర్ వేసి మిక్సీ పట్టుకోవాలి. పొయ్యి మీద గిన్నె పెట్టి పాలు పోసి వేడి చేయాలి. అవి మరుగుతున్నప్పుడు ముందుగా కార్న్‌ఫ్లోర్ ద్రవం. ఆ తర్వాత తమలపాకు మిశ్రమం చేసి బాగా కలపాలి. ఆ తర్వాత పది నిమిషాలు చల్లార్చాలి. ఈ ద్రవాన్ని 40 నిమిషాలు ఫ్రిజ్‌లో పెట్టాలి. ఈ సమయంలోనే చిన్న గిన్నెలో టూటీ ఫ్రూటీ, షుగర్ కన్‌పెట్టి, కొబ్బరి తురుము వేసి కలిపి పెట్టుకోవాలి. ఇప్పుడొక పాత్రలో కొన్ని నీళ్ల పోసి పొయ్యి మీద పెట్టి మారిగించాలి. ఈ నీళ్లలో సేవ్ వేసి బాగా కలుపుతూ ఉడికించాలి. ఆ తర్వాత ఏడెనిమిది నిమిషాలు చల్లార్చాలి. గాజు గ్లాసులో నానబెట్టుకున్న చియా గింజలు, టూటీఫ్రూటీ మిశ్రమం, ఉడికించిన సేవ్, ఫుడ్ కలర్.. ఇలా ఒకదాని తర్వాత మరొకటి వేసి తమలపాకు మిశ్రమాన్ని పోయాలి. చివరగా ఐస్‌క్రీమ్‌ను వేసుకోవాలి. కిస్‌మిస్, గులాబీ రేకలతో అలంకరించుకోవాలి.



## సేమ్యా కస్టర్డ్..

**కావల్సినవి :** నెయ్యి-అర చెంచా, సేమ్యా-అర కప్పు, చిక్కటి పాలు- నాలుగున్నర కప్పులు, కుంకుమ పువ్వు-పావు చెంచా, చక్కెర-పావుకప్పు, కస్టర్డ్ పౌడర్(వెనిల్లా ఫ్లేవర్)- రెండు పెద్ద చెంచాలు, సబ్జా గింజలు, దానిమ్మ గింజలు, యాపిల్, నట్స్, టూటీఫ్రూట్-రెండు పెద్ద చెంచాల చొప్పున, ద్రాక్ష-అయిదు, చెర్రీ-ఒకటి.

**తయారీ :** పొయ్యి మీద పాన్ పెట్టి నెయ్యి వేయాలి. అది వేడయ్యాక సేమ్యా వేసి చిన్న మంటపై లేత బంగారు రంగులోకి మారే వరకు వేయించి పెట్టుకోవాలి. పెద్ద గిన్నెలో పాటు పోసి, కుంకుమ పువ్వు వేసి గరిటెతో కలుపుతూ ఉండాలి. మరిగే సమయంలో వేయించిన సేమ్యాను జత చేయాలి. కాసేపటి తర్వాత చక్కెర వేసి కరిగించాలి. ఏడెనిమిది నిమిషాలు మరిగించాలి లేదా సేమ్యా మెత్తబడేవరకు ఉడికించాలి. చిన్న గిన్నెలో కస్టర్డ్ పౌడర్ వేసి కప్పు పాలు పోసి ఉండలు లేకుండా కలపాలి. ఇప్పుడీ కస్టర్డ్ ద్రవాన్ని మరిగే పాలలో పోసి బాగా కలపాలి. పాలు బాగా చిక్కబడి క్రీమీగా అయ్యేవరకు కలుపుతూనే ఉండాలి. కస్టర్డ్ సేమ్యాను పెద్ద గిన్నెలోకి మార్చాలి. దీన్ని పూర్తిగా చల్లార్చి రెండు గంటలు ఫ్రిజ్‌లో పెట్టాలి. గిన్నెలో రెండు పెద్ద చెంచాల సబ్జా గింజలు వేసి, నీళ్ల పోసి పావుగంట నానబెట్టాలి లేదా అవి బాగా నానే వరకు చూడాలి.



**సరింగ్ కోసం ...** పొడవాటి గాజు గ్లాసుల్లో నానబెట్టిన సబ్జా గింజలు, ఆ తర్వాత చల్లని వర్మిసెల్లీ కస్టర్డ్‌ను వేసుకోవాలి. పై భాగంలో దానిమ్మ గింజలు, ద్రాక్ష పండ్లు, యాపిల్ ముక్కలను వేసుకోవాలి. వీటిపై నుంచి పావు కప్పు చల్లటి వర్మిసెల్లీ కస్టర్డ్ మరోసారి పోయాలి. చివరగా నట్స్, టూటీఫ్రూటీలు చెర్రీలతో గార్నిష్ చేసుకుంటే సరి.

## పార్సీ

**కావాల్సినవి :** సబ్జా గింజలు చెంచా, నీళ్లు-కప్పు, రోజ్ సిరప్ -పెద్ద చెంచా, పాలు-అర కప్పు, వెనిల్లా ఐస్‌క్రీమ్ స్కూప్.

**తయారీ :** సబ్జా గింజలను నీళ్లలో వేసి అరగంట నానబెట్టాలి. ఇవి పూర్తిగా నీటిని పీల్చుకున్నాక, వీటిలో రోజ్ సిరప్ పోయాలి. అర కప్పు కాచి చల్లార్చిన చిక్కటి పాలను జత చేయిలి. చివరగా ఐస్‌నరకీమ్ వేసుకోవాలి. అంతే సంప్లీ, టేస్టీ పార్సీ ఫలూదా రెడీ. □



# భయం లేదిక



'నా ఆత్మ మీ మధ్యన ఉన్నది గనుక భయపడకుడి' (హగ్గయి 2:5), 'మీ హృదయమును కలవరపడనియ్యకుడి, వెరవనియ్యకుడి' (యోహాను 14:27). ఉదయం లేచిన దగ్గరన్నుంచి మనల్ని భయపెట్టేవి, కలవరపరిచేవి అనేకం జరుగుతూనే ఉంటాయి. లేదా ఆలోచనలు మనల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తుంటాయి. పిల్లల భవిష్యత్తు ఎలా ఉంటుంది, మనకు రోగాలొస్తాయేమో, ఆర్థిక పరిస్థితులు ఎప్పుడు మెరుగుపడుతాయి, వెంటాడే కుటుంబ సమస్యలు ఇలా ఒక్కటేమి! అన్నీ కలిపి మనల్ని నెమ్మదిగా ఉండనివ్వవు. ఈ పరిస్థితుల్లో దేవుడు మనకొక మంచి వాగ్దానం ఇస్తున్నాడు, 'భయపడకుడి' అని. మనం భయం లేకుండా జీవించాలంటే ఒక్కటే మార్గం, దేవుడితో పెనవేసుకుని జీవించడం. నిత్యం ప్రార్థన విజ్ఞాపనలతో దేవుడిని వేడుకుంటూ ఉండాలి. ఏ పరిస్థితుల్లోనైనా దేవుడిపై ఆధారపడి జీవించడం అలవర్చుకోవాలి. అనేకులు తమకు ఆస్తిపాస్తులు, బంధువర్గ బలం, కుటుంబసభ్యుల అండ వంటివాటిపై ఆధారపడి, నిర్భయంగా, ధైర్యంగా జీవిస్తుంటారు. అయితే మనకైతే దేవుడే మన బలం, శక్తి. ఆయనే మన సమస్త సమస్యలకు పరిష్కారకర్త. ఆయనే మన జీవితాన్ని నడిపించే నాయకుడు, నావికుడు. దేవుడిపై విశ్వాసంతో జీవించేవారు ధైర్యంగా జీవిస్తారు. అయినా మనం కూడా మనుష్యులమే కాబట్టి, అన్నిసార్లు ఆ ధైర్యం ఉండకపోవచ్చు. మన బలహీనతలను యేరిగిన దేవుడు 'భయపడకుడి' అని మనకు అభయం ఇస్తున్నాడు. కాబట్టి ముందుగా మనం నిత్యం దేవుడితో మన అనుబంధం, అన్యోన్నత ఏవిధంగా ఉందో పరిశీలించుకుంటూ ఉండాలి. పాపపులోకంలో మనం కూడా ఎన్నో తప్పిదాలు, పొరపాట్లను చేస్తుంటాం. అయితే మనస్ఫూర్తిగా దేవుడిని క్షమాపణ వేడుకుని, సరిచేసుకుని, ఆయన రక్తంలో మనల్ని మనం శుద్ధీకరించుకుని, దేవుడి సహవాసంలో ముందుకు సాగిపోవాలి. మనం దేవుడిపై ఆధారపడి జీవిస్తున్నాం అంటే మనమేదో పిరికివారంగా భావించకూడదు. ఆయన సర్వాధికారి, సార్వభౌమాధికారి, సమస్త సృష్టికర్త అయిన దేవాదిదేవుడికి మనల్ని మనం అర్పించుకుని, జీవించడం కంటే ధన్యకరమైనది మరొకటి లేదని గుర్తించాలి. కాబట్టి ధైర్యంగా దేవుడి సన్నిధిలోకి చేరి, మన సమస్యలను, భయాలన్నింటిని ఆయనకు విన్నవించుకుందాం.

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# ఆభరణాలు మన్నాలంటే ..

✻ అభరణాలను జాగ్రత్తగా వాడుకుంటే చాలాకాలం వస్తాయి. నగలను కొనేటప్పుడు వాటి ధరగూర్చి కాక నాణ్యతగూర్చి ఆలోచించడం ముఖ్యం.

✻ అభరణాలకు మురికిపడితే పాలిష్ పెట్టించకూడదు. పాలిష్ పెట్టించకుండా రెండు చెమ్చాల సర్ఫ్‌ఫౌడర్‌ను అరగ్లాసు నీటిలో కరిగించి ఆ మిశ్రమంలలో బంగారు నగలను ఒక రాత్రంతా నాననిచ్చి తెల్లవారాక బ్రష్‌తో శుభ్రపరుచుకోవాలి. ఆ పిదప క్లాత్‌తో తుడిచి పెట్టుకోవాలి. □



# ఐపిఎల్‌లో హై వోల్టేజ్ క్రేజ్

## ఈ జట్ల మధ్య ఉత్కంఠ పోరు



**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** ప్రపంచంలోనే అతి పెద్ద క్రికెట్ లీగ్ పోటీలుగా ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) గుర్తింపు తెచ్చుకుంది. ఇవి కేవలం ఆట మాత్రమే కాదు, కాసులు సైతం కురిపిస్తుంది. అందుకే ఈ ఐపీఎల్‌కు ఒక ప్రత్యేక ఉంది. ఈ లీగ్‌లో పాల్గొనేందుకు ప్రతీ క్రికెటర్ కలలు కంటాడు. ఇక ఐపీఎల్ సీజను ప్రారంభమైందంటే చాలు స్టేడియంలో అభిమానులు, ప్రేక్షకుల సందడి మామూలుగా ఉండదు. చప్పట్లు, కేరింతలో మార్మోగుతుంది. అటువంటి ఈ లీగ్‌లో ప్రతీ ఏటా 10 జట్లు ఒకదానిత ఒకటి రెండు సార్లు తలపడతాయి. ఇందులో మొదటి 4 జట్లు ప్లేఆఫ్‌కు అర్హత సాధిస్తాయి. అయితే కొన్ని మ్యాచ్‌లు సరదాగా అనిపించినా, టోర్నీలో మరికొన్ని జట్లు మాత్రం భీకర పోటీని తలపిస్తాయి. అటువంటి వాటిలో ముంబయి ఇండియన్స్-చెన్నై సూపర్ కింగ్స్ జట్లు ఒకటి. ఐపీఎల్‌లో అత్యంత ఎక్కువ ఫ్యాన్స్ బేస్ కలిగిన జట్లుగా ఉన్నాయి. అటు బ్రాండ్‌లో కాని, ఇటు ఆటలో కాని ఈ జట్లకు తిరుగు లేదు. ఇక ఐపీఎల్ హిస్టరీలో రోహిత్, ధోనీ అత్యంత సక్సెజ్‌ఫుల్ కెప్టెన్లుగా పేరొందారు.

వీరి మధ్య మ్యాచ్ అంటే ఫ్యాన్స్‌కు పూనకాలే. ఇరు జట్ల కెప్టెన్లు రోహిత్ శర్మ, ఎంఎస్ ధోనీ వ్యూహాత్మక గేమ్ ప్లానత్ మ్యాచ్‌ను మరింత ఆసక్తిగా, అత్యంత ఉత్కంఠంగా మారుస్తారు. ఇప్పటి వరకూ ఈ రెండు జట్ల మధ్య జరిగిన అనేక మ్యాచ్‌లు ప్రేక్షకులు, అభిమానులను మునివేళ్లపై నిలబెట్టాయి. బంతికి బంతికి అభిమానుల్లో నరాలు తెగే ఉత్కంఠను రేకెత్తిస్తూ సాగే ముంబాయి-చెన్నై మ్యాచ్‌లకు వ్యూవర్‌షిప్ కూడా ఎక్కువే. ఇంకా కొన్ని సార్లు ఇరు జట్లకు చెందినస్టార్ ప్లేయర్ల మధ్య గొడవులు జరిగిన సందర్భాలు కూడా ఉన్నాయి ధోని దెబ్బకు ప్రత్యర్ధి జట్టు వణికిపోతుంది. కానీ చెన్నై సూపర్ కింగ్స్‌ను ముంబాయి ఇండియన్స్ ఏకంగా 20 సార్లు చిత్తుగా ఓడించింది. ఐపీఎల్ చరిత్రలో చెన్నైను ఏ జట్టు కూడా ఇన్నిసార్లు ఓడించ లేకపోవడం విశేషం. ఈ రెండు జట్ల మధ్య జరిగే మ్యాచ్ యుద్ధం ఎప్పటికీ తారా స్థాయిలోనే ఉంటుంది.

అలాగే కోల్‌కతా నైట్ రైడర్స్-రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు మధ్య మ్యాచ్‌కు మంచి క్రేజ్ ఉంటుంది. ఈ రెండు జట్లు తలపడుతున్నాయంటేనే స్టేడియంలో వాతావరణం హీటెక్కుతుంది. గతంలో గంభీర్ కేకేఆర్‌కు ప్రాతినిధ్యం వహించిన సమయంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుతో మ్యాచ్ పవర్ ఫ్యాక్ట్‌గా ఉండేది. స్టార్ ప్లేయర్లు గంభీర్-విరాట్ మధ్య మైదానంలో కూడా పలుమార్లు వివాదం జరిగింది. దీంతో ఈ రెండు జట్లు ఎప్పుడు తలపడ్డా, ఫ్యాన్స్ దీన్ని హై వోల్టేజ్ మ్యాచ్‌లాగానే భావిస్తారు. గతంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుని ఐపీఎల్ చరిత్రలోనే అతి తక్కువ స్కోర్ (49)కే ఆల్ ఔట్ చేసిన ఘనత కూడా కోల్‌కత్తా నైట్ రైడర్స్‌దే. ఇక గంభీర్ మళ్లీ రాయల్ ఛాలెంజర్స్‌తో చేరడం వల్ల ఈసారి కూడా రాయల్ ఛాలెంజర్స్‌తో మ్యాచ్ ఫ్యాన్స్‌కు ఫుల్ కిక్‌ను ఇస్తుంది.



## ఐపిఎల్‌లో చెత్త రికార్డు చేసిన టాప్ 10 ఆటగాళ్లు

### రెండో స్థానంలో హిట్ మ్యాన్ రోహిత్ శర్మ

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024 టోర్నీ 17వ సీజన్ మరో ఐదు రోజుల్లో ప్రారంభం కాబోతున్న దృష్ట్యా అందరి దృష్టి వీటిపైనే పడింది. టీ 20లో సూపర్ షాట్లు, భారీ స్కోర్లు, సిక్స్‌లు, ఫోర్లు మాత్రమే కాదు వద్దనుకునే రికార్డులు కూడా ఉంటాయి. అందులో ఒకటి డకౌట్. క్రికెట్‌లో డకౌట్ అవ్వడం ఏ ప్లేయర్‌కు ఇష్టం ఉండదు. కానీ కొంత మంది ఆటగాళ్లు మాత్రం సున్నాతో పెవిలియన్ చేరుకుంటారు. ఈ నేపథ్యంలో ఐపీఎల్‌లో అత్యధిక గోల్డెన్ డక్‌లు చేసి చెత్త రికార్డు చేసిన టాప్ 10 ఆటగాళ్లను గూర్చి తెలుసుకోవాల్సిన అవసరం కూడా ఉంది. ఇక ఐపీఎల్ చరిత్రలో అత్యంత విజయవంతమైన కెప్టెన్ రోహిత్ శర్మ పేరు మీద ఓ పేలవ రికార్డు కూడా ఉంది. ఐపీఎల్‌లో అత్యధిక గోల్డెన్ డక్‌లు చేసిన ఆటగాళ్లలో దినేశ్ కార్తిక్ మొదటి స్థానంలో ఉంటే హిట్ మ్యాన్ రోహిత్ శర్మ రెండో స్థానంలో ఉన్నాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుకు చందిన దినేశ్ కార్తిక్ 242 మ్యాచ్‌ల్లో 17 సార్లు డకౌట్ అయ్యాడు. కొన్ని సీజన్లలో కోల్‌కత్తా నైట్ రైడర్స్‌కు కెప్టెన్‌గా కూడా వ్యవహరించాడు. ఇక ముంబాయి ఇండియన్స్ మాజీ కెప్టెన్ హిట్ మ్యాన్ ఐపీఎల్‌లో 243 మ్యాచ్‌లు ఆడి 16 సార్లు డకౌట్ అయ్యాడు. ముంబాయి ఇండియన్స్ సారధిగా 5 సార్లు టైటిల్ గెలిచిన రికార్డ్ రోహిత్ శర్మ సొంతం. అలాగే ఐపీఎల్‌లో అత్యధిక సార్లు సున్నాలో ఔట్ అయిన రికార్డు వెస్టిండీస్‌కు చెందిన సునీల్ నరైన్ పేరిట ఉంది. ఐపీఎల్‌లో ఇప్పటి వరకూ అతడు 162 మ్యాచ్‌లు ఆడాడు. అందులో 15 సార్లు సున్నాలో ఔట్ అయ్యాడు. మన్‌దీప్ సింగ్ విషయానికి వస్తే ఐపీఎల్‌లో అత్యధిక సార్లు డకౌట్ అయిన ఆటగాడిగా రికార్డుకెక్కాడు. ఐపీఎల్‌లో ఇప్పటి వరకూ 111 మ్యాచుల్లో 15 సార్లు సున్నాకి ఔట్ అయ్యాడు. గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ రషీద్ ఖాన్ 109 ఇన్నింగ్స్‌లో 14 సార్లు డకౌట్ అయ్యాడు. 2023లో హ్యాట్రిక్ సాధించిన తొలి బౌలర్‌గా నిలిచాడు. అంబటి రాయుడు ఐపీఎల్‌లో 204 మ్యాచులు ఆడగా, అందులో 14 సార్లు సున్నాలో ఔట్ అయ్యాడు. అతడు ఈ మెగాలీగ్‌లో 14 హాఫ్ చెంచరీలు చేయగా, సెంచరీ కూడా సాధించాడు. స్పిన్ పీయూష్ చావ్లా 181 మ్యాచుల్లో ఆడగా, వీటిలో 14 సార్లు సున్నాతో పెవిలియన్ చేరాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఆల్ రౌండర్‌గ్లెన్ మాక్స్‌వెల్ 124 మ్యాచ్‌ల్లో 14 సార్లు డకౌట్ అయ్యాడు. మనీష్ పాండే ఐపీఎల్‌లో 170 మ్యాచ్‌లు ఆడితే 14 సార్లు సున్నాతో పెవిలియన్ చేరుకున్నాడు. హర్భజన్ సింగ్ 2008 నుండి 2021 వరకూ ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్, కోల్‌కతా నైట్ రైడర్స్, ముంబాయి ఇండియన్స్ తరపున ఆడాడు. ఐపీఎల్లఓ 163 మ్యాచ్‌లు ఆడి 13 సార్లు సున్నాలోనే ఔట్ అయ్యాడు.

## టి 20 వరల్డ్ కప్ నుండి స్టాప్ క్లాక్ కొత్త రూల్

### సమయం ఆదా కోసమేనన్న ఐసిసి



**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** అంతర్జాతీయ క్రికెట్‌లో అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) కొత్త రూల్‌ను తీసుకొచ్చింది. గత ఏడాది డిసెంబరు నెలలో ప్రయోగాత్మకంగా అమలు చేసిన స్టాప్ క్లాక్ రూల్స్‌ను తప్పనిసరి చేస్తూ ఐసీసీ బోర్డు వార్షిక సమావేశం నిర్ణయం తీసుకుని, దాన్ని ఆమోదించింది. వన్డే, టీ 20 ఫార్మాట్లలో స్టాప్ క్లాక్ రూల్‌ను అమలు చేయనున్నట్లు ఐసీసీ తెలిపింది. జూన్‌లో ప్రారంభమయ్యే టీ 20 వరల్డ్ కప్ నుండి ఈ నిబంధన అమల్లోకి వస్తుందని వెల్లడించింది. పరిమిత ఓవర్లలో మ్యాచ్ సమయాన్ని ఆదా చేయడానికి ఐసీసీ స్టాప్ క్లాక్ రూల్‌ను తీసుకొచ్చింది. ఈ నిబంధన ప్రకారం బౌలింగ్ జట్టు ఓవర్ పూర్తయిన తర్వాత 60 సెకన్ల లోపు తర్వాతి ఓవర్ వేయడం ప్రారంభించాల్సి ఉంటుంది. ఓవర్ పూర్తయిన తర్వాత ఎలక్ట్రానిక్ క్లాక్‌లో 60 నుండి సున్నా వరకూ కౌంట్ డౌన్ మొదలవుతుంది. ఆ లోపు బౌలింగ్ జట్టు ఓవర్ ప్రారంభించాల్సి ఉంది. ఒక వేళ బంతి వేయలేకపోతే రెండు సార్లు అంపైర్ వార్నింగ్ ఇస్తాడు. మూడోసారి కూడా బౌలింగ్ జట్టు ఈ నిబందనను ఉల్లంఘిస్తే ఐదు పరుగుల పెనాల్టీ విధిస్తారు. మ్యాచ్‌లను సకాలంలో ముగించాలనే ఉద్దేశ్యంతోనే ఈ కొత్త నిబంధనను తీసుకొచ్చినట్లు స్పష్టం చేసింది. వన్డేలలోన ఈ రూల్‌తో 20 నిముషాల సమయం ఆదా అవుతుందని పేర్కొంది. అలాగే టీ 20 వరల్డ్ కప్-2024లో సెమీ ఫైనల్స్, ఫైనల్‌కు రిజర్వ్ డేలను ప్రకటించింది. ఫలితాన్ని నిర్ణయించడానికి గ్రూప్ దశ మ్యాచ్‌లోలన రెండో ఇన్నింగ్స్‌లో ఐదు ఓవర్లు, సూపర్-8 మ్యాచ్‌ల్లో రెండో ఇన్నింగ్స్‌లో 10 ఓవర్లు వేయాల్సి ఉంటుందని తెలియచేసింది. అలాగే టీ 20 వరల్డ్ కప్-2026 క్వాలిఫికేషన్ ప్రాసెస్‌లకు బోర్డు ఆమోదం తెలిపింది. ఈ పొట్టి ప్రపంచ కప్‌కు భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిధ్యమివ్వనున్నాయి. ఈ టోర్నీలో పాల్గొనే 20 జట్లలో 2024 టీ 20 వరల్డ్ కప్‌లోని టాప్ 8 జట్లు, ఐసీసీ ర్యాంక్‌ల ఆధారంగా నాలుగు జట్లు ఆటోమేటిక్‌గా అర్హత సాధిస్తాయి. మిగిలిన జట్లను రీజినల్ క్వాలిఫైయర్ మ్యాచ్‌ల ద్వారా ఎంపిక చేస్తారు.

## ఎన్నికల నేపథ్యంలో దుబాయ్‌లో ఐపిఎల్ టోర్నీ?

### నేడో రేపే స్పష్టత ఇవ్వనున్న బిసిసిఐ




**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024 టోర్నీ ప్లేస్ మారనుందా అనేది ప్రస్తుతం సర్వత్రా ఆసక్తి రేకెత్తిస్తోంది. సాధారణ ఎన్నికల నేపథ్యంలో టోర్నీ నిర్వహణ విషయంలో భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్-2024 రెండో విడత మ్యాచ్‌లను దుబాయ్‌కు తరలించేందుకు ఆలోచన చేస్తోంది. అయితే 22 మ్యాచ్‌లతో తొలి విడత ఐపీఎల్ షెడ్యూల్‌ను ఇప్పటికే బిసిసిఐ ప్రకటించింది. ఈ క్రమంలో ఈ నెల 22న చెన్నై- బెంగుళూరు మ్య మ్యాచ్‌తో ఐపీఎల్ 17వ సీజను ప్రారంభం కానుంది. అయితే సార్వత్రిక ఎన్నికల తేదీలు వెలువడిన తర్వాత మిగిలిన మ్యాచ్‌ల షెడ్యూల్‌ను ప్రకటిస్తామని బోర్డు ఇది వరకే తెలిపింది. ఈ మ్యాచ్‌లను కూడా భారత్‌లోనే నిర్వహించాలని తొలుత భావించినప్పటికీ, ఎన్నికల వేళ భద్రతా కారణాల దృష్ట్యా టోర్నీని దుబాయ్‌కి మార్పు చేయాలని భావిస్తోంది. కేంద్ర ఎన్నికల సంఘం శనివారం సాధారణ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేయడంతో ఐపీఎల్ మ్యాచ్‌ల వేదికలపై ఎలాంటి నిర్ణయం తీసుకోనుందోనని క్రికెట్ అభిమానులు ఎదురు చూస్తున్నారు. దీనిపై భారత్ క్రిక్రెట్ కంట్రోల్ బోర్డు నేడో రేపో స్పష్టత ఇవ్వనుంది.

## వాణిజ్యం

## ఆరు నెలల్లో 1700% రాబడి..

**ముంబై, మార్చి 16:** స్మాల్‌క్యాప్ స్టాక్స్‌లో భారీ పెరుగుదల కనిపిస్తుంది. ఈ క్రమంలోగత ఆరు నెలల్లో పెట్టుబడిదారులను ఆశ్చర్యపరుస్తూ 1700 శాతం వరకు లాభాలను అందించాయి. అవి డైమండ్ పవర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ షేర్ ధర గత ఆరు నెలల్లో 1700 శాతం పెరిగింది. సెప్టెంబర్ 18, 2023న ఈ షేర్ విలువ కేవలం రూ.23.30. అది ఇప్పుడు రూ.420.40గా మారింది. గత నెల్లో ఈ స్టాక్ ఇన్వెస్టర్లకు 45శాతం రాబడిని ఇచ్చింది. టైస్ ఆగ్రో షేర్లలో గత ఆరు నెలల్లో డబ్బు ఇన్వెస్ట్ చేసిన వారికి ఈ మల్టీబ్యాగర్ షేర్ 1000శాతం రాబడిని ఇచ్చింది. ఆరు నెలల క్రితం ఈ షేరు ధర రూ.34 ఉండగా, ప్రస్తుతం రూ.408.40కి పెరిగింది. గతనెల రోజుల్లో ఈ షేరు ధర 46శాతం పెరిగింది. డాల్ఫిన్ ఆఫ్‌షోర్ ఎంటర్‌ప్రైజెస్ షేర్లు కూడా గత ఆరు నెలల్లో పెట్టుబడిదారులకు భారీ లాభాలను అందించాయి. ఈ కాలంలో ఈ మల్టీబ్యాగర్ షేర్ ధర 1100 శాతం పెరిగింది. క్యుపిడ్ లిమిటెడ్ షేర్ రూ.2442 వద్ద ట్రేడవుతోంది. ఆరునెలల క్రితం ఈ షేరు ధర రూ.427 కాగా, తాజా సమాచారం ప్రకారం ఈ షేరు ఆరు నెలల్లో 471 శాతం రాబడిని, గత నెలో 26శాతం లాభాన్ని ఇచ్చింది. న్యూటైమ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ షేర్ ధర గత ఆరు నెలల్లో ఇన్వెస్టర్ల డబ్బును రెట్టింపు చేసింది. ఈ కాలంలో ఈ మల్టీబ్యాగర్ షేర్ 277 శాతం రాబడిని ఇచ్చింది. ఆరు నెలల క్రితం ఈ షేర్ ధర దాదాపు రూ.12 ఉండగా, ఇప్పుడు రూ.45గా ఉంది. ఆల్గో క్వాంట్ ఫిన్‌టెక్ లిమిటెడ్ షేర్లు కూడా గత ఆరునెలల్లో పెట్టుబడిదారుల డబ్బును రెట్టింపు చేశాయి. ఆరు నెలల క్రితం ఈ షేరు ధర రూ.657.



ఇప్పుడు ఈ మల్టీ బ్యాగర్ షేర్ ధర రూ.1500అయింది. 2024 సంవత్సరంలో ఇప్పటి వరకు ఈ స్టాక్ 35 శాతం పెరిగింది. ఐఎల్అండ్ ఎఫ్ఎస్ అండ్ కన్సల్టెంట్ కంపెనీ లిమిటెడ్ పెట్టుబడిదారులకు 150శాతంరాబడిని ఇచ్చింది. ఆరు నెలల క్రితం ఈ షేరు ధర రూ.15.70 కాగా ఇప్పుడు ఎన్ఎస్ఇలో ఈ షేరు రూ.39.40 వద్ద ట్రేడవుతోంది. ఈస్టాక్ కేవలం 2024 సంవత్సరంలో 25శాతం పెరిగింది.

## బ్యాంకులపై ఫిర్యాదుల వెల్లువ

**న్యూఢిల్లీ, మార్చి 16:** దేశంలో బ్యాంకింగ్ సేవలపై వినియోగదారుల నుంచి ఫిర్యాదులు క్రమంగా పెరుగుతున్నాయి. 2023 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి భారతీయ రిజర్వ్‌బ్యాంకు తాజా గణాంకాల ప్రకారం గత రెండు ఆర్థిక సంవత్సరాల కంటే ఫిర్యాలుదు గణనీయంగా పెరిగాయి. గతేడాది ఆర్‌బిఐ ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్‌మన్ స్కీమ్‌కింద వచ్చిన ఫిర్యాదులు 68.2 శాతం పెరిగాయి. సంఖ్యాపరంగా 7,03,000కి ఫిర్యాదులు చేరాయి. అంతకుముందు 2020-21లో ఫిర్యాదులు 15.7శాతం పెర్గా, 2021-22లో 9.4శాతం పెరుగుదల నమోదైంది. కానీ ఈ సారి ఫిర్యాదులు భారీగా పెరిగాయి. వినియోగదారులకు బ్యాంకింగ్ సమస్యల గురించి తెలిసేందుకు ఆర్‌బిఐ చేపట్టిన అవగాహన కార్యక్రమాలు, అందుకు అవసరమైన ప్రక్రియను మరింత సులభతరం చేయడం వల్లనే ఫిర్యాదులు అత్యధికంగా పెరిగాయి. గతంలోకంటే ఇప్పుడు బ్యాంకింగ్ సమస్యలను, ఫిర్యాదులను ఆర్‌బిఐ అంబుడ్స్‌మన్‌కు సులభంగాచేర్చవచ్చు. మొబైల్/ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్‌కు సంబంధించి మొత్తం బ్యాంకులు, నాన్-బ్యాంక్ పేమెంట్స్ సిస్టమ్‌లపై వచ్చిన ఫిర్యాదుల సంఖ్య ఎక్కువగా ఉన్నాయి. ఇదే సమయంలో ఎన్‌బిఎఫ్‌సిలపై నిబంధనలకు సంబంధించిన ఫిర్యాదులు మొత్తం జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాయి. మొత్తం ఫిర్యాదుల్లో గణనీయమైన భాగం అంటే 57.48 శాతం పరస్పర సహకారం, రాజీ, మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించబడ్డాయి. మిగిలిన ఫిర్యాదులు రిజెక్ట్ చేయడం, ఉపసంహరణ, పరిష్కరించబడ్డాయి. ఛండీగఢ్, ఢిల్లీ, హర్యానా, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల్లో అంబుడ్స్‌మన్ ఫిర్యాదులు అధికంగావచ్చాయి. మిజోరాం, నాగాలాండ్, మేఘాలయ, మణిపూర్, అరుణాచల్ ప్రదేశ్‌లలో చాలా తక్కువ ఫిర్యాదులు నమోదయ్యాయి. అంబుడ్స్‌మన్ స్కీమ్ చొరవ కారణంగా పట్టణ, సెమీ-అర్బన్, గ్రామీణ ప్రాంతాల నుంచి ఫిర్యాదులు క్రమంగా పెరుగుతున్నాయి. మొత్తం ఫిర్యాదుల్లో 83.78 శాతం బ్యాంకులపైనే ఉన్నాయి. సాధారణ ఫిర్యాదుల్లో మోసపూరిత డిజిటల్ లావాదేవీలు, లావాదేవీలు తిరిగి పొందడంలో ఆలస్యం, రుణాల నిబంధనలకు సంబంధించి స్పష్టమైన కమ్యూనికేషన్ లేకపోవడం, పెన్షన్ రిజల్యూషన్ సమస్యలు, మినిమమ్ బ్యాలెన్స్ ఛార్జీలు, నకిలీ ఉత్పత్తుల అమ్మకాలు వంటివి ఉన్నాయి. అలాగే క్రెడిట్ సమాచారాన్ని అందించడంలో ఆలస్యం, రికవరీ ఏజెంట్లు నియంత్రణ మార్గదర్శకాలను పాటించకపోవడం వంటి ఫిర్యాదులు ఉన్నాయి.



## ఎలక్ట్రిక్ వాహనాలకు ఫేమ్-2

**న్యూఢిల్లీ, మార్చి 16:** దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు జోరుగా కొనసాగుతున్నాయి. ఆధునిక కాలానికి అనుగుణంగా అనేక ఫీచర్లు, ప్రత్యేకతలతో వీటిని వివిధ కంపెనీలు ప్రతిష్టాత్మకంగా తయారు చేస్తున్నాయి. వివిధ పథకాలు ప్రవేశపెట్టి కొనుగోలుదారులకు ప్రోత్సాహం అందుచేస్తుంది. ఆ పథకాలకు రూ.కోట్లలో నిధులు కేటాయించి, వాటిని సబ్సిడీలుగా ఇస్తుంది. దానిలో భాగంగానే ప్రస్తుతం ఎలక్ట్రిక్ మొబిలిటీ ప్రమోషన్ స్కీమ్ 2024ను ప్రారంభించింది. దీని ద్వారా సుమారు రూ.500 కోట్లను ఖర్చు చేయనుంది. అయితే ఈ పథకం ఏప్రిల్ ఒకటి నుంచి అమల్లోకి వచ్చి, దాదాపు నాలుగు నెలల పాటు కొనసాగుతుంది. ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోళ్లు, తద్వారా వినియోగాన్ని పెంచడానికి రూపొందించిన ఎలక్ట్రిక్ మొబిలిటీ ప్రమోషన్ స్కీమ్‌ల్లో అనేక రకాల సబ్సిడీలు ప్రకటించారు. దాని ప్రకారం, పథకం అమల్లోకి వచ్చిన నాటి నుంచి నాలుగు నెలల్లో 3,33,387 ద్విచక్ర వాహనాలకు రూ.10 వేలు చొప్పున సబ్సిడీ ఇస్తారు. ఇలా రూ.33,339 కోట్లు ఖర్చు చేయనున్నారు. అలాగే ఎలక్ట్రిక్ త్రీ వీలర్లకు సంబంధించి ఒక్కో వాహనానికి రూ.25వేల సబ్సిడీ ఉంటుంది. ఇలా 13,590 ఇ-రిక్షాల కోసం రూ.33,97 కోట్లు కేటాయించారు. అలాగే పెద్ద త్రిచక్ర వాహనాలు అంటే ఎలక్ట్రిక్ ఆటోలకు ప్రోత్సాహకంగా గరిష్టంగా రూ.50వేల అందచేస్తారు. దీనికి రూ.126.19 కోట్లు ఖర్చు చేయాలని నిర్ణయించారు. 2024 ఏప్రిల్ నుంచి నాలుగు నెలల పాటు సబ్సిడీగా రూ.500 కోట్లు ఖర్చు చేయాలని ప్రణాళిక రూపొందించారు. ఎలక్ట్రిక్ వాహనాల తయారీ, వినియోగాన్ని ప్రోత్సహించడంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం గతం నుంచి అనేక పథకాలను అమలు చేస్తోంది. దానిలో భాగంగా ప్రవేశపెట్టిన ఫాస్టర్ అడాప్షన్ అండ్ మానుఫ్యాక్చరింగ్ ఆఫ్ ఎలక్ట్రిక్ వెహికల్స్ స్కీమ్ సెకండ్ ఫేజ్ (ఫేమ్-2) ఈ నెల చివరి వరకూ అమల్లో ఉంటుంది. ఈ పథకం ద్వారా ఇప్పటి వరకూ ఎలక్ట్రిక్ వాహనాలకు సబ్సిడీలు అందించింది. దాని గడువు ముగియనుండడంతో కొత్త పథకానికి రూపకల్పన చేసింది. ఫేమ్-2 పథకం పూర్తవగానే, కొత్త ఎలక్ట్రిక్ మొబిలిటీ ప్రమోషన్ స్కీమ్ 2024 ప్రారంభమవుతుంది. భారత్‌లోఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెంచడానికి ప్రభుత్వం మొదటగా 2015లో ఫేమ్-1 పథకాన్ని అమలు చేసింది. ఆ పథకం రెండో దశను 2019 నుంచి మూడేళ్లపాటు అమల్లోకి వచ్చింది.



## ఏఐ ఇండస్ట్రీకి నిపుణుల కొరత..

**ముంబై, మార్చి 16:** ఓపెన్ ఏఐ రూపొందించిన చాట్‌జిపిటి అందుబాటులోకి రావడంతో ఈ టెక్నాలజీ హాట్‌టాపిక్‌గా మారింది. భవిష్యత్తులో మానవ ప్రమేయం లేకుండా ఉద్యోగాలను ఇది భర్తీ చేస్తుందని పలువురు నిపుణులు ఇప్పటికే హెచ్చరిస్తున్నారు. తద్వారా కంపెనీలకు ఖర్చులు తగ్గుతాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఏఐ టెక్నాలజీపై అనుభవం ఉన్న నిపుణులను నియమించుకోవడం చాలా కష్టం అంటూ 'పెర్‌ప్లెక్సిటీ' అనే ఏఐ స్టార్టప్ సిఇఒ చెప్పుకొచ్చారు. తనకు ఎదురైన ఏ చేదు సంఘటనను గుర్తు చేసుకున్నారు. తాను మెటాలో పనిచేస్తున్న ఓ సీనియర్ రీసెర్చర్‌ని నియమించుకోవాలని ప్రయత్నించినట్లు చెప్పారు. అయితే ఆ వ్యక్తి ఇచ్చిన సమాధానికి తనకు మైండ్ బ్లాక్ అయిందన్నాడు. ఎందుకంటే మీ దగ్గర 10వేల హెచ్100 జిపియు ప్రాసెసర్లు ఉన్నప్పుడు నాకు చెప్పండి, అప్పుడు ఆలోచిస్తాను అని చెప్పినట్లు పేర్కొన్నారు. దీంతో ఆ టెక్నాలజీకి సంబంధించిన నిపుణులను వెతికి పెట్టుకోవడం ఇప్పుడు పెద్ద సవాలుగా మారినట్లు పేర్కొన్నారు. మెటా, గూగుల్ దగ్గర సంస్థలు తమ మోడళ్లకు ట్రైనింగ్ ఇచ్చేందుకు ఈ ప్రాసెసర్లను వినియోగిస్తుంటాయి. వీటిధరలు అందుబాటులో ఉండవు. బిలియన్ల కొద్దీ ఖర్చు చేసినా వీటిని ఆర్డర చేసిన తర్వాత సప్లై చేసేందుకు ఎన్విడియాకు 5 నుంచి 10యేళ్ల సమయం పడుతుంది. పరిమితి నిధులు కలిగే స్టార్టప్స్‌ను నిపుణుల కొరత వేధిస్తోందని ఆయన పేర్కొన్నారు. దీంతో చాట్‌జిపిటి-4 సాంకేతికతను ఉపయోగిస్తున్నట్లు చెప్పారు. తమ క్యూఅండ్ఏ ప్రశ్నలకు జవాబులు ఇవ్వగలిగే శక్తినిచ్చే భాష నమూనాను రూపొందించగలిగిన వ్యక్తులను ఎన్నుకోవడం అత్యంత కష్టంతో కూడుకున్న పని. ఏదో ఒక విధంగా ప్రాసెసర్లను పొందగలిగినప్పటికీ, ఏఐ వేగవంతమైన వృద్ధి కారణంగా అవి కాస్త వెనకబడిపోతాయి అని అభిప్రాయపడ్డారు.

## క్రెడిట్ కార్డుల జారీ నిలిపివేయాలి: ఆర్‌బిఐ

**ముంబై, మార్చి 16:** భారతీయ రిజర్వ్‌బ్యాంకు మరోసారి బ్యాంకులపై విరుచుకు పడింది. దేశంలోని రెండు ప్రముఖ బ్యాంకులకు షాక్ ఇచ్చింది. వారి బిజినెస్‌లో చెప్పుకోదగిన స్థానం ఆక్రమించిన ఓ సెగ్మెంట్‌పై నిషేధం విధించింది. దీంతో లోపాలను సరి చేసుకునే పనిలో ప్రస్తుతం రెండు బ్యాంకులు నిమగ్నం అయ్యాయి. త్వరలోనే తమ సేవలను తిరిగి ప్రారంభించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నాయి. ఫెడరల్ బ్యాంకు సహా సౌత్‌ఇండియన్ బ్యాంకుకు ఆర్‌బిఐ కీలక ఆదేశాలు జారీచేసింది. వాటిప్రకారం కోబ్రాండెడ్ క్రెడిట్ కార్డులజారీని తాము నిలిపివేస్తున్నట్లు ఆయా బ్యాంకులు ప్రకటించాయి. క్రెడిట్, డెబిట్ కార్డుల ప్రవర్తన నియమావళిలో ఆర్‌బిఐ చేసిన మార్పులకు అనుగుణంగా ఈ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. వన్ కార్డ్ స్కాపియా టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ భాగస్వామ్యంతో ఫెడరల్ బ్యాంకు కో బ్రాండెడ్ కార్డులు రిలీజ్ చేస్తోంది. తద్వారా కొత్త తరం వినియోగదారులను టార్గెట్ చేసింది. అయితే తాజాగా నియంత్రణ సంస్థ ఉత్తర్వులతో తాత్కాలికంగా వాటిని నిలిపివేశామని పేర్కొంది. లోపాలను సరిదిద్దుకొని తిరిగి కొత్త కస్టమర్లను ఆన్ బోర్డ్ చేస్తామని ప్రకటించింది. గత యేడాది చివరి నాటికి క్రెడిట్ కార్డ్స్ గ్రాస్ అడ్వాన్సులు 2,778 కోట్లకు చేరుకోగా, వాటిలో పావు వంతు కోబ్రాండెడ్ క్రెడిట్‌కార్డుల నుంచి వచ్చినదే కావడం విశేషం. 'ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం కొత్త వినియోగదారుల ఆన్‌బోర్డింగ్ నిలిపివేశాం. రెగ్యులేటరీ నిబంధనలను పూర్తిగా పాటిస్తూ త్వరలోనే కొత్త కార్డుల జారీని తిరిగి ప్రారంభిస్తాం' అని సౌత్ ఇండియన్ బ్యాంకు ఓ ప్రకటనలో పేర్కొంది. ఇప్పటికే ఉన్న వినియోగదారులకు మాత్రం తమ సేవలను కొనసాగిస్తామని రెండు బ్యాంకులూ స్పష్టం చేశాయి.




## 170% పెరిగిన లగ్జరీ ప్రాపర్టీ లీజింగ్

**ముంబై, మార్చి 16:** భారత్‌లో లగ్జరీ బ్రాండ్ల కంపెనీలు పెద్దఎత్తున ప్రాపర్టీలను లీజుకు తీసుకుంటున్నాయి. గత కొన్నేళ్ల నుంచి దేశీయంగా బ్రాండ్ ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్ ఇందుకు కారణమని ఓ నివేదిక తెలిపింది. స్థిరాస్తి కన్సల్టెన్సీ సంస్థ సిబిఆర్ఇ సౌత్ ఏసియా, పిహెచ్‌డి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ (పిహెచ్‌డిసిసిఐ) సంయుక్తంగా బుధవారం విడుదల చేసిన నివేదిక ప్రకారం, గతేడాది లగ్జరీ కంపెనీలు లీజుకు తీసుకున్న స్థిరాస్తి 6 లక్షల చదరపు అడుగులుగా నమోదైంది. ఇది 2022లో ఉన్న దానికంటే 170 శాతం అధికం కావడం విశేషం. మధ్యతరగతి, ఉన్నత తరగతి కారణంగా దేశంలో ప్రీమియం, లగ్జరీ వస్తువులకు డిమాండ్ వేగంగా పెరుగుతోంది. వినియోగదారుల ఇష్టాలకు అనుగుణంగా బ్రాండ్ల కంపెనీలు సైతం వారికి అనుగుణంగా రిటైల్ స్టోర్లను విస్తరిస్తున్నాయి. దీనివల్ల భారత్ క్రమంగా గ్లోబల్ లగ్జరీ బ్రాండ్లకు కీలకమైన కేంద్రంగా మారుతోందని నివేదికతెలిపింది. లగ్జరీ బ్రాండ్ల కంపెనీలు ఎక్కువగా హైస్ట్రీట్ స్టోర్లకు ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నాయి. వీటి వాటా మొత్తం లీజులో 45శాతం ఉన్నాయి. ఇది 2022 కంటే రెట్టింపు. ఆ తర్వాత మాల్స్‌ను కంపెనీలు లీజుకు తీసుకుంటున్నాయి. ఇది 2022 కంటే 300శాతం పెరిగాయి. మొత్తంలగ్జరీ లీజింగ్‌లో మాల్స్ 40శాతం వాటా కలిగి ఉన్నాయి. మిగిలిన 15శాతం వాటాను సొంత స్టోర్ల విస్తరణ జరుగుతోందని నివేదిక పేర్కొంది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.